**విలేకరులు కావలెను**

భారత్ రిపోర్టర్ BHARATH REPORTER RNI.APTEL/16364/2023 తెలుగు దినపత్రిక

తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న భారత్ రిపోర్టర్ తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణా లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ, మండలాల విలేకరులు కావలెను.తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలను రాయగలిగి ఉన్న వారికీ, వార్తలను టైపు చేయగలిగి ఉన్న వారికీ ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి:

**7668886666**



Postal Licenced No: HDP/010/2024-2026

# భారత్ రిపోర్టర్

RNI.APTEL/2023/88573 తెలుగు దినపత్రిక

BHARATH REPORTER

BHARAT REPORTER RNI.APTEL/2023/88573 TELUGU DAILY NEWS PAPER

అనంతపురం - సంపుటి : 02 సంచిక : 21 ఎడిటర్.. కొట్లపల్లి ఫౌజియా పేజిలు : 08, వెల . రూ. 2/- సోమవారం - 01 - సెప్టెంబర్ - 2025


## టీడీఆర్ అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలి



- కరుణాకర్‌రెడ్డి అక్రమాలను నిగ్గు తేల్చాలి
- కీలక అధికారిణి పాత్రపైనా దర్యాప్తు జరపాలి
- ముఖ్యమంత్రికి ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి లేఖ
- 'వైసీపీ హయాంలో 2019-24 మధ్య కాలంలో రూ.వందల కోట్ల టీడీఆర్ బాండ్ల కుంభకోణం జరిగింది.

'వైసీపీ హయాంలో 2019-24 మధ్య కాలంలో రూ.వందల కోట్ల టీడీఆర్ బాండ్ల కుంభకోణం జరిగింది. దానిపై సమగ్ర విచారణ జరపాలి' అని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి

జీవో నంబర్ 2 సవరణ,

వ్యక్తిగత రేషన్ కార్డుల మంజూరుపై విజ్ఞప్తి

సమస్యలను కేబినెట్‌లో చర్చిస్తానని పవన్ హామీ

స్త్రీ శక్తి పథకంతో తగ్గిన

ఆదాయంపై ఆటో డ్రైవర్ల ఆవేదన

చెన్నైలో ఉన్నప్పటి నుంచి కనకరత్నమ్మ గారు ఎంతో

ఆప్యాయత చూపేవారు: పవన్ కల్యాణ్

ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ మాతృమూర్తి

కనకరత్నమ్మ కన్నుమూత

ఆమె మృతి పట్ల ఉప ముఖ్యమంత్రి

పవన్ కల్యాణ్ స్పందన

చెన్నై రోజుల నుంచే ఆ కుటుంబంతో

తనకు అనుబంధం ఉందని వెల్లడి

తమ వదిన సురేఖను ఎంతో

ఆదర్శంగా పెంచారని కొనియాడిన పవన్

అల్లు అరవింద్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రజా సమస్యల

పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించారు.

విశాఖపట్నం పర్యటనలో భాగంగా తనను కలిసిన

విభిన్న ప్రతిభావంతులు,

ఆటో డ్రైవర్ల నుంచి వినతులు స్వీకరించారు.

వారి సమస్యలను మంత్రివర్గ సమావేశంలో చర్చించి,

పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన భరోసా ఇచ్చారు.

### విభిన్న ప్రతిభావంతుల సమస్యలను

# కేబినెట్ లో చర్చిస్తాం

**విశాఖలో ఉప ముఖ్యమంత్రి పవన్‌ను కలిసిన దివ్యాంగులు**

**తమ సమస్యలపై వినతిపత్రం అందజేత**

**ఆటో డ్రైవర్ల సమస్యలపైనా డిప్యూటీ సీఎంకు వినతి**


**మా వదిన సురేఖను ఎంతో ఆదర్శంగా పెంచారు**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించారు. విశాఖపట్నం పర్యటనలో భాగంగా తనను కలిసిన విభిన్న ప్రతిభావంతులు, ఆటో డ్రైవర్ల నుంచి వినతులు స్వీకరించారు. వారి సమస్యలను మంత్రివర్గ సమావేశంలో చర్చించి, పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన భరోసా ఇచ్చారు. మిగతా 2లో

సామాజిక పింఛన్ల పంపిణీలో ఎదురవుతున్న సమస్యలను కూడా వారు పవన్ దృష్టికి తీసుకెళ్లారు. వారి సమస్యలను ఓపికగా విన్న పవన్, ఈ అంశాలన్నింటినీ కేబినెట్ సమావేశంలో ప్రస్తావించి, పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.



## ఇదే విద్యాశాఖ మంత్రి ప్రొఫైల్




- విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌పై వైసీపీ నేత శ్యామల పరోక్ష విమర్శలు
- టెన్త్, డీఎస్సీ పరీక్షల నిర్వహణలో ఫెయిల్ అయ్యారంటూ ఆరోపణ
- గత ప్రభుత్వంలో జగన్ 2.50 లక్షల ఉద్యోగాలిచ్చారన్న శ్యామల
- సచివాలయ, వైద్య శాఖల్లో భారీగా నియామకాలు జరిగాయని వెల్లడి
- సమర్థుడు ఎవరో, అసమర్థుడు ఎవరో చెప్పాలంటూ సూటి ప్రశ్న మిగతా 2లో

### ఫెడరల్ అపిల్స్ కోర్టు తీర్పు అమెరికాకు

# విపత్తుగా మారుతుంది

ప్రపంచ దేశాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల కాలంలో విచ్చలవిడిగా సుంకాలు విధిస్తున్న విషయం తెలిసిందే.



ప్రపంచ దేశాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల కాలంలో విచ్చలవిడిగా సుంకాలు విధిస్తున్న విషయం తెలిసిందే.అయితే ట్రంప్ తన అత్యవసర అధికారాలను దుర్వినియోగం చేశాడని, ఇలా చేయడం రాజ్యాంగ విరుద్ధమని ఫెడరల్ అపిల్స్ కోర్టు స్పష్టం చేసింది. మిగతా 2లో

### యెమెన్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడి..

# హౌతీ ప్రధాని హతం?

యెమెన్ రాజధాని సనాలో హౌతీ గ్రూప్‌కి చెందిన సైనిక స్థావరాలపై ఇజ్రాయెల్ మెరుపు దాడులు చేసింది.



సనా: యెమెన్ రాజధాని సనాలో హౌతీ గ్రూప్‌కి చెందిన సైనిక స్థావరాలపై ఇజ్రాయెల్ మెరుపు దాడులు చేసింది. ఈ దాడుల్లో హౌతీ గ్రూప్‌కి చావు దెబ్బ తగిలింది. మిగతా 2లో

### ఇరాన్‌లో 8 నెలల్లో

# 841 మందికి మరణశిక్ష!

ఇరాన్‌లో భారీగా పెరిగిన మరణశిక్షలు

అసమ్మతిని అణచివేసేందుకే ఈ శిక్షలన్న ఐక్యరాజ్యసమితి




ఇరాన్‌లో మరణశిక్షల అమలు ఆందోళనకర స్థాయిలో పెరిగిపోయిందని ఐక్యరాజ్యసమితి తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. అసమ్మతి గళాలను, వ్యతిరేకతను మిగతా 2లో

### 'కోటంరెడ్డి.. శ్రీకాంత్ పెరోల్

# డైవర్షన్ కోసం మాస్టర్ ప్లాన్'

**తల్లి పాలు దాగి రొమ్ము గుద్దే పనులు చేయకూడదు.**

నెల్లూరులో రౌడీ షీటర్స్, ముఠాలను పెంచి పోషించింది కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కాదా? అని ప్రశ్నించారు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి.

ఎమ్మెల్యేలపై హత్యాయత్నం అంటూ కేసులు నమోదు అవుతున్నాయి.

శ్రీకాంత్ పెరోల్ విషయం నుండి బయట పడటానికి కోటంరెడ్డి ఇలా డైవర్షన్ పాలిటిక్స్ ప్లే చేస్తున్నారని ఆరోపించారు.




నెల్లూరు: నెల్లూరులో రౌడీ షీటర్స్, ముఠాలను పెంచి పోషించింది కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కాదా? అని ప్రశ్నించారు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి. ఎమ్మెల్యేలపై హత్యాయత్నం అంటూ కేసులు నమోదు అవుతున్నాయి. మిగతా 2లో

## త్వరలోనే సాయం కోరతాం



15 కీలక అంశాలను సమావేశంలో లేవనెత్తారు

కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న జీఎస్టీ రేట్లతో రాష్ట్రాలకు తీవ్ర నష్టం కలిగించేలా ఉన్నాయని రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభిప్రాయపడ్డారు.

కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న జీఎస్టీ రేట్లతో రాష్ట్రాలకు తీవ్ర నష్టం కలిగించేలా ఉన్నాయని రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభిప్రాయపడ్డారు. మిగతా 2లో

### జడ్పీ ఎన్నికల ఫలితాల్లో రప్పా రప్పా

# అంటే ఏంటో ప్రజలు చూపించారు

**ప్రతిపక్షంగా చెప్పుకుంటున్న వైసీపీ ఓ విషవృక్షం**

ప్రశాంతమైన కుప్పంలో రప్పా రప్పా రాజకీయం చేయాలని చూశారని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.


పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీ ఎన్నికల్లో రప్పా రప్పా అంటే ఏంటో ప్రజలు చూపించారని సెటైర్లు వేశారు.

కుప్పం నుడి తనను ఎనిమిది సార్లు ప్రజలు గెలిపించారని, పార్టీ స్థాపించినప్పటి నుండి టీడీపీనే కుప్పం ప్రజలు గెలిపించారన్నారు.



ప్రశాంతమైన కుప్పంలో రప్పా రప్పా రాజకీయం చేయాలని చూశారని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. కుప్పం సభలో ఆయన మాట్లాడుతూ...పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీ ఎన్నికల్లో రప్పా రప్పా అంటే ఏంటో ప్రజలు చూపించారని సెటైర్లు వేశారు. మిగతా 2లో

## హైదరాబాద్‌లో మళ్లీ మూసీ కలకలం.. మూసారాంబాగ్ బ్రిడ్జిపై రాకపోకల బంద్



- జంట జలాశయాల గేట్లు ఎత్తివేయడంతో మూసీకి పోటెత్తిన వరద
- ముందుజాగ్రత్తగా మూసారాంబాగ్ బ్రిడ్జిపై రాకపోకల నిలిపివేత
- గోల్నాక బ్రిడ్జి మీదుగా వాహనాల మళ్లింపుతో పెరిగిన ట్రాఫిక్ రద్దీ మిగతా 2లో

ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్

ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు

కనీసం 15 రోజులపాటు

అసెంబ్లీని నడపాలని డిమాండ్

కాళేశ్వరం సహా అన్ని అంశాలపై

చర్చకు సిద్ధమని ప్రకటన

రైతుల సమస్యలను ప్రభుత్వం

పట్టించుకోవడం లేదని ఆరోపణ

రాష్ట్రంలో ఎరువుల కొరత తీవ్రంగా ఉందని

ఆరోపిస్తూ భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)

గన్‌పార్క్ వద్ద నిరసనకు దిగింది.

పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలో

ఎమ్మెల్యేలు ఖాళీ యూరియా బస్తాలతో

అమరవీరుల స్థూపం వద్ద

తమ నిరసనను తెలియజేశారు.

ప్రభుత్వం కనీసం 15 రోజుల పాటు శాసనసభ

సమావేశాలు నిర్వహించాలని, ఏ అంశంపైనైనా

చర్చకు తాము సిద్ధంగా

ఉన్నామని సవాల్ విసిరారు.

### పీసీ ఘోష్ కాదు.. అది

# పీసీసీ ఘోష్ కమిషన్

**ఇది కదా అసలు నిజం.. రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ ట్వీట్**

**ఎరువుల సంక్షోభంపై గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ నిరసన**



"గత 10 ఏళ్లలో కేసీఆర్ పాలనలో ఎన్నడూ ఎరువుల కొరత రాలేదు. రైతులు క్యూ లైన్లలో నిలబడాల్సిన దుస్థితి లేదు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులు చెప్పులను, ఆధార్ కార్డులను లైన్లలో పెట్టే పరిస్థితి ఎందుకొచ్చింది?" అని ఆయన ప్రశ్నించారు.

రాష్ట్రంలో ఎరువుల కొరత తీవ్రంగా ఉందని ఆరోపిస్తూ భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) గన్‌పార్క్ వద్ద నిరసనకు దిగింది.

## భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా అమ్మవార్ల గద్దెలను ఏర్పాటు చేద్దాం



- వచ్చే సంవత్సరం జనవరి 28 నుండి 31వ తేదీ వరకు జరుగనున్న శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరకు అన్ని ఏర్పాట్లను గడువులోపు పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ -శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ ( సీతక్క) అన్నారు. మిగతా 2లో

Postal Licenced No: HDP/010/2024-2026
భారత్ రిపోర్టర్
RNI:APTEL/2023/88573
BHARATH REPORTER



## ఫెడరల్ అపీల్స్ కోర్టు తీర్పు అమెరికాకు విపత్తుగా మారుతుంది

అయితే కోర్టు నిర్ణయంపై ట్రంప్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఆయన తన ట్వీట్‌లో.. "అన్ని సుంకాలు ఇప్పటికీ అమలులో ఉన్నాయి. ఈరోజు అత్యంత పక్షపాత అప్పీల్ కోర్టు తప్పుగా మన సుంకాలను తొలగించాలని చెప్పింది. కానీ చివరికి యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా గెలుస్తుందని వారికి తెలుసు. ఈ సుంకాలు ఎప్పుడైనా తొలగిపోతే, అది దేశానికి పూర్తి విపత్తు అవుతుంది. ఇది మనల్ని ఆర్థికంగా బలహీనపరుస్తుంది.మనం బలంగా ఉండాలి. అమెరికా ఇకపై అపారమైన వాణిజ్య లోటులను అన్యాయమైన సుంకాలను, ఇతర దేశాలు, స్నేహితులు లేదా శత్రువులు విధించిన సుంకం కానీ వాణిజ్య అడ్డంకులను సహించదు. ఇవి మన తయారీదారులు, రైతులు, ప్రతి ఒక్కరినీ బలహీన పరుస్తాయి. దీనిని నిలబెట్టడానికి అనుమతిస్తే, ఈ నిర్ణయం అక్షరాలా యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాను నాశనం చేస్తుంది. ఈ కార్మిక దినోత్సవ వారాంతం ప్రారంభంలో, మన కార్మికులకు సహాయం చేయడానికి, గొప్ప అమెరికాలో తయారు చేసిన ఉత్పత్తులను ఉత్పత్తి చేసే కంపెనీలకు మద్దతు ఇవ్వడానికి సుంకాలు ఉత్తమ సాధనమని మనమందరం గుర్తుంచుకోవాలి. ఇప్పుడు, యునైటెడ్ స్టేట్స్ సుప్రీంకోర్టు సహాయంతో, మేము వాటిని మన దేశ ప్రయోజనం కోసం ఉపయోగిస్తాము, అమెరికాను మళ్లీ ధనవంతులుగా, బలంగా శక్తివంతంగా మారుస్తాము!" అని ట్రంప్ రాసుకొచ్చారు.

## యెమెన్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడి.. హౌతీ ప్రధాని హతం?

ఇజ్రాయెల్ దళాలు జరిపిన మెరుపు దాడుల్లో హౌతీ ప్రధాన మంత్రి అహ్మద్ అల్-రహావీ తన అపార్ట్‌మెంట్‌లో మృతి చెందినట్లు తెలుస్తోంది. అహ్మద్ అల్-రహావీతో పాటు హౌతీ రక్షణ మంత్రి మొహమ్మద్ అల్-అతిఫీ, చీఫ్ ఆఫ్ స్టాఫ్ అల్-ఘమారీ కూడా మరణించినట్లు సమాచారం. అయితే, వీరి మరణాలపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. కాగా ఇజ్రాయెల్ ఈ దాడులను హౌతీల మిస్సైల్, డ్రోన్ దాడులకు ప్రతీకారంగా చేపట్టింది. ఈ దాడుల్ని హౌతీ గ్రూప్ తీవ్రంగా ఖండిస్తోంది. ఐడీఎఫ్ తమ పౌర ప్రాంతాలపై దాడులు చేసిందని, ఇది అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధమని ధ్వజమెత్తింది. మరోవైపు అహ్మద్ అల్-రహావీ మృతిని ధ్రువీకరిస్తూ యెమెన్ మీడియా సైతం పలు కథనాల్ని ప్రచురించింది. కానీ ఇజ్రాయెల్ అధికారికంగా ధ్రువీకరించలేదు.కాగా, యెమెన్ రాజధాని సనాపై ఇజ్రాయెల్ చేసిన వైమానిక దాడుల్లో గత ఆదివారం ఆరుగురు మృతి చెందగా.. 86 మందికి గాయపడ్డారు. ఈ దాడుల్లో 10 ఇజ్రాయెలీ యుద్ధ విమానాలు రాజధాని సనాలోని కీలక ప్రాంతాలపై బాంబుల వర్షం కురిపించింది. అసర్ చమురు క్షేత్రం, హిజాజ్ పవర్ ప్లాంట్ లక్ష్యంగా దాడులు చేసినట్లు ఇజ్రాయెల్ సైన్యం వెల్లడించింది. అయితే, గత కొన్ని నెలలుగా హమాస్‌కు మద్దతుగా హౌతీ తిరుగుబాటుదారులు ఇజ్రాయెల్‌పై క్షిపణి దాడులు చేస్తున్న సంగతి తెలిసిందే.

## ఇరాన్‌లో 8 నెలల్లో 841 మందికి మరణశిక్ష!

అణచివేసేందుకు అక్కడి ప్రభుత్వం ఉరిశిక్షలను ఒక ఆయుధంగా ప్రయోగిస్తోందని ఆరోపించింది. ఈ ఏడాది (2025) ప్రారంభం నుంచి ఆగస్టు 28 వరకు కేవలం ఎనిమిది నెల వ్యవధిలోనే ఇరాన్‌లో కనీసం 841 మందికి మరణశిక్ష అమలు చేశారని ఐరాస మానవ హక్కుల విభాగం (ఓహెచ్‌సీహెచ్ఆర్) గురువారం విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. గత ఏడాదితో పోలిస్తే ఉరిశిక్షల సంఖ్య గణనీయంగా పెరిగినట్లు ఐరాస నివేదిక స్పష్టం చేసింది. కేవలం జూలై నెలలోనే 110 మందిని ఉరితీశారని, ఇది గతేడాది జూలైలో నమోదైన సంఖ్యతో పోలిస్తే రెట్టింపు కంటే ఎక్కువని తెలిపింది. మరణశిక్షకు గురైన వారిలో మహిళలు, ఆఫ్ఘనిస్థాన్ పౌరులతో పాటు బలోచ్, కుర్దులు, అరబ్బుల వంటి మైనారిటీ వర్గాల వారు అధికంగా ఉన్నారని పేర్కొంది. పారదర్శకత లేకపోవడం వల్ల వాస్తవ మృతుల సంఖ్య ఇంకా ఎక్కువగా ఉండే అవకాశం ఉందని ఐరాస ప్రతినిధి రవీనా షమ్దాసాని అన్నారు. మైనారిటీలు, వలసదారులనే లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆమె వివరించారు.ఇరాన్‌లో బహిరంగంగా ఉరితీయడాన్ని కూడా ఐక్యరాజ్యసమితి తీవ్రంగా ఖండించింది. ఈ ఏడాది ఇప్పటివరకు ఏడు బహిరంగ ఉరిశిక్షలు నమోదయ్యాయని పేర్కొంది. ఇలాంటి చర్యలు ప్రజల్లో, ముఖ్యంగా వాటిని చూడవలసి వస్తున్న చిన్నారులలో తీవ్ర మానసిక క్షోభకు కారణమవుతాయని షమ్దాసాని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం మరో 11 మంది ఉరిశిక్ష ప్రమాదంలో ఉన్నారని ఐరాస తెలిపింది.

## టీడీఆర్ అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలి

ఈమేరకు ఆయన సీఎం చంద్రబాబుకు లేఖ రాశారు. ఆ లేఖ ప్రతిని శుక్రవారం విలేకరులకు విడుదల చేశారు. "తిరుపతి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి ఇటీవల మాట్లాడుతూ, 'టీడీఆర్ బాండ్ల జారీలో రాష్ట్ర స్థాయి అధికారిణి ఆధ్వర్యంలో తిరుపతిలోనే రూ.వందల కోట్ల అక్రమాలు జరిగాయి. ఆ డబ్బుతో ఆ అధికారిణి [illegible] చేసింది. నేను వ్యక్తిగతంగా ఎలాంటి అవినీతికి పాల్పడలేదు' అంటూ సెల్ఫ్ సర్టిఫికెట్ ఇచ్చుకున్నారు. తిరుపతిలో టీడీఆర్ బాండ్ల జారీలో అక్రమాలు చోటుచేసుకున్నాయని అప్పటి అధికార పార్టీ శాసనసభ్యుడు, అప్పుడు కీలక పదవిలో ఉన్న అధికారిణిపైనే ఆరోపణలు చేస్తున్నందున దీనిపై సమగ్ర విచారణ జరపాల్సిన అవసరం ఉంది. దీనికోసం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలి. వైసీపీ నేత, తిరుపతి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి ఏ స్థాయిలో అక్రమాలకు పాల్పడ్డాడు, అయన ఆరోపించిన కీలక అధికారిణి ఎవరు? ఆమె పాత్ర ఎంత? తదితర అంశాలపై సమగ్ర దర్యాప్తు జరిపించాలి. జరిగిన ఆర్థిక నష్టాన్ని వారి నుంచే రాబట్టే విధంగా చర్యలు తీసుకోవాలి' అని రాంగోపాల్ రెడ్డి ఆ లేఖలో సీఎంని కోరారు.

## ఇదే విద్యాశాఖ మంత్రి ప్రొఫైల్: యాంకర్ శ్యామల

ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌పై వైసీపీ అధికార ప్రతినిధి యాంకర్ శ్యామల పరోక్షంగా తీవ్ర విమర్శలు గుప్పించారు. పరీక్షలు నిర్వహించడంలో విద్యాశాఖ మంత్రి ఫెయిల్ అంటూ శ్యామల సోషల్ మీడియాలో స్పందించారు. "పదవ తరగతి పరీక్షలు నిర్వహించడంలో ఫెయిల్! డీఎస్సీ పరీక్షలు నిర్వహించడంలో ఫెయిల్!... ఇదే విద్యాశాఖ మంత్రి ప్రొఫైల్! ఇక పాయింట్ కి వస్తే ... గతంలో జగన్ ప్రభుత్వం సుమారు 1.30 లక్షల సచివాలయ ఉద్యోగాలు, వైద్య శాఖలో మరో 50 వేల ఉద్యోగాలు, ఇలా మిగతా విభాగాల్లో భర్తీ చేసిన ఉద్యోగాలు మొత్తం కలిపితే సుమారు 2.50 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలను ఎటువంటి అవకతవకలు లేకుండా చేపట్టింది! ఇప్పుడు చెప్పండి సమర్థుడు ఎవరు? అసమర్థుడు ఎవరు?" అంటూ శ్యామల ప్రశ్నించారు.

## హైదరాబాద్‌లో మళ్లీ మూసీ కలకలం..
## మూసారాంబాగ్ బ్రిడ్జిపై రాకపోకల బంద్

హైదరాబాద్‌లోని జంట జలాశయాలైన ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌లకు భారీగా వరద నీరు చేరడంతో అధికారులు గేట్లు ఎత్తి నీటిని మూసీ నదిలోకి విడుదల చేశారు. దీంతో మూసీ ఉగ్రరూపం దాల్చి ఉధృతంగా ప్రవహిస్తోంది. ఈ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందుజాగ్రత్త చర్యగా అత్యంత కీలకమైన మూసారాంబాగ్ బ్రిడ్జిని శుక్రవారం ఉదయం అధికారులు మూసివేశారు.బ్రిడ్జికి ఇరువైపులా పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి, పాదచారులతో పాటు వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. వాహనాలను గోల్నాక బ్రిడ్జి మీదుగా మళ్లించడంతో ఆ మార్గంలో తీవ్రమైన ట్రాఫిక్ రద్దీ ఏర్పడింది. మూసీ నదిలో నీటిమట్టం పెరుగుతున్నందున, దాని పరీవాహక ప్రాంతాలైన కిషన్‌బాగ్, జియాగూడ, మలక్‌పేట, పురానాపూల్, అఫ్జల్‌గంజ్, చాదర్‌ఘాట్, గోల్నాక, అంబర్‌పేట వంటి అనేక లోతట్టు ప్రాంతాలను అధికారులు అప్రమత్తం చేశారు. ఆకస్మిక వరదలు వచ్చి నీరు ఇళ్లలోకి చేరే ప్రమాదం ఉందని హెచ్చరికలు జారీ చేశారు.

## భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా
## అమ్మవార్ల గద్దెలను ఏర్పాటు చేద్దాం

వచ్చే సంవత్సరం జనవరి 28 నుండి 31వ తేదీ వరకు జరుగనున్న శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరకు అన్ని ఏర్పాట్లను గడువులోపు పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ -శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ ( సీతక్క) అన్నారు.సాయంకాలం ఎస్ ఎస్ తాడ్వాయి మండలం మేడారం గ్రామంలో 2026 సంవత్సరం మేడారం జాతర ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ గత జాతర్ల కన్నా ఈ జాతరకు ఎక్కువ మొత్తంలో భక్తులు వచ్చే అవకాశం ఉందని, వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం ఏర్పడకుండా ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని అన్ని శాఖల అధికారులు ఆదేశించారు.గద్దెల ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న పనులను అమ్మవార్ల పూజార్ల భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దర్శనాల కోసం వచ్చే భక్తులను త్వరితగతిన దర్శనం చేసుకుని వెళ్లిపోయే విధంగా ఏర్పాట్లు చేయాలని, భక్తుల కోసం చేపడుతున్న పనులు శ్వాశతంగా నిలిచిపోయేలా ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులు ఆదేశించారు.

## పది నెలల తర్వాత మోదీ-జిన్‌పింగ్ భేటీ

భారత్, చైనా మధ్య సుదీర్ఘకాలంగా నెలకొన్న సరిహద్దు ఉద్రిక్తతలు సద్దుమణిగిన తర్వాత ఇరు దేశాల అగ్రనాయకత్వం తొలిసారిగా సమావేశమవుతోంది. చైనాలోని టియాంజిన్ నగరంలో జరుగుతున్న షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సదస్సు వేదికగా భారత ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ ఆదివారం భేటీ కానున్నారు. పది నెలల విరామం తర్వాత ఇరువురు నేతలు ముఖాముఖి చర్చలు జరపనుండటంతో ఈ సమావేశానికి అంతర్జాతీయంగా ప్రాధాన్యత ఏర్పడింది.గతంలో 2024లో రష్యాలోని కజాన్‌లో జరిగిన బ్రిక్స్ సదస్సులో మోదీ, జిన్‌పింగ్ చివరిసారిగా సమావేశమయ్యారు. ఆ తర్వాత ఇరు దేశాల మధ్య సంబంధాలలో కొంత స్తబ్దత నెలకొంది. అయితే, వాస్తవాధీన రేఖ వెంబడి 3,500 కిలోమీటర్ల పొడవునా పెట్రోలింగ్ నిబంధనలపై ఇరుపక్షాల మధ్య ఒప్పందం కుదరడంతో నాలుగేళ్లుగా కొనసాగుతున్న ప్రతిష్ఠంభనకు తెరపడింది. ఈ సానుకూల పరిణామం నేపథ్యంలో జరుగుతున్న తాజా భేటీలో ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడంపై నేతలు దృష్టి సారించనున్నారు.

# విభిన్న ప్రతిభావంతుల సమస్యలను కేబినెట్ లో చర్చిస్తాం

విశాఖలో విజువల్లీ ఛాలెంజ్డ్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను కలిసి తమ ఇబ్బందులను విన్నవించారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 2ను సవరించి, రోస్టర్ పాయింట్ 6ను జనరల్ కేటగిరీకి మార్చాలని కోరారు. ఈ మార్పు వల్ల, అర్హులైన అంధ పురుష అభ్యర్థులకు కూడా ఉద్యోగావకాశాల్లో మేలు జరుగుతుందని వారు వివరించారు.దీనితో పాటు, విభిన్న ప్రతిభావంతులకు వ్యక్తిగత రేషన్ కార్డులు మంజూరు చేస్తే ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతాయని విజ్ఞప్తి చేశారు. సామాజిక పింఛన్ల పంపిణీలో ఎదురవుతున్న సమస్యలను కూడా వారు పవన్ దృష్టికి తీసుకెళ్లారు. వారి సమస్యలను ఓపికగా విన్న పవన్, ఈ అంశాలన్నింటినీ కేబినెట్ సమావేశంలో ప్రస్తావించి, పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.అదేవిధంగా, విశాఖపట్నానికి చెందిన పలువురు ఆటో డ్రైవర్లు కూడా వినతి పత్రం సమర్పించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న 'స్త్రీ శక్తి' పథకం వల్ల ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడంతో తమ ఆదాయం గణనీయంగా తగ్గిపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన పవన్ కల్యాణ్, 'స్త్రీ శక్తి' పథకం అనేది సూపర్ సిక్స్ హామీలలో భాగమని, మహిళలకు ఆర్థికంగా అండగా నిలవాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని స్పష్టం చేశారు. అయితే, ఆటో డ్రైవర్లు ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలు పెంచుకునే అంశాన్ని, వారు ప్రస్తావించిన ఇతర సమస్యలను కూడా మంత్రివర్గం దృష్టికి తీసుకువెళతానని తెలిపారు.ప్రముఖ సినీ నిర్మాత అల్లు అరవింద్ కుటుంబంలో విషాదం నెలకొంది. ఆయన మాతృమూర్తి, దివంగత ప్రముఖ నటుడు అల్లు రామలింగయ్య అర్ధాంగి అల్లు కనకరత్నమ్మ తుదిశ్వాస విడిచారు. ఈ వార్త తెలియగానే ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కనకరత్నమ్మ మృతి పట్ల ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్, అల్లు కుటుంబంతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. చెన్నైలో ఉన్నప్పటి నుంచి కనకరత్నమ్మ ఎంతో ఆప్యాయత చూపేవారని ఆయన స్మరించుకున్నారు. ఆమె గొప్ప మాతృమూర్తి అని, తమ వదినమ్మ అయిన సురేఖ గారిని ఎంతో ప్రేమాభిమానాలతో తీర్చిదిద్దారని పవన్ కల్యాణ్ కొనియాడారు. చుట్టూ ఉన్నవారి పట్ల ప్రేమగా మెలగడం సురేఖ గారు తల్లి కనకరత్నమ్మ నుంచే నేర్చుకున్నారని ఆయన పేర్కొన్నారు.కనకరత్నమ్మ గారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ కష్ట సమయంలో అల్లు అరవింద్ గారికి, వారి కుటుంబ సభ్యులందరికీ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు.వ్యక్తిగతంగా నాకు మంచి మిత్రుడని తెలిపారు. ఆయన విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో చురుకుగా ఉన్నారని అన్నారు. 1983లో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో ఆయన తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారని.. 1985 నుండి 1992 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తెలుగు యువత అధ్యక్షుడిగా సేవలందించారని తెలిపారు.1987-88 లో హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ డైరెక్టర్‌గా 1988-93 లో జిల్లా వినియోగదారుల ఫోరం సభ్యుడిగా విశేష కృషి చేశారు.గోపీ ఎన్టీఆర్‌కు గొప్ప భక్తుడు. సినీరంగంలోనూ నిర్మాతగా రాణించారు. సినిమా రంగంపై అభిమానంతో 'పాతబస్తీ'(1995), 'రవన్న'(2000), 'భద్రాద్రి రాముడు' (2004), 'నా స్టైలే వేరు' (2009) వంటి నాలుగు సినిమాలకు గోపీనాథ్ నిర్మాతగా వ్యవహరించారని స్మరించుకున్నారు. వరసగా మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై ఘనత సాధించిన వారిలో మాగంటి గోపీనాథ్ ఒకరని అసెంబ్లీలో సీఎం రేవంత్ తెలియజేశారు. చూడటానికి ఆయన క్లాస్ గా కనిపించినా జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఆయన మాస్ లీడర్ అని అన్నారు.

# పీసీ ఘోష్ కాదు.. అది పీసీసీ ఘోష్ కమిషన్

పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలో ఎమ్మెల్యేలు ఖాళీ యూరియా బస్తాలతో అమరవీరుల స్థూపం వద్ద తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, ప్రభుత్వం కనీసం 15 రోజుల పాటు శాసనసభ సమావేశాలు నిర్వహించాలని, ఏ అంశంపైనైనా చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు.ప్రభుత్వం సభను ఏకపక్షంగా నడిపించాలని చూస్తోందని, రైతుల సమస్యలపై చర్చ జరపకుండా తప్పించుకుంటోందని కేటీఆర్ ఆరోపించారు. "గత 10 ఏళ్లలో కేసీఆర్ పాలనలో ఎన్నడూ ఎరువుల కొరత రాలేదు. రైతులు క్యూ లైన్లలో నిలబడాల్సిన దుస్థితి లేదు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులు చెప్పులను, ఆధార్ కార్డులను లైన్లలో పెట్టే పరిస్థితి ఎందుకొచ్చింది?" అని ఆయన ప్రశ్నించారు. పండుగ రోజున కూడా రైతులు వర్షంలో తడుస్తూ ఎరువుల కోసం ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వ్యవసాయ సంక్షోభం, పంట నష్టపోయిన రైతుల సమస్యలపై అసెంబ్లీలో సుదీర్ఘంగా చర్చించాలని ఆయన డిమాండ్ చేశారు. "రాష్ట్రంలో 600 మందికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. 75 లక్షల మంది రైతులు ఇబ్బందుల్లో ఉన్నారు. ఆరు గ్యారెంటీల నుంచి 420 హామీల అమలు వైఫల్యం వరకు అన్నింటిపై చర్చిద్దాం" అని కేటీఆర్ స్పష్టం చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి పీసీ ఘోష్ కమిషన్‌పై స్పందిస్తూ, "అది పీసీ ఘోష్ కమిషన్ కాదు, కాంగ్రెస్ పార్టీ వేసుకున్న పీసీసీ ఘోష్ కమిషన్" అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఆ కమిషన్ విషయంలోనూ కాంగ్రెస్ పార్టీకి సమాధానం చెప్పడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అసమ్మతి ఎమ్మెల్యేల అంశంపై స్పీకర్ నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై చర్చించేందుకు అసెంబ్లీ వేదిక కావాలని, అందుకు అనుగుణంగా సమావేశాల సమయాన్ని పెంచాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.తెలంగాణలో కొత్త ప్రభుత్వం వచ్చాక ఆర్థిక పరిస్థితిపై ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందంటూ రేవంత్ ప్రభుత్వంపై మాజీ మంత్రి , బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ప్రతి నెలా రూ. 7,000 కోట్ల రుణ వడ్డీ చెల్లిస్తోందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అయితే, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదిక ఈ వాదన తప్పని తేల్చిందని ఆయన స్పష్టం చేశారు. గత నాలుగు నెలల్లో సగటు నెలవారీ వడ్డీ చెల్లింపు కేవలం రూ. 2,300 కోట్లు మాత్రమేనని కేటీఆర్ ట్వీట్ చేశారు.అయితే, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) నివేదిక ఈ వాదన తప్పని తేల్చిందని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం దుష్ప్రచారానికి పాల్పడుతుందంటూ కేటీఆర్ మండిపడ్డారు. వాస్తవానికి, గత నాలుగు నెలల్లో సగటు నెలవారీ వడ్డీ చెల్లింపు కేవలం రూ. 2,300 కోట్లు మాత్రమేనని (4 నెలల్లో రూ.9,355 కోట్లు) పేర్కొన్నారుకాంగ్రెస్ ప్రభుత్వం తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ఉద్దేశపూర్వకంగా రాష్ట్ర రుణ భారాన్ని ఎక్కువ చేసి చూపిస్తుందంటూ కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ ప్రజలను తప్పుదారి పట్టించే ఈ దుష్ప్రచారాన్ని వెంటనే ఆపాలని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ప్రజల జీవనం స్తంభించిపోయిందని కేటీఆర్ అన్నారు. ఈ వర్షాల వల్ల పెద్ద ఎత్తున ప్రాణ, ఆస్తినష్టం జరిగిందని, ప్రజలు సహాయం కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం ప్రజల కష్టాలను పట్టించుకోకుండా, విలాసవంతమైన, లాభదాయకమైన ప్రాజెక్టులపై సమీక్షలు నిర్వహిస్తున్నారని కేటీఆర్ విమర్శించారు.ప్రతి నెలా రూ. 7,000 కోట్ల రుణ వడ్డీ చెల్లిస్తోందని పూర్తిగా తప్పుడు ప్రచారం చేస్తున్నారు...గత నాలుగు నెలల్లో సగటు నెలవారీ వడ్డీ చెల్లింపు కేవలం రూ. 2,300 కోట్లు మాత్రమే - కేటీఆర్ రూ.3,50,000 కోట్ల 2036 ఒలింపిక్స్ నిర్వహణ, రూ.1,50,000 కోట్ల మూసీ సుందరీకరణ, రూ.225 కోట్ల హైదరాబాద్ బీచ్ ప్రాజెక్టుల గురించి చర్చలు జరుపుతున్నారని పేర్కొన్నారు. ప్రజల గోడును గాలికొదిలేసి, డబ్బు సంపాదించే పనులపైనే రేవంత్ అండ్ కో దృష్టి పెట్టిందని కేటీఆర్ దుయ్యబట్టారు.

# 'కోటంరెడ్డి.. శ్రీకాంత్ పెరోల్ డైవర్షన్ కోసం మాస్టర్ ప్లాన్'

శ్రీకాంత్ పెరోల్ విషయం నుండి బయట పడటానికి కోటంరెడ్డి ఇలా డైవర్షన్ పాలిటిక్స్ ప్లే చేస్తున్నారని ఆరోపించారు. శ్రీకాంత్‌కు పెరోల్ మంజూరు చేసింది కూటమి ప్రభుత్వం కాదా? అని ప్రశ్నించారు.మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'నెల్లూరులో అనేక నాటకీయ పరిణామాలు జరుగుతున్నాయి. క్రిష్ణారెడ్డి, కోటంరెడ్డి, ప్రశాంతి రెడ్డిపై స్కెచ్ అంటూ వార్తలు వస్తున్నాయి. హత్యా రాజకీయాలు మేము ప్రోత్సహించం. శ్రీధర్ రెడ్డి మొదట ఎమ్మెల్యే అవ్వడానికి కారణం వైఎస్ జగన్. తల్లి పాలు దాగి రొమ్ము గుద్దే పనులు చేయకూడదు. నీతి నియమాలు లేకుండా మాట్లాడే వ్యక్తి కోటంరెడ్డి. నెల్లూరులో రౌడీ షీటర్స్, ముఠాలను పెంచి పోషించింది కోటంరెడ్డి కాదా!. శ్రీకాంత్ పెరోల్ విషయం నుండి బయట పడటానికి డైవర్షన్ పాలిటిక్స్ ప్లే చేస్తున్నారు. నెల్లూరులో రౌడీ కల్చర్ తీసుకొచ్చింది కూటమి ప్రభుత్వం, కోటంరెడ్డి. పెరోల్‌పై హోంమంత్రి సంతకం పెట్టింది నిజం కాదా?. ఏం తీసుకొని, ఎవరు ప్రలోభంతో హోంమంత్రి పెరోల్ సంతకం చేశారు. పెరోల్ మంజూరు చేసింది కూటమి ప్రభుత్వం కాదా?.నేడు నీపై హత్యాయత్నం ప్లాన్ చేసిన వ్యక్తులు నీ అనుచరులు కాదా!. మా ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు తప్పు చేసినా వదిలిపెట్టలేదు. నాడు కోటంరెడ్డి ప్రభుత్వ ఉద్యోగిపై దాడి ఘటనలో చర్యలు తీసుకోమన్నారు జగన్. నేడు సంబంధం లేని వ్యక్తులపై కక్ష్య సాధింపు కేసులు నమోదు చేస్తున్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవు. పోలీసులు వైఫల్యం చెందారు. నెల్లూరు ఎస్పీ అసమర్థుడు. మీకు నిజంగా చిత్త శుద్ధి ఉంటే పెరోల్ మంజూరు విషయం, హత్యాయత్నాలు విషయాలపై సీబీఐ విచారణ వేయాలి. శ్రీధర్ రెడ్డి నీ ప్రవర్తన సరికాదు. వైఎస్ జగన్‌ను వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తే సహించే పరిస్థితులు ఉండవు జాగ్రత్త అని హెచ్చరించారు.మరోవైపు.. రాష్ట్రంలో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది. రైతాంగానికి యూరియా ఇవ్వలేని విజనరీ చంద్రబాబుది. రైతు ప్రయోజనాలు కోసం పనిచేసే ప్రభుత్వం కాదు ఇది. దళారీలు, వ్యాపారస్తుల ప్రయోజనాల కోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది. ఉల్లి రైతులు కంటతడి పెట్టుకుంటున్నారు. అన్నదాతా సుఖీభవా పేరుకే పరిమితం అయింది. ఒకటిన్నర ఏడాది తరువాత ఉచిత బస్సు పెట్టి మహిళలు లక్షాధికారులు అయిపోతారు అనడం సిగ్గు చేటు. చంద్రబాబు ఏనాడు అధికారంలోకి వచ్చినా రైతులకు చీకటి రోజులే అనుకుంటున్నారు. వైఎస్ జగన్ హయాంలో రైతులు పారదర్శకమైన లబ్ధి పొందారు. వైఎస్సార్‌సీపీ రైతాంగానికి మద్దతుగా పోరాటం కొనసాగిస్తుంది. అండగా నిలుస్తుంది అని చెప్పుకొచ్చారు. ప్రపంచ భాగస్వామ్యం కింద రాష్ట్ర-ప్రిఫెక్చర్ సహకారాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు."స్థిరమైన భారతదేశం-జపాన్ సంబంధాలలో మరింత పురోగతి సాధిస్తుంది. " "రాష్ట్రాలు-ప్రిఫెక్చర్ల సహకారం యొక్క సామర్థ్యాన్ని ప్రధాన మంత్రి మోడీ ఈ సందర్భంగా హైలైట్ చేశారు. ఈ విషయంలో భాగస్వామ్య పురోగతి కోసం 15వ భారతదేశం-జపాన్ వార్షిక శిఖరాగ్ర సమావేశంలో ప్రారంభించబడిన రాష్ట్ర-ప్రిఫెక్చర్ భాగస్వామ్య చొరవ కింద చర్య తీసుకోవాలని ప్రధాని కోరినట్లు భారత విదేశాంగ శాఖ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు.భారత్, పొరుగు దేశమైన చైనాతో ద్వైపాక్షిక సంబంధాలను మరింత ముందుకు తీసుకెళ్లడానికి సిద్ధంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. పరస్పర గౌరవం, పరస్పర ప్రయోజనాలు, పరస్పర సున్నితత్వం అనే మూడు కీలక సూత్రాల ఆధారంగా వ్యూహాత్మక, దీర్ఘకాలిక దృష్టితో ఈ బంధాన్ని బలోపేతం చేయడానికి భారత్ సిద్ధంగా ఉందని ఆయన అన్నారు. ప్రస్తుతం రెండు రోజుల జపాన్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ, శుక్రవారం ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ ముఖ్యమైన వ్యాఖ్యలు చేశారు.చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ ఆహ్వానం మేరకు తాను జపాన్ నుంచి నేరుగా చైనాలోని టియాంజిన్ నగరానికి వెళ్లనున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. అక్కడ జరగనున్న షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ) శిఖరాగ్ర సదస్సులో పాల్గొననున్నట్లు ఆయన వెల్లడించారు.

# జడ్పీ ఎన్నికల ఫలితాల్లో రప్పా రప్పా అంటే ఏంటో ప్రజలు చూపించారు

కుప్పం నుడి తనను ఎనిమిది సార్లు ప్రజలు గెలిపించారని, పార్టీ స్థాపించినప్పటి నుండి టీడీపీనే కుప్పం ప్రజలు గెలిపించారన్నారు. మీ రుణం తీర్చుకుంటానని చెప్పారు. కుప్పంలో నూటికి 80 శాతం ఓట్లు తెలుగుదేశానివే అని స్పష్టం చేశారు. ప్రశాంతంగా ఉండే కుప్పంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించారని మండిపడ్డారు. ప్రతిపక్షంగా చెప్పుకుంటున్న వైసీపీ ఓ విషవృక్షం అని వ్యాక్యానించారు. రాష్ట్రంలో వైసీపీ అభివృద్ధిని అడ్డుకుంటుందని విమర్శించారు.అభివృద్ధి యజ్ఞం చేపడుతోంటే... రాక్షసుల్లా వైసీపీ నేతలు అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. 2024 ఎన్నికల్లో సీమలో వైసీపీని 7 సీట్లకే పరిమితం చేశారు.. అయినా వాళ్లు మారలేదని వ్యాఖ్యానించారు. సీమ అభివృద్ధికి బ్లూ ప్రింట్ ఉంది.. అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఇరిగేషన్, హార్టీకల్చర్, అగ్రికల్చర్, పారిశ్రామిక రంగాల్లో సీమను అభివృద్ధి చేస్తామని చెప్పారు. కుప్పంలోని అన్ని చెరువులను నింపుతున్నామని ప్రభుత్వం తీసుకున్న చర్యలతో పరమసముద్రం చెరువు నిజమైన సముద్రంలా కన్పిస్తోందని అన్నారు. రాయలసీమకు నీళ్లిద్దామని నేను ప్రయత్నిస్తే... అసెంబ్లీలో నాడు అడ్డం పడ్డారని ఆరోపించారు. తిరిగి అధికారంలోకి రాగానే నాడు ఆగిన పనులు తిరిగి ప్రారంభించామన్నారు. నీటి విలువ తెలిసిన పార్టీ ఎన్డీఏ అని చెప్పారు.అసెంబ్లీలో సమస్యలపై చర్చించాలని, సమస్యలు పరిష్కరించాలని అన్నారు. కానీ వాళ్లు అసెంబ్లీని హేళనకు తిట్లకే పరిమితం చేశారన్నారు. సీమలో ఒకప్పుడు ముఠా రాజకీయాలు ఉండేవి.. ఫ్యాక్షన్ లేకుండా చేసిన పార్టీ టీడీపీ అని చెప్పారు. రాయలసీమను వైసీపీ ఎప్పుడూ రక్తపాతం చేయాలనే చూసేదని విమర్శించారు. టీడీపీ సీమలో నీళ్లు తెచ్చి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తుందన్నారు. రాయలసీమలో పది రిజర్వాయర్లను నీటితో నింపామని అన్నారు. అక్కడ జలకళ సంతరించుకుందని, సరిగ్గా వచ్చే ఏడాదిలో చిత్తూరుకు కూడా నీరు ఇచ్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుందన్నారు. కార్యాచరణ చేపట్టామని చెప్పారు. ఈ ఏడాది ఎగువ రాష్ట్రాల్లో ఎక్కువగా వర్షం పడిందని మనం ఒడిసి పట్టుకున్నామని అన్నారు. రిజర్వాయర్లన్నీ 80 శాతం మేర నిండుగా ఉన్నాయని , హంద్రీ నీవా ద్వారా 6 లక్షల ఎకరాలకు నీరందించామని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు భయపడుతున్నదని ప్రశ్నించారు.ప్రజలకు వాస్తవాలు తెలుస్తాయనే పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇవ్వడానికి వారు అనుమతినివ్వడం లేదని హరీష్‌రావు ఆరోపించారు. కాళేశ్వరం నివేదికను అసెంబ్లీలో పెట్టొద్దని హరీష్‌రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అసెంబ్లీలో కాళేశ్వరం నివేదికపై చర్చించి, తదుపరి చర్యలు తీసుకోకుండా ఆదేశాలివ్వాలని హరీష్‌రావు హైకోర్టుకు దాఖలు చేసిన పిటిషన్‌లో వినతిచేశారు. తెలంగాణలోని అగ్రికల్చర్ కమిషనరేట్ ఆఫీస్ వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. రైతన్నలకు ఎరువులు సరఫరా చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే దిగిపోవాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రోడ్డుపై బైఠాయించి నిరసనలకు దిగారు. కేటీఆర్, హరీష్ రావు సహా బీఆర్ఎస్ పార్టీ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్నారు. ఎరువుల కొరతకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమంటూ ఆరోపిస్తున్నారు. దీంతో, పోలీసులు వారిని అరెస్ట్ చేసి అక్కడి నుంచి తరలించారు. తెలంగాణలో యూరియా కొరతపై బీఆర్ఎస్ నేతలు నిరసనలకు దిగారు. అగ్రికల్చర్ కమిషనర్‌కి ఎరువుల సంక్షేమం పైన వినతి పత్రం ఇచ్చిన అనంతరం కమిషనరేట్ కార్యాలయంలో వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ధర్నాకు దిగారు. రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి ఎరువుల కొరత సమస్య పైన సరైన వివరాలు అందించి పరిష్కార మార్గాలు చూపించేదాకా కదిలేది లేదంటూ అక్కడే బైఠాయించారు. ఎరువుల కొరతకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమంటూ నినాదాలు చేస్తున్నారు. వద్దురా నాయన కాంగ్రెస్ పాలన అంటూ నినాదాలు చేశారు. దీంతో, వారిని పోలీసులు అరెస్ట్ చేసి.. అనంతరం విడుదల చేశారు. ఆ తర్వాత ఎమ్మెల్యే హరీశ్‌రావు నేతృత్వంలో బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ సచివాలయాన్ని ముట్టడించారు. సచివాలయం ప్రధాన గేటు వద్ద బైఠాయించారు.

# త్వరలోనే సాయం కోరతాం

న్యూ ఢిల్లీలోని కర్ణాటక భవన్ లో కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ నిర్వహించిన జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణపై వివిధ రాష్ట్రాల సంప్రదింపుల సమావేశం నిర్వహించారు. కేంద్రం కొత్త జీఎస్టీ రేట్లను అమలు చేయనున్న నేపథ్యంలో కర్ణాటక ప్రభుత్వం నిర్వహించిన ఈ సమావేశం ప్రాధాన్యత సంతరించుకున్నది. వివిధ రాష్ట్రాలకు చెందిన ఆర్థిక, రెవెన్యూ శాఖ మంత్రులు, ఆయా రాష్ట్రాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడారు.15 కీలక అంశాలను సమావేశంలో లేవనెత్తారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న రేట్ల హేతుబద్ధీకరణకు మద్దతు ఇవ్వడానికి మనమందరం సిద్ధంగా ఉన్నప్పటికీ, సంక్షేమ పథకాలపై ప్రతికూల ప్రభావం చూపే నష్టం గురించి తీవ్రమైన ఆందోళనలు ఉన్నాయన్నారు. బహుళ పార్టీ వ్యవస్థ కలిగిన పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో, ప్రతి రాష్ట్రం ముఖ్యమైనది. సహకార సమాఖ్యవాద స్ఫూర్తితో, కేంద్రం నేరుగా లేదా కౌన్సిల్ ద్వారా రాష్ట్రాలను సంప్రదించి ఉండేది. కానీ.. దురదృష్టవశాత్తు రేటు హేతుబద్ధీకరణ ప్రకటన ఏకపక్షంగా జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ కొత్తగా ఏర్పడిన రాష్ట్రం. తెలంగాణకు చాలా నిధులు అవసరం. చాలా ఆకాంక్షలు ఉన్నాయి. మేము దశాబ్దాలుగా ఆందోళనకు దిగాము. చివరకు ఒక ప్రత్యేక రాష్ట్రాన్ని పొందామని భట్టి వివరించారు. రాష్ట్రాన్ని బాగు చేయడానికి నిధులు అవసరం. సరైన పన్ను విధించడం రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో సహాయపడుతుందని పేర్కొన్నారు. రాష్ట్రాలకు ఆదాయం తగ్గుతుందని, దానికి పరిహారం చెల్లిస్తామని జీఎస్టీ విధానాన్ని ప్రవేశపెట్టారు. 5 సంవత్సరాల కాలంలో జీఎస్టీ ద్వారా ఆదాయాలు గణనీయంగా పెరుగుతాయని అంచనా వేశారు.తద్వారా పరిహార సెస్సును నిలిపివేయవచ్చున్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తెలంగాణ జీఎస్టీ ఆదాయం 2024-25 వరకు మాత్రమే 10 శాతం %జూ+=% సాధించిందని గుర్తించాం. ఇది వ్యాట్‌లో 18 శాతం %జూ+=% ఉందని స్పష్టం చేశారు. తెలంగాణ ఆర్థిక చర్యల స్వేచ్ఛతో వ్యాట్‌ను కొనసాగించి ఉంటే, 2024-25 సంవత్సరానికి ఆదాయం రూ.69,373 కోట్లు ఉండేది. జీఎస్టీ ద్వారా ఆదాయం రూ.42,443 కోట్లు మాత్రమే వచ్చిందని అన్నారు. రాష్ట్ర సొంత పన్ను ఆదాయంలో జీఎస్టీ వసూళ్లు 39 శాతమే. అందువల్ల, జీఎస్టీ రేట్లలో ఏవైనా తగ్గింపులు ఉంటే, కేంద్ర ప్రభుత్వం కంటే రాష్ట్ర ఆదాయంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని అన్నారు.ప్రతిపాదిత రేటు హేతుబద్ధీకరణ కారణంగా తెలంగాణ రాష్ట్రం కనీసం రూ.5,100 కోట్లు నష్టపోతుందని అంచనా. విభజనతో పాటు, నష్టం దాదాపు రూ.7,000 కోట్లు ఉంటుందని, ఇది జీఎస్టీ ఆదాయంలో దాదాపు 15 శాతం. ఇది మొత్తం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని స్పష్టం చేశారు. తెలంగాణ ఆదాయంలో 80 శాతం కంటే ఎక్కువ సంక్షేమ వ్యయం కోసం కేటాయించామని, రాష్ట్రంలో విలాసవంతమైన వస్తువులపై సెస్ వాటా రాష్ట్రానికి వచ్చే జీఎస్టీలో 15 శాతం మాత్రమేనని చెప్పారు. జీఎస్టీ, జీఎస్డీపీ నిష్పత్తి 2022-23లో 3.07 శాతం నుంచి 2024-25లో 2.58 శాతానికి క్రమంగా తగ్గుతోందని, రేటు హేతుబద్ధీకరణ దీనిని మరింత తగ్గిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రాలకు పన్ను విధించడంలో స్వేచ్ఛ లేనప్పుడు, అంతరాన్ని తగ్గించడానికి అదనపు ఆదాయానికి తగిన విధానాన్ని ప్రవేశపెట్టకపోతే ఆర్థిక భారం భారీగా ఉంటుందని అన్నారు.తెలంగాణ రేటు హేతుబద్ధీకరణకు మద్దతు ఇస్తుంది. కానీ.. రెండు తీవ్రమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రాల ఆదాయాలను రక్షించడం, రాష్ట్రాలు సంక్షేమం, అభివృద్ధి, మౌలిక సదుపాయాల కార్యక్రమాలను కొనసాగించేలా తగిన పరిహార విధానాన్ని రూపొందించాలని, పన్ను తగ్గింపు, మినహాయింపుతో నిజంగా సమాజంలోని పేద, మధ్యతరగతి వర్గాల సమూహాలకు చేరేలా ఉండాలని అభిప్రాయపడ్డారు."సెప్టెంబర్ 3వ తేదీన తమిళనాడు భవన్‌లో ఇదే అంశంపై బ్రేక్‌ఫాస్ట్ సమావేశం ఏర్పాటు చేయాలని నిర్ణయించాం.

Postal Licenced No: HDP/010/2024-2026
భారత్ రిపోర్టర్ — BHARATH REPORTER — తెలుగు దినపత్రిక
RNI.APTEL/2023/88573
జనరల్ న్యూస్
సోమవారం -01 - సెప్టెంబరు- 2025

# జాతీయ రహదారిపై పగిలిన మిషన్ భగీరథ పైప్లైన్ పట్టించుకోని అధికారులు మూడు ముక్కలు కావడమే ఈ గ్రామానికి శాపమా??



ములుగు: ప్రతినిధి (భారత్ రిపోర్టర్) ములుగు జిల్లా ములుగు మండలం జంగాలపల్లి క్రాస్ రోడ్ గ్రామంలో ఎన్ హెచ్ హైవే163 జాతీయ రహదారిపై మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ ఏరులై పారుతున్న మంచినీరు పట్టించుకోని మిషన్ భగీరథ అధికారులు ఈ రోడ్డుపై నిత్యం వేల సంఖ్యలో వాహనాలు నడుస్తుండడంతో ఎప్పుడు ఏ



ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థి ఎందుకంటే రోడ్డు గుంతలు పడి వాహనాలు అదుపుతప్పి ఏం జరుగుతుందో తెలియని పరిస్థితులు ఎవరికి చెప్పిన ఈ జంగాలపల్లి క్రాస్ రోడ్ గ్రామం మూడు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఈ గ్రామం జాతీయ రహదారికి ఆనుకొని ఉంది ఈ సమస్యను ఎవరికి చెప్పాలో తెలియని పరిస్థితులలో గ్రామస్తులుఏ అధికారికి చెప్పిన చూసి చూడనట్లు వ్యవహరిస్తూ పట్టించుకోవడం లేదు ఎందుకంటే ఈ గ్రామం మూడు గ్రామపంచాయతీ పరిధిలో ఉండడమే శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలుమిషన్ భగీరథ పైప్ లైన్ జాతీయ రహదారి కింది నుండిపైపులైన్ వేయడంతో నిత్యం వేల సంఖ్యలో ఇసుక లారీలు మరియు వివిధ రకాల ప్రైవేట్ వాహనాలు నడుస్తూ ఉంటాయి పైప్ లైన్ వేసిన కాడ జాతీయ రహదారి కిందికి కుంగడం తో పైప్ లైన్ మీద వెయిట్ పడి పైప్ లైన్ పగిలిపోయి మిషన్ భగీరథ మంచినీరు వృధాగా పోతున్నకనీసం ఇటువైపు వచ్చి చూసి నాధుడే లేడని ఆవేదన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు దీనిని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోకపోవడంతో మంచినీరు కలుషితమై రోగాల బారిన పడుతున్నామంటున్న గ్రామస్తులుమంచినీటికి ఇబ్బంది పడుతూ ఆవేదన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు. ఈ పరిస్థితిని గమనించి జిల్లా కలెక్టర్ దీనిపై చర్య తీసుకోవాలని కోరుతున్న గ్రామస్తులు.

# గణేష్ నిమజ్జనం ఉత్సవ సమితి తీర్మానించిన 6వ రోజు 10వ రోజు మాత్రమే నిర్వహించుకోవాలి జిల్లా ఎస్పీ:

### గణేష్ నిమజ్జనం శోభయాత్రలు సాయంత్రం 4 గంటలకు ప్రారంభించి రాత్రి 10 గంటలకు పూర్తిచేయాలి



వనపర్తి జిల్లా ప్రతినిధి (భారత్ రిపోర్టర్ ) భక్తులు వీక్షించే సమయంలో గణేష్ నిమజ్జనం శోభాయాత్రను నిర్వహించుకోవాలనిని ర్వాహకులు శాంతియుతంగా వినాయక నిమజ్జనం పూర్తి చేయాలనిగణేష్ నిమజ్జన శోభాయాత్రలు ప్రశాంతంగా జరిగేలా పోలీసుల పటిష్ట బందోబస్తు ఏర్పాటుచేశాంవనపర్తి జిల్లాలో వినాయక చతుర్థి నుండి ఎంతో భక్తి శ్రద్ధలతో గణపతికి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించుకుని ఆ గణనాథుని నిమజ్జనం గణేష్ ఉత్సవ సమితి వారు వేద పండితులను సంప్రదించి శు భ దినం రోజులైన 6వ రోజు 10వ రోజు మాత్రమే నిమజ్జనం శోభాయాత్రలను సాంస్కృతిక కార్యక్రమాలతో సాంప్రదాయ బద్ధంగా నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఒక ప్రకటనలో తెలిపారుఈ సందర్భంగాఎస్పీ మాట్లాడుతూ వినాయక చవితి పండగ సందర్భంగా మన జిల్లాలో పట్టణాలలో గ్రామాలలో అనేక గణేష్ మండపాలు ఏర్పాటుచేసుకున్నాం వినాయక చవితి పర్వదినం నుండి భక్తి ప్రపత్తులతో ఆదర్శప్రాయంగా శాంతియుతంగా వివిధ రూపాలలో వివిధ కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించుకున్నాం వినాయక చవితి పర్వదినంలోని చివరి ఘట్టం నిమజ్జన కార్యక్రమం కూడా సంస్కృతి సంప్రదాయాలను జాతీయ సమైఖ్యతను చాటి చెప్పే విధంగా ముగించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది కావున వినాయక ఉత్సవ సమితి సభ్యులు తీర్మానించిన సమయంలో 6వ రోజు 10వ రోజుల్లో మాత్రమే తప్పనిసరిగా నిమజ్జనం చేయాలి మీ మీ వినాయకుల శోభాయాత్రరోజు సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభించి భక్తితో సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శిస్తూ భక్తులు వీక్షించే విధంగా క్రమశిక్షణతో రాజీవ్ చౌక్ చేరుకొని ప్రతి అడుగు భక్తి శ్రద్ధలతో వేస్తూ ట్రాఫిక్ ఆంక్షలు పాటిస్తూ సాధారణ పౌరులకు ప్రజలకు ఏ వర్గానికి అసౌకర్యం కలగకుండా ఇబ్బందులు కలిగించకుండ అతి ధ్వనులైన డీజే సౌండ్స్ ఉపయోగించకుండా ఆకతాయి చేష్టలు లేకుండా సంప్రదాయబద్ధంగాభజనలు డోలు సన్నాయిలతో మేళతాళాలు డప్పు వాయిద్యాలతో కోలాటాలతో శోభాయాత్రను ముందుకు తీసుకొనివెళ్లి శాంతిభద్రతలకు ఆటంకం కలగకుండా శోభాయాత్ర నిర్వహించుకొని నిమజ్జనంచేసి గణేషుని కృపకు పాత్రులు కావాలని ఎస్పీ అన్నారు

# డాక్టర్ సతీష్ యాదవ్ కు వనపర్తి వర్తకసంఘం వారి నుండి ఘన సన్మానం



వనపర్తి జిల్లా ప్రతినిధి భారత్ రిపోర్టర్ అగస్టు 31 ఆదివారంగత 20 సంవత్సరాలుగా ప్రజా సేవల చేస్తున్న ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ ను గుర్తించి పాండిచెరి యూనివర్సిటీ ఈ నెల 16 న గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు ఇదే నెల 24న తెలుగు కళారత్నాలు సాంస్కృతిక సేవాసంస్థ ఆంధ్ర ప్రదేశ వారి నుండి విజయవాడ లోగిడుగు రామ్మూర్తి అవార్డు పొందిన సందర్భంగా వనపర్తి జిల్లా ప్రజలతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలు కూడ సంతోషం వ్యక్తంచేస్తున్నారు వివిధ జిల్లాలలో ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ కు ఘణంగా సన్మానాలు మొదలయ్యాయి ఈ క్రమంలో ఆయన సొంత జిల్లాలో సన్మానాలు అగడం లేదు అగస్టు 31ఆదివారం ఉదయం వర్తక సంఘం వారు మరికొంత మంది ఉపాధ్యాయులు సతీష్ యాదవ్ ఇంటికి వెళ్లి శాలువాలు కప్పి బొకేలు చేతికందించి ఘనంగా సన్మానించి స్వీట్లు తినిపించారుఈ సందర్భంగా అవార్డుల గ్రహీత డాక్టర్ సతీష్ యాదవ్ మాట్లాడుతూ నాకు అవార్డు రావడం ఒక వరం అయితే ప్రజలుమేధావులు నిజాయితీపరులు వివిధ సంఘాలు స్వచ్ఛంద సంస్థలు పెద్ద ఎత్తున నన్ను సన్మానించడం మరొక ఎత్తు అని సమాజం కోసం ప్రజల కోసం ప్రశ్నిస్తున్న ఐక్యవేదిక నుండి నన్ను గుర్తిస్తూ సమాజం పట్ల నాకున్న బాధ్యతను మరింత పెంచిందని నన్ను ఒకవ్యక్తిగా కాకుండా బాధ్యత కలిగిన ఐక్యవేదికగా గుర్తించడం చాల గర్వంగా ఉందన్నారు ఇంకా చాల సంస్థలు ఫౌండేషన్లు సంఘాలు సన్మానలు చేయాల్సి ఉందని ఈ సన్మానాలు గణేష్ నవరాత్రి ఉత్సవాల వరకే కొనసాగించాలని కోరారు నాకు సన్మానలు



పొగడ్తలు ముఖ్యం కాదు నవరాత్రి ఉత్సవాల తర్వాతనే ప్రజా సమస్యల పై పోరాడుతామని ఇది ప్రజలు గమనించాలని పేర్కొన్నారుసన్మానం చేసిన వారిలో వర్తక సంఘం అధ్యక్షుడు సుమన్ బచ్చు వెంకటేష్ కొండ కిషోర్ దోమశివ బొడ్డు శంకర్ నూకల హరి గారవంశీ ఉపాధ్యాయులు గురు రాజ్ యాదవ్ రవీందర్ రెడ్డి గోపాలకృష్ణ బిసి కురుమన్న విజేత రాములు చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికలకు రంగం సిద్ధం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

ములుగు: ప్రతినిధి (భారత్ రిపోర్టర్)ఇప్పటికే జీపీల ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల తొలుత జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు ఉంటాయని ప్రచారం ఎన్నికల సంఘం నిర్ణయంపై రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ

### ఎన్నికల సంఘం వైపు చూపు..

### ఏడాదిగా 'ప్రత్యేకమే'

గ్రామపంచాయతీ ఎన్నికలు 2019లో జరగగా, గత ఏడాది ఫిబ్రవరి 2వ తేదీన పాలకవర్గాల గడువు ముగిసింది. ఇక జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు అదే ఏడాది మే నెలలో నిర్వహిస్తే 2024 జూన్‌తో పాలకవర్గాల గడువు తీరింది. అప్పటి నుంచి గ్రామపంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన సాగుతోంది. కానీ ప్రత్యేకాధికారులు పట్టించుకోకపోవడంతో పాలన కుంటుపడడం, నిధుల కూడా అంతంత మాత్రంగానే వస్తుండడంతో అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదు.

### అదిగో.. ఇదిగో అంటూ..






ఎప్పటికప్పుడు గ్రామపంచాయతీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు త్వరలోనే జరుగుతాయంటూ హడావుడి చేయడం.. ఆపై మరుగున పడడం సాధారణమైంది. గత ఐదారు నెలలుగా నేడో, రేపో నోటిఫికేషన్ వస్తుందని ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు కూడా సంకేతాలిచ్చారు. మాజీ ప్రజాప్రతినిధులు నేతలతో సమావేశాలు నిర్వహించి దిశానిర్దేశం చేశారు. అధికార కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యాన నియోజకవర్గాల వారీగా సమావేశాలు సైతం పూర్తిచేశారు. అయితే కులగణన, బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వ నిర్ణయంతో ఎన్నికలు ఎప్పుడు నిర్వహించేది తేలక ఆశావహులు కూడా స్తబ్దతగా ఉండిపోయారు.

### కోర్టు తీర్పుతో మళ్లీ..

ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు తీర్పు ఇవ్వడంతో ఎన్నికల వాతావరణం వేడెక్కింది సెప్టెంబర్ 30కల్లా స్థానిక సంస్థల్లో పాలకవర్గాలు కొలువుదీరాలని తీర్పు వెలువడింది. జిల్లాలోని 571 గ్రామపంచాయతీల్లో 5,214 వార్డులు అంతేసంఖ్యలో పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి ప్రస్తుతం 3,146 బ్యాలెట్ బాక్సులు అందుబాటులో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. పోలింగ్ రెండు విడతల్లో నిర్వహించే అవకాశం ఉండడంతో 2,607 బాక్సులు సరిపోతాయి. మిగతావి రిజర్వ్‌గా భద్ర పరుస్తారు. ఇక జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి జిల్లాలో 1,572 పోలింగ్ కేంద్రాలను గుర్తించి, 3,150 బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేశారు. అలాగే, ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని ఎంపిక చేయాలని కలెక్టర్లను రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించడంతో 10,330 మంది అవసరమని ఇప్పటికే తేల్చారు.


### వచ్చే నెలలో ఎన్నికల సందడి!

స్థానిక సంస్థలకు ప్రభుత్వం నుంచి గ్రీన్‌సిగ్నల్ వచ్చింది. హైదరాబాద్‌లో శనివారం సమావేశమైన కేబినెట్ స్థానిక ఎన్నికలకు ఆమోదం తెలుపుతూ ఎన్నికల సంఘానికి లేఖ రాసింది. ఈనెల 28న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేయగా.. జిల్లా ఎన్నికల అధికారి, ఎంపీడీఓల ఆధ్వర్యాన పార్టీ నాయకులతో సమావేశాలు నిర్వహించారు.

వార్డుల విభజనపైనా అభ్యంతరాలు స్వీకరించారు. అభ్యంతరాల పరిశీలన, పరిష్కారం అనంతరం వచ్చేనెల 2న ఓటర్ల తుదిజాబితా విడుదల కానుంది. ఎన్నికల సంఘం ప్రస్తుతం జీపీల వారీగా ఓటర్ల జాబితా విడుదల చేయడంతో తొలుత పంచాయతీ ఎన్నికలే జరుగుతాయని భావించారు. కానీ మొదట జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించి ఆతర్వాతే పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తారని తెలుస్తోంది. మంత్రి మండలి లేఖ ఆధారంగా ఎన్నికల సంఘం ఏ ఎన్నికలకు ఎప్పుడు నోటిఫికేషన్ విడుదల చేస్తుందోనన్న ఉత్కంఠ రాజకీయ వర్గాల్లో నెలకొంది.

# ప్రజా పాలన అని గొప్పలు చెప్పుకుంటున్న పాలకులుగ్యాస్ సబ్సిడీ పైసలు ఎక్కడ..?

### భూక్య జంపన్న జిల్లా నాయకులు



ములుగు: ప్రతినిధి (భారత్ రిపోర్టర్)ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని బి ఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు భూక్య జంపన్న మండిపడ్డారు. ఆదివారం మీడియా సమావేశంలోమాట్లాడిన ఆయన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు.జంపన్న మాట్లాడుతూ %-% "ప్రజా పాలన అంటూ అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం, నేటి వరకు ఒక్క హామీని కూడా నిలబెట్టుకోలేదు. ముఖ్యంగా గ్యాస్ సబ్సిడీ విషయంలో ప్రజల్ని బహిరంగంగా మోసం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ నేతలు, నేడు ఆ మాటలను మరుగున పడేశారు. ప్రజలకు హామీ ఇచ్చిన సబ్సిడీ రూపాయి కూడా ఇప్పటివరకు ఖాతాల్లో జమ కాలేదు. దీంతో పేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి" అని అన్నారు."గ్యాస్ ధరలు భారీగా పెరిగి, గృహిణులు ఇబ్బందులు పడుతున్న తరుణంలో ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. పేదల జీవనోపాధి కష్టాల్లో కూరుకుపోయినా, అధికారంలో ఉన్నవారికి మాత్రం లగ్జరీలు, వాగ్దానాలతో మభ్యపెట్టడం మాత్రమే ముఖ్యమైంది. ఇదేనా ప్రజా పాలన..? ఇలాంటి మోసపూరిత పాలనను బి ఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. ప్రజల హక్కుల కోసం మా పోరాటం కొనసాగుతుంది" అని భూక్య జంపన్న హెచ్చరించారు.కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పేరుతో మోసపూరిత హామీలు ఇచ్చి, నేడు ఆచరణలో విఫలమవ్వడం వల్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ ప్రభుత్వం మీద విశ్వాసం కోల్పోయిన ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారు" అని అన్నారు.

# నిండు కుండలా మారిన కుంటలను సందర్శించి జలపూజలు చేసిన మాజీ మంత్రి స్వయంగా రైతులతో కలసి ట్రాక్టర్ నడిపిన నిరంజన్ రెడ్డి

### వర్షపు నీళ్లను ఒడిసిపట్టి జలరాశులను పెంపొందించి పోడుభూముల రైతులకు పట్టాలిచ్చిన ఘనత కే సి ఆర్ ది



వనపర్తి జిల్లా ప్రతినిధి (భారత్ రిపోర్టర్ ) వనపర్తి మండలం తిరుమలయ్య గుట్ట ఫారెస్ట్ నందు నిర్మించిన తిరుమలయ్య కుంటపెద్దగూడెం తండా ధీద్య కుంటలను మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఈ రోజు నాయకులు రైతులతో కలసి సందర్శించి నిండుకుండలా నీళ్లతో నిండిన జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారుఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ బి.ఆర్.ఎస్ హయాములో ప్రతి నీటిబొట్టును ఒడిసిపట్టి వృథా కాకుండా నీళ్లను ఎక్కడికక్కడ చెక్ డ్యాంలు కుంటలు నిర్మించి కాపాడిన ఘనత కె.సి.ఆర్ ది అని కొనియాడారుతన హయాములో తిరుమలయ్య గుట్ట అటవీ ప్రాంతములో ఉన్న చిన్న కుంటను మరియు పెద్దగూడెం తండా ధీద్య కుంటను ఆధునీకరించి చెరువులను తలపించే విధంగా పునర్నిర్మించామని అన్నారుఈ కుంటలవల్ల చాలా ఏండ్లుగా గిరిజన రైతులు తమ



సొంత పొలాలతో పాటు పోడు భూములను సాగు చేసుకొనే వారని ఆనాటి పరిస్థితులలో నీళ్లు లేక చాలా ఇబ్బంది పడేవారని ఈ కుంటల నిర్మాణంతో రైతులకు సాగునీరుతో పాటు ఆటవి జీవులకు త్రాగునీరు అవకాశం కలిగి పశు పక్షాధులకు ఈ ప్రాంతములో అభివృద్ధి చెందాయని అన్నారుగత ప్రభుత్వ హయాంలో పోడు భూములు సాగు చేసుకుంటున్న 32మంది రైతులకు పట్టాలు ఇచ్చామని ఇంకా గుర్తించబడ్డ 62మంది రైతులు ఇంకా మిగిలారని మా ప్రభుత్వం వచ్చిన వెంటనే వారికి కూడ పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారునిరంజన్ రెడ్డి వెంట గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్ కె.మాణిక్యం రవిప్రకాష్ రెడ్డి మాధవ్ రెడ్డి నరేష్ దేవర్ల.నరసింహ మహేశ్వర్ రెడ్డి ధర్మా నాయక్ ఎర్వ.సాయిప్రసాద్ సునీల్ వాల్మీకి చిట్యాల.రాము జోహేబ్ హుస్సేన్ కొండన్న తిరుమలయ్య కృష్ణా నాయక్ టేక్యా నాయక్ నారాయణ నాయక్ చత్రూ నాయక్ తదితరులు ఉన్నారు

# పోలవరం ప్రాజెక్టు ఎస్పీఎఫ్ పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో అన్నసమరాధన కార్యక్రమం...



పోలవరం ఆగస్టు 31 (భారత్ రిపోర్టర్)పోలవరం ప్రాజెక్టు చెక్ పోస్ట్ నందు ఎస్పీఎఫ్ పోలీసుల




ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా సుమారు 1000 మందికి అన్న సమరాధన చేసినట్లు ప్రాజెక్ట్ ఎస్పీఎఫ్ పోలీస్ సిబ్బంది తెలియజేశారు. భక్తులు ప్రజలు అన్న ప్రసాదలను పాల్గొని అన్న ప్రసాదాలను సేకరించారని వారు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పోలవరం ప్రాజెక్టు ఎస్పీఎఫ్ పోలీస్ సిబ్బంది, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు. అనంతరం వినాయకుడు లడ్డు పాటను నిర్వహించారు కాగా లడ్డు వేలం పాటలో ప్రాజెక్ట్ ఎస్పీఎఫ్ కానిస్టేబుల్ దేవేంద్రుడు 13,200 రూ, లకు దక్కించుకున్నారు.

# వైయస్ఆర్సీపీ పార్టీ జిల్లా యువజన విభాగం జనరల్ సెక్రటరీ గా... సుంకర కొండబాబు



పోలవరం ఆగస్టు 31 (భారత్ రిపోర్టర్) పోలవరం మండలం ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి తనయుడు సుంకర కొండబాబుకి వైఎస్ఆర్సిపి పార్టీ హై కమాండ్ ఆదేశాల మేరకు వైయస్సార్సీపి ఏలూరు జిల్లా యువజన విభాగం జనరల్ సెక్రటరీ గా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు ని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే ఇచ్చి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గణనాధునికి సతీ సమేతంగా పూజలు నిర్వహించిన జిల్లా ఎస్పీ

వనపర్తి జిల్లా ప్రజల జీవితాల్లో

కష్టాలు తొలగించి సుఖ శాంతులు ప్రసాదించాలని కోరుకున్నారు



వనపర్తి జిల్లా ప్రతినిధి భారత్ రిపోర్టర్ :అగస్టు 31ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని విద్యానగర్ కాలనీ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతిష్టించిన వినాయక మండపంలో ఆదివారం గణనాథుడి సహస్ర పుష్ప అర్చన పూజ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ సతీ సమేతంగా



పాల్గొని ఘనంగా పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు తీసుకున్నారుఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించు కోవాలని అందరు తాము మొదలు పెట్టిన పనులు ఎలాంటి విఘ్నాలు లేకుండా పూర్తి అయ్యేటట్లు చూడాలని కష్టాలను తొలగించి ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలను నింపాలని మహాగణపతిని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ముఖ్యంగా వనపర్తి జిల్లా పరిధిలోని ప్రజలలో ఉన్న సోదరభావం ఐక్యత ఎంతో సంతోషాన్ని కల్పిస్తుందని ప్రజలందరూ సోషల్ మీడియాలో వచ్చే వదంతులు పుకార్లపై అప్రమత్తంగా ఉండాలని అపోహలకు గురి కావద్దని ఏదైనా సమస్య తలెత్తుతుందని సమాచారం ఉన్నట్లయితే 100 డయాల్ చేసి స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ఇదేరీతిలో ఈరోజు నుండి నిమజ్జనం రోజు వరకు ప్రతి ఒక్కరు పోలీసు వారికి సహకరించాలని ఎటువంటి ఆటంకాలు లేకుండా నవరాత్రులు నిమజ్జన శోభయాత్ర నిర్వహించుకోవాలని కాలనీ వాసులకు జిల్లా ప్రజలకువిజ్ఞప్తి చేశారుఈ పూజ కార్యక్రమంలో ఎస్పీ సతీమణి తెలంగాణ రాష్ట్ర బాలల పరిరక్షణ సమితి సభ్యురాలు శ్రీమతి బండి అపర్ణ వినాయక మండప నిర్వాహకులు కాలనీవాసులు ఎస్పీ సీసీ మధు సూర రవీందర్ పురుషోత్తంశెట్టి నరేంద్రచారి భాస్కర్ నాయక్ గట్టయ్య వెంకటరెడ్డి నరసింహారెడ్డి రవి కుమార్ రెడ్డి వెంకట్ స్వామి రామకృష్ణ కాలనీ మహిళలు అశ్విని ప్రసన్న మంజుల పల్లవి నేహా మానస లలిత సరస్వతి భారతి సూర్యకళ సరిత తదితరులు పాల్గొన్నారు

## ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాన్ కి బాత్
## 125 వ భాగంలో "వోకల్ ఫర్ లోకల్ " మన మంత్రం



చిన్నంబావి మండలం భారత్ రిపోర్టర్ :దేశవ్యాప్తంగా గణేశ ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకున్నాము. రానున్న రోజులలో మరిన్ని పండుగలు సమీపిస్తున్న సందర్భంలో మనమంతా స్వదేశీ ఉత్పత్తులను ఎంచుకొని, భారతీయ కళాకారులు, కార్మికులను ప్రోత్సహిస్తూ 'మేడ్ ఇన్ ఇండియా' వస్తువులు కొనుగోలు చేయడం ద్వారా మన దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేద్దాం అని దేశ ప్రజలకి ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.



**సెప్టెంబర్‌లో హైదరాబాద్ విమోచన దినం జరుపుకోబోతున్నాం.**

ఆపరేషన్ పోలోలో పాల్గొన్న వారందరి ధైర్యాన్ని మనం గుర్తుచేసుకునే నెల ఇది. 1947 ఆగస్టులో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినా హైదరాబాద్‌లో నిజాం, రజాకార్ల దురాగతాలు జరిగేవి. త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేసినందుకు,వందేమాతరం చెప్పినందుకు కూడా ప్రజల్ని చంపారు. మహిళలపై, పేదలపై దారుణాలు జరిగాయి.ఆ సమయంలో బాబా సాహెబ్ అంబేద్కర్ హైదరాబాద్ సమస్యపై ప్రభుత్వాన్ని హెచ్చరించారు. చివరికి సర్దార్ పటేల్ ఈ విషయాన్ని తన చేతుల్లోకి తీసుకుని ఆపరేషన్ పోలోకు ప్రభుత్వాన్ని ఒప్పించాడు. మన దళాలు హైదరాబాద్‌ను నిజాం నియంతృత్వం నుండి విముక్తి చేసి భారతదేశంలో భాగం చేశాయి. దేశం మొత్తం ఈ విజయాన్ని జరుపుకుందని తెలియజేయడం జరిగింది.మన్ కీ బాత్ 125వ ఎపిసోడ్ చిన్నంబావి మండలంలో వెలటూర్ సొంత గ్రామం లో 191,192 బూత్ లో వీక్షించిన బిజెపి రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య వారితో పాటు వీక్షించిన బీజేపీ మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య ఎస్ సి మోర్చా మండల అధ్యక్షుడు కత్తి జానీ, ఉపాధ్యక్షులు గణేష్ రెడ్డి, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు ఎల్లారెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం
## అహర్నిషలు కృషి చేసినమాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

చిన్నంబావి మండల కేంద్రంలో

మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి 47 వ జన్మదిన వేడుకలు





చిన్నంబావి మండలం భారత్ రిపోర్టర్: చిన్నంబావి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం కొల్లాపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి 47 వ జన్మదినం సందర్భంగా చిన్నంబావి మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉమ్మడి మండలాల, సీనియర్ నాయకులు పెద్ద మారూర్ గ్రామ మాజీ సర్పంచ్ గోవిందు శ్రీధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ, ఎంపీటీసీ మాజీ తగరం లక్ష్మి, మాజీ మండల అధ్యక్షుడు గజ్జే ఈదన్న యాదవ్, మాజీ సర్పంచ్ జయ గౌడ్, బెక్కెం రాజారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ఆనంద్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ తగరం కురుమయ్య, ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు గోవిందు శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ... ఎమ్మెల్యేగా బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం అహర్నిషలు కృషి చేశారని కొనియాడారు. రాబోయ్యే రోజుల్లో స్థానిక ఎన్నికల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, వివిధ గ్రామాలలో కొల్లాపూర్ గడ్డ పై గులాబీ జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ తగరం లక్ష్మి కురుమయ్య, మాజీ ఉప సర్పంచ్ ఆనంద్ యాదవ్, అమ్మాయి పల్లి మాజీ సర్పంచ్ జయ గౌడు, మాజీ మండల అధ్యక్షులు గజ్జె ఈదన్న యాదవ్, చిన్న మారు మాజీ సర్పంచ్ మద్దిలేటి, అయ్యావారిపల్లి మద్దిలేటి, చంద్రయ్య, స్వామి, చెల్లెపాడు జెవికె నాయుడు, బాబు, బిచ్చన్న, మాజీ ఉప సర్పంచ్ బీసన్న, కార్తీక్ రెడ్డి, అమ్మాయి పల్లి గ్రామ అధ్యక్షుడు మోహన్ రెడ్డి, వడ్డేమాన్ రామకృష్ణ, సీనియర్ నాయకులు కొప్పునూరు వెంకటేష్, పెద్ద దగడ గంగేశ్వర్ గౌడ్, చిన్నమారు మాజీ ఉపసర్పంచ్ బాలపీరు, అమ్మాయి పల్లి శివారెడ్డి, ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు యువకులతో కలిసి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినట్లు పేర్కొన్నారు

# ఐక్యతతోనే సమాజ అభివృద్ధి సాధ్యం
## గణేష్ ఉత్సవాలలో ముస్లిం సోదరుల అన్నదానం

అభినందించిన టిడిపి సీనియర్ నాయకుడు డి శివశంకర్



హిందూపురం, (భారత్ రిపోర్టర్)శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురంలోని నింకంపల్లిలో మతాల మధ్య సౌహార్దతకు నిలువెత్తు నిదర్శనంగా హిందూ ముస్లింల సోదరభావం మరింత బలపడింది. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణం లోని ముస్లిం సోదరులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషం. సాంప్రదాయంగా గణపతి ఉత్సవాలు హిందూ సమాజం ఆధ్వర్యంలో జరిగే వేడుకలు అయినప్పటికీ, పట్టణంలోని ముస్లిం యువకులు, పెద్దలు అన్నదానం చేసి సామాజిక సౌహార్దానికి నూతన దారితీశారు. మతాల మధ్య విభేదాలు, భేదాభిప్రాయాలు ప్రస్తుత కాలంలో పెరుగుతున్న తరుణంలో నింకంపల్లి ముస్లిం సోదరుల ఈ ముందడుగు అందరికీ ప్రేరణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో టిడిపి లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు, వాల్మీకి జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డి. శివశంకర్ ప్రత్యేక ఆహ్వానితుడిగా పాల్గొని ముస్లిం సోదరుల సాంఘిక చైతన్యాన్ని అభినందించారు. ఆయన మాట్లాడుతూ మతం అనేది మనిషిని విభజించేది కాదని, అన్నదానమే అన్నిటికంటే గొప్పదని, మత సామరస్యంతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. గణేష్ పండుగ సందర్భంలో ముస్లిం సోదరులు చేసిన ఈ ఉదారత హిందూ ముస్లిం ఐక్యతకు సజీవ సాక్ష్యమని ఆయన ప్రశంసించారు. గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరై అన్నదానం స్వీకరించారు. అన్నదానంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ మతాన్ని పక్కనపెట్టి పరస్పర సహకారం, ప్రేమాభిమానాలతో కలిసిమెలిసి ఉన్నతమైన విలువలను ప్రదర్శించాలి అనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు. నింకంపల్లిలో జరిగిన ఈ విశేషమైన ఘట్టం పట్టనానికే కాకుండా జిల్లాకే గర్వకారణమై, సామాజిక సౌహార్దానికి ప్రామాణికమైన ఉదాహరణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ డైమండ్ బాబా, హిందూపురం పట్టణ టూ టౌన్ సిఐ కరీం భాష, నాయకులు ఫాజిల్, జబీబుల్లా, శ్రీనివాసులు, మూర్తి, లోకేష్, కదిరిష్, సాయి నంది, రవి, నాగరాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భూదేవిపేటలో శాశ్వత గణపతి మండపం



వెలేరుపాడు : ( భారత్ రిపోర్టర్): వెలేరుపాడు మండలం లో ఉన్నభూదేవిపేట గ్రామములో శాశ్వత గణపతి మండపం అందించిన దాసరి. వెంకటకష్ణ.వినాయక చవితి సందర్భంగా నవరాత్రి మహోత్సవ కార్యక్రమాలను మండపం ఏర్పాటు చేయడం అందులో పూజలు నిర్వహించటం అనేక ఏళ్లుగా సాగుతున్న విషయం విధితమే. అదేవిధంగా భూదేవిపేట గ్రామంలో నిర్వహించే గణపతి నవరాత్రులుకు ఇనప కడ్డీలతో కూడిన శాశ్వత మండపాన్ని డీవికే విద్యాసంస్థల చైర్మన్ దాసరి.వెంకటకృష్ణ, భార్య యశోధరదేవి ఆదివారం ఆలయ కమిటీకి అందించారు. స్థానికుడైన వెంకటకృష్ణ వారి దంపతులు భూదేవిపేటలో పూజారి నందీశ్వర శర్మ ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మండపాన్ని బహుకరించారు. ప్రతి ఏడాది మండపం ఏర్పాటుకు కట్టెలు ఇతర వస్తువులతో అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆ సమస్యను తొలగిస్తూ శాశ్వత మండపాన్ని అందించడంపై సంతోషాన్ని వ్యక్తం చేస్తూ వారి దంపతులకు ఆలయ కమిటీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో డీవీకే విద్యాసంస్థల ఆధ్వర్యంలో అనేకచోట్ల కాలేజీలు నిర్వహించడంతో పాటు స్థానికంగా సిద్ధార్థ కాలేజ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## మంత్రాలయంలో సెప్టెంబర్ 2 రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి.కే. పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను జయప్రదం చేయండి.

మంత్రాలయం జనసేన పార్టీ ఇన్చార్జి వాల్మీకి బి లక్ష్మన్న.అన్నారు



కౌతాళం మండల భారత్ రిపోర్టర్ ఆగష్టు 31. కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజకవర్గం మంత్రాలయం టౌన్ లో తన స్వగృహం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రాలయం జనసేన పార్టీ ఇంచార్జ్ వాల్మీకి బి లక్ష్మన్న మాట్లాడుతూ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్ బర్తడే సెలబ్రేషన్స్ ను మంత్రాలయంలో ఘనంగా జరుపుకోవాలని జనసేన నాయకులకు, వీర మహిళలుకు జనసేన కార్యకర్తలకు, ప్రజలకు, మంత్రాలయం జనసేన పార్టీ ఇంచార్జ్ వాల్మీకి బి లక్ష్మన్న పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 2 మంగళవారం ఉదయం 10 గంటలకు ఆర్యవైశ్య కళ్యాణమండపం నందు ( మాధవరం రోడ్డు) ఉప ముఖ్యమంత్రి కే పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకొని బర్తడే సెలబ్రేషన్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని జనసేన పార్టీ ఇంచార్జ్ వాల్మీకి బీ లక్ష్మణ పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాలు కౌతాళం, పెద్దకడబూర్,కోసిగి,మంత్రాలయం మండలాలలోని జనసేన నాయకులు, వీర మహిళలు, జనసేన కార్యకర్తలు, ప్రజలు అందరూ హాజరై పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను జయప్రదం చేయాలని కోరుచున్నాము. కార్యక్రమాలు వివరాలు ఆర్యవైశ్య కళ్యాణమండపంలో బర్తడే కేక్ కట్ చేయడం, రక్తదాన శిబిరాలను నిర్వహించడం, సభను ఏర్పాటు చేసి, సభ అయిన తర్వాత అన్నదాన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది. కావున ప్రతి ఒక్కరు తప్పకుండా హాజరుకావాలని కోరుచున్నాము. మంత్రాలయం నియోజకవర్గం లోని నాలుగు మండలాల జనసేన నాయకులు, కార్యకర్తలు అందరూ తప్పకుండా పాల్గొనాలని పేరుపేరునా ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేస్తున్నాను

## అసైన్డ్ భూములపై అసెంబ్లీలో బిల్లు పెట్టాలని అంబేద్కర్ విగ్రహం వద్దనిరసన తెలిపిన అసైన్ భూముల సాధన రాష్ట్ర నాయకులు.




ములుగు: ప్రతినిధి (భారత్ రిపోర్టర్)అసైన్డ్ భూములకు పట్టాలు ఇవ్వాలని అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఆదివారం ములుగు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అసైన్డ్ భూమి సమితి వ్యవస్థాపక అధ్యక్షులు అడ్వకేట్ కలకోటి మహేందర్. ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్లు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ దశబ్దల కాలంగా అసైన్డ్ భూములకు పట్టాలు ఇవ్వలేదని రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అసైన్డ్ భూములకు పట్టాలిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి హామీని తుంగలో తొక్కి ప్రజలను మోసం చేస్తున్నారనికాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇంతవరకు అసైన్డ్ భూముల విషయంపై ఏ ఎమ్మెల్యే అసెంబ్లీలో మాట్లాడలేదని అంటూ ఇకనైనా అసెంబ్లీలో చర్చ చేయాలని కోరారు.

# ప్రజలలో జాతీయ స్ఫూర్తి ఐక్యత కోసం వినాయక చవితి పలు గణనాధుల మండపాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి

అన్నదానం సాంస్కృతిక

కార్యక్రమాలలో పాల్గొని భక్తులను ఉత్సాహపరిచిన మాజీ మంత్రి



వనపర్తి జిల్లా ప్రతినిధి భారత్ రిపోర్టర్ అగస్టు 31 ఆదివారంశనివారం రాత్రి పట్టణంలోని పలు వినాయక మండపాలను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు



న్యూ టౌన్ కాలనీ జంగిడిపురం నందిహిల్స్ కె.డి.ఆర్ రామాలయం పాతకోట తదితర నిర్వాహకులు భక్తులు సాదరంగా ఆహ్వానించి నిరంజన్ రెడ్డి గారిని ఘనంగా సత్కరించారుఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమ సమయములో ప్రజలలో జాతీయస్ఫూర్తి ఐక్యత పెంపొందించాలి అనే సంకల్పంతో బాలగంగాధర్ తిలక్ వినాయక చవితి ప్రారంభించి అన్ని వర్గాల ప్రజల భాగస్వామ్యంతో ఐక్యత పెంపొందించి భక్తిప్రబత్తులు పెంచారని అన్నారు అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ నేటి యువత ప్రజలు వినాయక చవితి భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారని అన్నారువిజయ గణపతి విఘ్నాలు తొలగించి విజయాలు కలిగించాలని తెలంగాణ ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారునిమజ్జనం కూడా ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సూచించారుభక్తులు నిర్వహించిన అన్న ప్రసాద వితరణ సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని భక్తులను ఉత్సాహపరిచారునిరంజన్ రెడ్డి వెంట వాకిటి.శ్రీధర్ పలుస.రమేష్ గౌడ్ నందిమల్ల అశోక్ గంధం.పరంజ్యోతిమాజీ కౌన్సిలర్స్ ఉంగ్లం తిరుమల్ ప్రేమ్ నాథ్ రెడ్డి షేక్ జహంగీర్ ఇమ్రాన్ సునీల్ వాల్మీకి బొజ్జిరెడ్డి సాయి ప్రసాద్ మునికుమార్ బొడ్డుపల్లి.సతీష్ శిరువాటి శంకర్ తదితరులు ఉన్నారు

## మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



ఏలూరు జిల్లా ప్రతినిధి :( భారత్ రిపోర్టర్ ): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, చింతలపూడి నియోజకవర్గం, జంగారెడ్డిగూడెం మండలం, అటవీ శాఖ అధికారి సుంకర. నాగ వాసు నాయుడు రజిత పథకాన్ని సాధించాడు. జర్నీలో జరిగిన ప్రపంచ ట్రాన్స్ ప్లాంట్ ఆటలో ఐదు కిలోమీటర్ల రన్నింగ్ లో గెలుపొందడం జరిగింది. ఈ సందర్భంగా డైనమిక్ శాసనసభ్యులు సొంగ. రోషన్ కుమార్ ఆయననుఅభినందించి సన్మానం చేయడం జరిగింది. అదేవిధంగా భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## మాజీ మంత్రి కి కృతజ్ఞతలు తెలిపిన షేక్ మొహమ్మద్ బషీర్ అహ్మద్



ఎన్టీఆర్ జిల్లా:( భారత్ రిపోర్టర్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, జిల్లా కేంద్రమైన విజయవాడ స్థానిక బ్రాహ్మణ వీధిలో ఉన్న పశ్చిమ వైసిపి కార్యాలయం నందు ఇటీవల నూతనంగా రాష్ట్ర మైనార్టీ విభాగం సహాయ కార్యదర్శిగా షేక్ మహమ్మద్ బషీర్ అహ్మద్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పశ్చిమ వైసిపి ఇన్చార్జ్ వి శ్రీనివాసరావుని కలిసి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ అభివృద్ధి కృషి చేయాలని తెలిపారు. అనంతరం ముస్లిం మత పెద్దల నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు.

## వినాయకుని విగ్రహం వద్ద ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే



ఎన్టీఆర్ జిల్లా:( భారత్ రిపోర్టర్ ): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, తిరువూరు నియోజకవర్గం, విస్సన్నపేట పట్టణం ఆర్యవైశ్య కళ్యాణ మండపము నందు వినాయక విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేసి అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్న ప్రసాదం వడ్డించిన శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు. అనంతరం బాణావతి తండా కొర్ర తండా పెద్దతండలో పర్యటిస్తూ అక్కడ ఉన్న వినాయకుని విగ్రహాల వద్ద కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

Postal Licenced No: HDP/010/2024-2026
భారత్ రిపోర్టర్ తెలుగు దినపత్రిక
RNI.APTEL/2023/88573
BHARATH REPORTER


# బదినెహాల్ గ్రామంలో ఘనంగా వినాయక నిమజ్జనం వేడుకలు

వినాయకునికి ప్రత్యేక పూజలు చేసి,అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి శోభాయాత్రను ప్రారంభించిన గణేష్ ఉత్సవ కేంద్ర కమిటీ అధ్యక్షులు అల్లూరి వెంకటపతి రాజు మరియు కమిటీ సభ్యులు



కౌతాళం మండల భారత్ రిపోర్టర్ ఆగష్టు 31.:కౌతాళం మండలం బదినేహాళు గ్రామంలో జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ విగ్నేశ్వరుని అనుగ్రహంతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, విఘ్నాలు తొలిగిపోయి రాబోయే రోజుల్లో ప్రకృతి వైపరీత్యాలు లేకుండా రైతులు, ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని విఘ్నేశ్వరుని కోరుకుని అనంతరం గణేష్ ఉత్సవ కేద్ర కమిటీ సభ్యులు, జై భీమ్ యూత్ మరియు గ్రామ ప్రజలతో కలిసి అన్నదాన కార్యక్రమం నిర్వహించి అనంతరం గణేష్ శోభాయాత్రను ప్రారంభించిన కౌతాళం మండలం గణేష్ ఉత్సవ కేంద్ర కమిటీ అధ్యక్షులు, సింగిల్ విండో చైర్మన్ అల్లూరి వెంకటపతి రాజు గణేష్ ఉత్సవ కేంద్ర కమిటీ సభ్యులు మారుతి మోహన్ డాక్టర్ రాజానంద్ మహేష్ ,గొట్టయ్య ,పరమేష్ ,నరసప్ప తదితరులు వారిని శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించిన నిర్వాహకులు చిన్న,రమేష్ జై భీమ్ యూత్ వినాయక మిత్రమండలి సభ్యులు మరియు గ్రామ ప్రజలుమరియు తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా వినాయకుని పూజా కార్యక్రమం నిర్వహించిన సాయి దుర్గ అపార్ట్మెంట్ వాసులు

వినాయకుని లడ్డును13100

రూపాయలకు వేలంపాటలో పాడుకున్న సురభి సురేందర్రావు



శేరిలింగంపల్లి (భారత్ రిపోర్టర్) ఆగస్టు 31మదినగూడ లోని రామకృష్ణ నగర్ కాలనీ సాయి దుర్గ అపార్ట్మెంట్లో అంగరంగ వైభవంగా వినాయకుని పూజా కార్యక్రమం నిర్వహించిన సాయి దుర్గ అపార్ట్మెంట్ వాసులు. సాయి దుర్గ అపార్ట్మెంట్ ప్రెసిడెంట్ సురభి సురేందర్ రావు మాట్లాడుతూ, మా సాయి దుర్గ అపార్ట్మెంట్లో వినాయకుని పూజలు అంగారంగా వైభవంగా జరిగాయి అలాగే విగ్నేశ్వరుని కృప విగ్నేశ్వరుని ఆశీస్సులు మనందరిపైన ఉండాలని మనసారా కోరుకుంటూ స్వామివారి తీర్థ ప్రసాదాలు కండ్లకు అద్దుకొని తీసుకున్నాము అలాగే అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, అన్నదాన కార్యక్రమంలో భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో పాల్గొనడం జరిగింది, అన్ని దానాలో అన్నదానం చాలా గొప్పదని ఆహారాన్ని మనము ఎప్పుడు కూడా వృధా చేయకూడదు అన్నం పరబ్రహ్మ స్వరూపమని మనం ఎన్ని కోట్లు సంపాదించిన తినేది పిరికాడు అన్నము కాబట్టి ఆహారాన్ని ఎప్పుడు కూడా వృధా చేయకూడదని అన్నదానం చేయడం గొప్ప కాదు ఆ అన్నాన్ని స్వీకరించిన వాళ్ళు గొప్ప వాళ్ళు కాబట్టి వాళ్లకు శిరసా వంచి పాదాభివందనం చేస్తున్నాను, వినాయకుని కృప మన అందరిపై ఎల్లప్పుడు ఉండాలని మనసారా కోరుకుంటున్నాను అలాగే వినాయకుని లడ్డు ఐదు రోజులు పూజలు నిర్వహించిన లడ్డును వేలం పాటలో నేను 13100 రూపాయల కు పాట పాడుకోవడం నా యొక్క అదృష్టం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి దుర్గ అపార్ట్మెంట్ ప్రెసిడెంట్ సురభి సురేంద్రరావు, భారత్ తెలుగు దినపత్రిక రిపోర్టర్ సురభి వెంకటేశ్వరరావు, బాలు, రవీందర్, రాఘవేందర్, కొట్ర శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి జ్ఞానేశ్వర్ రావు, సురభి రాఘవేంద్రరావు , మనోజ్ కుమార్ రావ్, సురేష్ జాహ్నవి, జోసెఫ్, తదితరులు పాల్గొన్నారు



# కౌతాళం లో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ నీటి సమస్యమరియు పలు ఉచిత సదుపాయాలు సమస్య.



కౌతాళం మండల భారత్ రిపోర్టర్ కౌతాళం లో ఇండియన్ అయిల్ బాంక్. వాటర్ సమస్య పలు ఉచిత వసతులు సమస్య.ప్రస్తుత కాలంలో మన వాహనాల్లో డీజిల్, పెట్రోల్ పోయించేందుకు పెట్రోల్ బంకులకు వెళ్తుంటాం. కొందరు సుదూరప్రాంతాల నుంచి సైతం ఇక్కడికి వస్తుంటారు. అయితే అక్కడ మనకు పలు వసతులు కల్పించాల్సిన బాధ్యత నిర్వాహకులపై ఉంది. కేంద్ర పెట్రోలియం మంత్రిత్వశాఖ నిబంధనల ప్రకారం ఫిలింగ్ స్టేషన్లలో వినియోగదారులకు ఉచితంగా వివిధ సౌకర్యాలు కల్పించాలి. కానీ కౌతాళం మండలం కేంద్రం లోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ లో వర్షపు నీళ్లు చేరి కల్తీ జరగడం అవుతుంది అని ఇక్కడి ప్రజలు వాపోయారు తక్షణమే మంచి నీటి వసతి మరియు మరుగుదొడ్ల సమస్యలను నీవరించాలని ఇక్కడున్న ప్రజలు వేడుకుంటున్నారు వారు మాట్లాడుతూ నిర్వాహకులు వీటిపై ఎటువంటి చర్యలు చేపట్టక పోవడం చాలా సిగ్గుచేటని అన్నారు మేనేజర్ మరియు సిబ్బందులకు చెప్పిన వారు స్పందించిక పోవడం మరియు వీటిపై ఎటువంటి అవగాహనా తెలపకుండా సమస్యలు అడిగిన వినయోగదారులతో గొడవకు దిగుతున్నారని సదరు వినయోగదారులు వాపోయారు అలాగే తగిన సౌకర్యాలు కల్పించాలని లేని యెడల సదరు బంక్ సంబంధిత అధికారులకు పిర్యాధులు చేపడతామని అన్నారు

# తాటిపల్లిలో భక్తి వాతావరణంలో గణేష్ నిమజ్జనం ఊరేగింపులతో సందడిగా మారిన గ్రామ వీధులు



జహీరాబాద్ టౌన్ న్యాల్కల్ మండల ఆగస్టు 31 ( భారత రిపోర్టర్)న్యాల్కల్ మండలంలోని తాటిపల్లి గ్రామంలో గణేష్ యువసేన ఆధ్వర్యంలో గణేశ్ నిమజ్జనోత్సవం భక్తి, శ్రద్ధల మధ్య అత్యంత వైభవంగా జరిగింది. అనంతరం అన్నదాన ప్రసాద వితరణ నిర్వహించబడింది. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తితో వినాయకుడికి సేవలు సమర్పించారు.ఉత్సవ శోభను పెంచుతూ, ఊరేగింపు సందర్భంగా డప్పుల ధ్వని, నృత్యబృందాల ప్రదర్శనలు, సంగీత బృందాల స్వరాలతో గ్రామ వీధులు ఉత్సాహంతో మృదంగనాదాల మాదిరిగా మారిపోయాయి. పుష్పాల వర్షం, ధ్వజాల అలంకరణలతో వినాయకుడిని శోభాయాత్రగా నిమజ్జనానికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ…ఈ ఉత్సవం కేవలం పండుగ మాత్రమే కాదు, గ్రామ ఐక్యతకు నిదర్శనం. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా కులమతాలకు అతీతంగా గ్రామస్థులంతా భక్తి శ్రద్ధలతో పాల్గొనడం హర్షించదగినది అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామస్తులు కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండప నిర్వహకులు భద్రత పరమైన సూచనలు పాటించాలి: మక్తల్ ఎస్ ఐ భాగ్యలక్ష్మి రెడ్డి



మక్తల్ నియోజకవర్గం ప్రతినిధి ( భారత రిపోర్టర్)మక్తల్ మండల కేంద్రంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రజల భద్రత దృష్ట్యా పోలీసులు విగ్రహాల వద్ద పాయింట్ బుక్స్ ను తనిఖీ చేశారు. మండప నిర్వాహకులు ఏర్పాటు చేసిన భద్రతా చర్యలు, లైటింగ్, అగ్నిమాపక పరికరాలు, క్రమబద్ధమైన క్యూలైన్ సౌకర్యాలు పరిశీలించారు.ఈ సందర్భంగా మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి మాట్లాడుతూ… గణేష్ మండప నిర్వాహకులు మంటపం వద్ద తప్పనిసరిగా ఉండాలని, పాయింట్ బుక్‌లో ప్రతి రోజు విధులు నిర్వహించే సిబ్బంది వివరాలు నమోదు చేయాలని, పోలీసులు తనిఖీ కి వచ్చినప్పుడు సహకరించాలని, ఫైర్ సేఫ్టీ



ప్రికాషన్స్ తీసుకోవాలని, కరెంట్ వైర్ల తో జాగ్రత్తగా ఉండాలని, భక్తులు దర్శనానికి వచ్చే సమయంలో వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, డీజేలు వాడరాదని, రాత్రి 10 తర్వాత సౌండ్ బాక్స్ లు బంద్ చేయాలని, గణేష్ ఉత్సవాలను, శాంతియుతంగా నిర్వహించుకోవాలని, అత్యవసర సమయంలో డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని ఎస్ఐ తెలిపారు.

# మరిచిన బ్యాగ్ ను అప్పగించిన ఎస్ ఐ




జహీరాబాద్ టౌన్/ కోహిర్ మండల్ ఆగస్టు 31 (భారత రిపోర్టర్)కోహీర్ వద్ద బస్సు దిగిన నిర్మల అనే మహిళ విలువైన బ్యాగ్‌ను మర్చిపోయి కోహీర్ పోలీసులను ఆశ్రయించారు. వెంటనే స్పందించిన ఎస్ఐ నరేష్, జహీరాబాద్ డిపో అధికారులతో సంప్రదించి డ్రైవర్ అంబరీష్, కండక్టర్ రాచన్నను అప్రమత్తం చేశారు. సిబ్బంది బ్యాగ్‌ను గుర్తించి పోలీస్ స్టేషన్‌కి తీసుకువచ్చారు. రూ. 50,000 నగదు, 12.5 గ్రాముల బంగారు ఆభరణాలతో ఉన్న బ్యాగ్‌ను పోలీసుల సమక్షంలో తిరిగి అందించగా, మహిళా ప్రయాణికురాలు ఎస్ఐ నరేష్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చారిత్రాత్మక అవసరం ..

స్థానిక సంస్థల్లోనే కాదు.. చట్టసభల్లోనూ రిజర్వేషన్ రావాల్సిందే …

రిజర్వేషన్ వస్తే ఎవరు గెలిచినా అది బీసీ బిడ్డనే అవుతుంది …

అసెంబ్లీలో భావోద్వేగంతో బీసీ బిల్లుకు మద్దతు పలకాలని కోరిన మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ..



మక్తల్ భారత్ రిపోర్టర్ నియోజకవర్గ ప్రతినిధి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చారిత్రక అవసరమని, కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బీసీ రిజర్వేషన్ బిల్లుకు పార్టీల కతీతంగా మద్దతు పలకాలని తెలంగాణ రాష్ట్ర పాడి పశు సంవర్ధక డెయిరీ క్రీడాయువజన మరియు మత్స్య శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి వేడుకున్నారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా భావోద్వేగంతో ప్రసంగిస్తూ.. బీసీ రిజర్వేషన్ ఆవశ్యకతను వివరించారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేవలం స్థానిక సంస్థలకే పరిమితం కారాదని… రాబోయే రోజుల్లో చట్టసభల్లో సైతం రిజర్వేషన్ రావాలని.. అప్పుడే బీసీ బిడ్డలు చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించి వారు అన్ని రంగాల్లో అభివృద్ధిచెందేందుకుదోహదపడుతుందని అన్నారు. 42 శాతం రిజర్వేషన్ వస్తే అప్పుడు ఎవరు గెలిచినా బీసీ బిడ్డనే గెలిచినట్లు అవుతుందనిఅన్నారు.పార్టీలకతీతంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన బిసి రిజర్వేషన్ బిల్లుకు మద్దతు పలకాలని కోరారు. గతంలో కాంగ్రెస్ హయాంలోనే పివి నరసింహారావు ప్రధానిగా ఉన్న సమయంలో తమిళనాడు రాష్ట్రంలో 69 శాతానికి రిజర్వేషన్లను పెంచుతూ రాజ్యాంగ సవరణ చేసి, తొమ్మిదో షెడ్యూల్లో చేర్చిన సంగతి గుర్తు చేశారు. ఇప్పుడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉందని ఇక్కడున్న అందరూ బిజెపి ప్రభుత్వం పై ఒత్తిడి చేసి ఆ దిశగా కృషి చేయాలని సూచించారు. కౌన్సిలర్ గా తన రాజకీయ ప్రస్థానం ప్రారంభించానని, సర్పంచ్ గా, తన భార్య ఎంపీటీసీగా, ఆ తర్వాత జెడ్పిటిసిగా, జడ్పీ ఫ్లోర్ లీడర్ గా బాధ్యతలు చేపట్టానని, తన తమ్ముడు ఉపసర్పంచ్ గా, తమ్ముడి భార్య తాజాగా మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గా పనిచేసిందని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు.చట్టసభల్లో బీసీ బిడ్డ అడుగు పెట్టాలంటే మరో జన్మ ఎత్తాల్సి వస్తుందని, అలాంటి కష్టం బిసి బిడ్డలకు రానీయకుండా రాబోయే రోజుల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన తో చట్టసభల్లో బీసీలు ప్రాతినిధ్యం వహించేలా ఒక కొత్త ప్లాట్ ఫారం ఏర్పాటుకు నాంది పలుకుదామని పిలుపునిచ్చారు. బీసీ రిజర్వేషన్ బిల్లుకు నాయకులు అందరూ సహకరించాలని చేతులు జోడించి వేడుకున్నారు.

# మక్తల్ లో నూతన ఎస్ సి హాస్టల్ భవనాన్ని నిర్మించాలి బహుజన సమాజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీ కమిటీ డిమాండ్




మక్తల్ భారత్ రిపోర్టర్ నియోజకవర్గం ప్రతినిధిఆదివారం ఉదయం 11 గంటల ప్రాంతంలో మక్తల్ పట్టణ ప్రాంతంలో ఎస్సీ హాస్టల్ను బహుజన సమాజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీ కమిటీ నాయకులుసందర్శించడం జరిగింది ఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీఅధ్యక్షులు కె వి నరసింహ హాస్టల్లో విద్యార్థులను స్థితిగతులను అడిగి తెలుసుకోవడం జరిగింది ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పిల్లలకు సరైన ఆహారం మెనూ ప్రకారం అందించాలి అని అయన డిమాండ్ చేశారు అలాగే స్థితిల వ్యవస్థలో ఉన్న పాత భవనాన్ని సందర్శించడం జరిగింది ఈ భవనం పూర్తిగా స్థితిలవ్యవస్థలో ఉన్న భవనాన్ని తొలగించి యధా స్థానంలో నూతన భవనాన్నినిర్మించాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పరుశురాం మక్తల్ పట్టణం అధ్యక్షులు జి లక్ష్మన్ మక్తల్ మండలం అధ్యక్షులు జె భీమేష్ మారుతీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# మల్లాం తాగేటమ్మ గుడి దగ్గర ఆర్ అండ్ బి గుంటను పరిశీలించిన ఎంపీడీవో మనోహర్ గౌడ్ ఆర్ అండ్ బి అధికారులకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సూచించిన ఎంపీడీవో





చిట్టమూరు ఆగస్టు 31 భారత్ రిపోర్టర్ మహేష్చిట్టమూరు మండలం కొత్తగుంట నుండి మల్లాం వెళ్లే రహదారిలో తాగేటమ్మా గుడి దగ్గర మల్లాం చుట్టూ ప్రాంతాలకు వెళ్లే పైప్ లైన్ లికేజీ వేసి పుడ్చ కుండా వదిలేయడం తో వినాయక నిమజ్జన ఉత్సవాల్లలో వెళ్తు బైక్ లో పడి మరణించిన సంఘటన పేపర్ లో రావడం తో దానిని చూసి స్పందించిన చిట్టమూరు ఎంపీడీవో మనోహర్ గౌడ్ ఆదివారం సెలవు దినం కూడా చూడకుండా వెంటనే ఆ ప్రదేశానికి వెళ్లి గుంట ను పరిశీలించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ కి తెలియజేసారు.

# కారును ఢీకొన్న లారీ ఇద్దరు మృతి ముంగి ఆశ్రమానికి వెళ్తుండగా దారుణ రోడ్డు ప్రమాదం





జహీరాబాద్, ఆగస్ట్ 31: (భారత రిపోర్టర్) దేవస్థాన దర్శనానికి వెళు_న్న ఓ కుటుంబం ఘోర రోడ్డు ప్రమాదానికి గురై ఇద్దరు ప్రాణాలు కోల్పోగా, మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదం జహీరాబాద్ సమీపంలోని రైల్వే గేట్ దాటిన తర్వతే చోటుచేసుకుంది.పస్తాపూర్ ఆనంద్‌నగర్‌కు చెందిన దండు వెంకటేశం (45), అతని కుటుంబ సభ్యులు కారులో న్యాల్కల్ మండలంలోని ముంగి ఆశ్రమానికి బయలుదేరారు. ఈ క్రమంలో బీదర్ వైపు నుంచి వేగంగా వచ్చిన లారీ, ఎదురుగా వస్తున్న కారును బలంగా ఢీకొట్టింది. గాఢంగా ఎదురుదెబ్బ తిన్న కారులో ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది.ప్రమాదంలో వెంకటేశం సంఘటనా స్థలంలోనే మృతి చెందగా, అతని అక్క కొడుకు సాయికుమార్ (20) ఆసుపత్రికి తరలించేలోపే మృతిచెందాడు. గాయపడినవారిలో వెంకటేశం భార్య వరలక్ష్మి అలియాస్ భవాని, బావ నాగేశ్వరరావు, ముగ్గురు పిల్లలు ం రిషికేశ్, హరిచందన, జాన్వీలు ఉన్నారు. వీరందరిని స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.ప్రమాదం జరిగిన



వెంటనే పోలీసులు అక్కడికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి లారీ డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమని ప్రాథమికంగా తెలుస్తోంది.

## సీతారామ కళ్యాణమండపం వినాయకుడిని దర్శించుకున్న విశ్వహిందూ పరిషత్ విభాగ్ కార్యదర్శి అద్దాని నరేందర్





మక్తల్ నారాయణపేట జిల్లా స్థానిక మక్తల్ పట్టణంలోని సీతారామ కళ్యాణమండపం బజరంగబలి వినాయక ఉత్సవ కమిటీ నందు విశ్వహిందూ పరిషత్ విభాగ్ కార్యదర్శి అద్దాని నరేందర్ వినాయక మూర్తికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తీర్థ, ప్రసాదం తీసుకొన్నారు.స్వాతంత్ర ఉద్యమంలో స్థాపించిన వినాయక ఉత్సవాలు ఎంతో దేశభక్తితోను దైవభక్తితోను నిర్వహిస్తూ వస్తున్న హిందూ సమాజం సమాజంలో జరుగుతున్న వివిధ రకాల వర్గాల వ్యత్యాసలను గమనించి హిందూ సమాజం జాగృతం కావాల్సిందిగా పేర్కొన్నారు. కార్యక్రమంలో నారాయణపేట జిల్లా విశ్వహిందూ పరిషత్ ఉపాధ్యక్షుడు రాములు, ప్రఖండ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, జట్ల హనుమంతు, మల్లికార్జున రావు, బజరంగ్ దళ్ జిల్లా సాహ సంయోజక్ భీమేష్, ప్రకండ సంయోజక్ రాహుల్, శివ,రామాంజనేయులు,శంకర్, శ్రీను,మురళి,శ్రీనివాసులు, భీమ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు పరిష్కరించాలి... డి ఎల్ పి ఓ. రామచంద్ర రెడ్డి...




మండల పరిధిలోని ఉప్పర్ల పల్లె సచివాలయంలోని డి ఎల్ పి ఓ రామచంద్ర రెడ్డి. శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు,వారు మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది సమయానికి విధులు హాజరుకావాలని ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఆలసత్వం వీడి సమయపాలన పాటించాలని అన్నారు. సచివాలయం సిబ్బంది అటెండెన్స్ రికార్డులను పరిశీలించారు. సమయపాలన పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంగడ్వాన్ కేంద్రాన్ని,మరియు వర్మీ కంపోస్ట్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి టీచర్స్ క్రికెట్ లీగ్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే పాశిం



తిరుపతి జిల్లా, గూ దూరు "ప్రగతి సేవా సంస్థ" ఆధ్వ ర్యంలో "డా. సర్వే పల్లి రాధాకృష్ణన్" జన్మదినం "సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవం" సందర్భంగా రాష్ట్రస్థా యి "టీచర్స్ క్రికెట్ లీగ్" పోటీలు అ ల్లూరు ఆదిశేషా రెడ్డి ప్రభుత్వ స్టేడి యం నందు ఆగస్టు 31 నుండి సెప్టెం బర్ 3 వ తేదీ వరకు నిర్వహించు బ డును. టోర్నమెంట్, 31-08-25 ఆది వారం



నాడు ప్రారంభోత్సవ కార్యక్ర మానికి 20 మండలాల కెప్టన్లు క్రీడా కారులు హాజరైనా రు. మొదటి మ్యా చ్ శాసన సభ్యులు డాక్టర్ పాశిం సు నీల్ కుమార్ ప్రారంభించారు. ఈ సం దర్భంగాఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ స్వచ్ఛం ద సేవా సంస్థ లలో ప్రగతి సేవా సంస్థది ప్రత్యేక శైలి అని కడు పేదలను గుర్తించి వారి అ వస రాలను తీర్చడం మాత్రమే కాక వివిధ సందర్భాలలో వివిధ రంగా లలో ప్రాముఖ్యత కలిగిన వ్యక్తులను సన్మానించి ప్రో త్సహిస్తుందని ప్రస్తు తం ఉపా ధ్యాయుల దినోత్సవం సం ద ర్భంగా టీచర్లలో ఉన్న క్రీడా ప్రతిభ ని ప్రోత్సహించడానికి రాష్ట్రస్థాయి టీచర్స్ క్రికెట్ లీగ్ ను నిర్వహించడం ఆనందదా యకమని అన్నారు.నేను కూ డా ప్రగతి సేవా సంస్థ సభ్యుడి నే నని చెప్పుకోవడానికి గర్వ పడుతు న్నానని తెలియజే శారు. అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ సేవే లక్ష్యం సేవే పరమార్ధం అన్న త మ సంస్థ యొక్క ఉద్దేశాన్ని అర్థం చేసుకొని ముందుకు నడిపిస్తున్న దాతలందరికి ధ న్యవాదాలు తెలి యజేశారు. నిత్యం విద్యా బోధనలో నిమ గ్నమైన టీచర్లకు ఆటవిడుపు గా ఈ టీచర్స్ క్రికెట్ లీగ్ నిర్వ హిం చడం ఎంతో గర్వకారణ మని అన్నా రు.ఈ కార్యక్రమం లో టోర్నమెంట్ కోఆర్డినేటర్ పిడి కరిముల్లా, తెలుగు దేశం నాయకులు పట్టాభి రెడ్డి, కరు ణాకర్ రెడ్డి, మస్తాన్ నాయుడు ప్రగ తి సేవా సంస్థ ఉపాధ్యక్షు డు బండి ధనుంజయ రెడ్డి ట్రెజరర్ కాటూరి శ్రీనివాసులు ప్రగతి సేవా సంస్థ కు టుంబ స భ్యులు, తదితరులు పాల్గొ న్నారు.

## వైసీపీ యువజన విభాగం జనరల్ సెక్రటరీగా సుంకర కొండబాబు ..

### శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు..



వైసీపీ ఏలూరు జిల్లా యువజన విభాగం జనరల్ సెక్రటరీగా పోలవరం మండలం గూటాల గ్రామానికి చెందిన సుంకర కొండబాబును వైయస్సార్ పార్టీ అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి తో కలిసి జిల్లా యువజన జనరల్ సెక్రటరీ సుంకర కొండబాబు ఆదివారం పోలవరం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజును మర్యాదపూర్వకంగా కలుసుకుని పూల బొకే అందించి సాలువతో సత్కరించారు..జిల్లా యువజన జనరల్ సెక్రటరీ గా సుంకర కొండబాబు ను అధిష్టానం నియమించడం పోలవరం నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి ఎంతగానో దోహదపడుతుందని, ఈ నియామకం పోలవరం పార్టీ యువతలో మరింత ఉత్సాహాన్ని నింపుతుందని మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సుంకర కొండబాబుకు శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో జల్లేపల్లి శివరామకృష్ణ, దేగపాటి హరి రామకృష్ణ, డాక్టర్ శ్రీనివాస్, పొడుం శ్యాం కుమార్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్తాం..శాప్ ఛైర్మన్ రవినాయుడు..

-మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా క్రీడాకారులకు నగదు బహుమతి అందజేత..-ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు..




రాష్ట్రవ్యాప్తంగా ఉన్న క్రీడాకారులందరిని గుర్తించి నాణ్యతతో కూడిన ఉన్నతమైన శిక్షణ అందించి అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు తమ వంతు కృషి చేస్తామని శాప్ ఛైర్మన్ రవినాయుడు అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా శాప్ ఛైర్మన్ రవినాయుడు అధ్యక్షతన విశాఖ ఆంధ్ర యూనివర్సిటీలో జాతీయ క్రీడ దినోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు,విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్,హెూం మినిస్టర్ అనిత,క్రీడాశాఖామంత్రి రాంప్రసాద్ రెడ్డి, శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పాల్గొనిఅంతర్జాతీయ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద , తెలుగు భాషా పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి చిత్రపటాలకు పూలమాలు వేసి నివాళులర్పించారు.జ్యోతి ప్రజల్వన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరంఅమరావతి ఛాంపియన్షిప్ పోటీల లో గెలుపొందిన క్రీడాకారులకు మంత్రి నారా లోకేష్, క్రీడామంత్రి రాంప్రసాద్, శాప్ చైర్మన్ రవి నాయుడు,శాప్ డైరెక్టర్ కొవ్వాస్ జగదీశ్వరి చేతులమీదుగా 33 లక్షల నగదు బహుమతిని అందజేశారు.రాష్ట్ర ప్రభుత్వం క్రీడా రంగాన్ని అభివృద్ధి చేయడం కోసం కృషి చేస్తు నిధులు మంజూరు చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకుంటూ ఉత్తమ క్రీడాకారులను తీర్చిదిద్దే బాధ్యత శాప్ చైర్మన్, డైరెక్టర్లు తీసుకోవాలని మంత్రి నారా లోకేష్ సూచించారుఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మినిస్టర్ డోలాబాల వీరాంజనేయులు, ఎంపీ భరత్, పల్లా శ్రీనివాస్, ఎమ్మెల్యే గన్నబాబు, గండి బాబి, ప్రణవ్ గోపాల్, పుల్లెల. గోపీచంద్, కోనేరు హంపి, జ్యోతి యర్రాజి, ఎమ్మెస్ కే. ప్రసాద్, జ్యోతిక శ్రీ, మైనేమ్ సాకేత్, శివారెడ్డి, అజయ్ జైన్, గిరీష జ్యోతి,శాప్ డైరెక్టర్లు కొవ్వాసు జగదీశ్వరి, రజనీ, రమణరావు, రవీంద్ర, బుచ్చిరాజు, సంతోష్, రమేష్, డి ఎస్ డి వో లు, కోచస్, అసోసియేషన్ సభ్యులు అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు

## తిరుపతి జిల్లా నాయుపేట లో టెన్నికాయిట్ ఎంపికలు



తిరుపతి జిల్లా, గూడూ రు.. నాయుడు పేట, జిల్లా ప్రజా పరి షత్ ఉన్న త పాఠశాల నందు తిరుప తి జిల్లా జూనియర్, సీనియర్ బాల బాలికల టెన్నికాయిట్ జిల్లా జట్ల ఎంపికలు జరిగినవి. జిల్లాలోని పలు విద్యాసంస్థల నుండి 50 మంది బాల బాలి కలు ఈ ఎంపికలలోపాల్గొన్నారు. ఈ ఎంపికలు జిల్లా టెన్నికాయి ట్ అసోసియేషన్ అధ్యక్షులు డా. బండి శ్యాంసుందరరావు "మయూరి శ్యా మ్ యాదవ్" సెక్రటరీ గెరిటి చెంచ య్య, ఉ పాధ్యక్షులు పైడి కోటేశ్వర రావు, కె.మల్లికార్జున, ఈసి మెంబెర్స్ చాట మునిరాజ, అరుణకుమార్ ఆ ధ్వర్యంలో నిర్వహించబడినవి. ము ఖ్య అతిథులుగా,స్థానిక ఉన్నత పా ఠశాల ప్రధానోపాధ్యాయిని యన్. మం జుల, నాయుడు పేట రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ ఎ . నాగూరయ్య, సెక్ర టరీ బట్టా సు బ్రహ్మణ్యం, ప్రెసిడెంట్ ఎలెక్ట్ ఎన్. రామోహన్ రావు జూని యర్ బాలికలు :సి హెచ్. వెంకట జనని, జడ్పి హెచ్ఎస్ విందూరు, యస్. కె సుమయ జడ్పి హెచ్ఎస్ విందూరు , పి. ముని హన్సిక జడ్పి హెచ్ఎస్ పుదూరు ,బి. చెంచు అహ ల్య జడ్పి హెచ్ఎస్ పుదూరు. జూని యర్ బాలురు జె. వివేకానంద జ డ్పి హెచ్ఎస్ అత్తివరం, , యన్. అభి లాష్ జడ్పి హెచ్ఎస్ తాల్వాయి పా డు, యస్. కె సిద్ధిక్ మున్నా , జడ్పి హెచ్ఎస్ నాయుడుపేట, యస్. పు ష్కర్ జడ్పి హెచ్ఎస్ తాల్వాయిపా డు,సీనియర్ బాలికలు కె. రోహి త జడ్పి హెచ్ఎస్ అత్తివరం, బి. సా యి మేఘన జడ్పి హెచ్ఎస్ అత్తివ రం, , పి. చంద్రిక జడ్పి హెచ్ ఎస్ పు దూరు, వై. మునెమ్మ జడ్పి హెచ్ఎస్ పుదూరు.సీనియర్ బాలురు జె. ప్రవీణ్ జడ్పీ హెచ్ఎస్ అత్తివరం,, కె. మధు,జడ్పి హెచ్ఎస్ అత్తివరం,కె. ఆర్య , జడ్పి హెచ్ఎస్ నాయుడు పే ట, టి. నారాయణ జడ్పి హెచ్ఎస్ తాల్వాయిపాడు, రొటే రియన్ యం. చంద్రశేఖర్ ప లువురు వ్యాయామ ఉపాధ్యాయులు , విద్యార్థినీ విద్యా ర్థులు పాల్గొన్నారు.

## ముత్యాల పేట గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు, భారీ అన్నదానం

### కోట సునీల్ కుమార్ స్వామి చే సెప్టెంబర్ 02 న గణపతి హెూమం



తిరుపతి జిల్లా, గూడూ రు ముత్యాలపే ట నందు గత 5 రో జులుగా ఎంతో వైభవంగా గణేష్ ఉ త్స వ కమిటీ ఆధ్వర్యంలో పూజ కా ర్యక్రమాలు నిర్వహించడం జరుగు తున్నాయి.సెప్టెంబర్ 1 తేదీ సోమవా రం మధ్యాహ్నం భారీ అన్నదాన కా ర్యక్రమం ముత్యాలపేట నందు జరు గు ను.కావున భక్తులు విచ్చేసి స్వా మి వారి ప్రసాదం స్వీకరించ ప్రార్ధన. సెప్టెంబర్ 2 వ తేదీ మంగళవారం కో ట సునీల్ కుమార్ స్వామి చే మహా గణపతి హెూమం జరుగుతుంది. కావున భక్తులు పూజ కార్యక్ర మం లో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసా దాలు స్వీకరించ వలసినదిగా ము త్యాలపేట గణేష్ ఉత్సవ కమిటీ వారు కోరుచున్నారు.

## తెలుగుదేశం పార్టీ నాయకుడి మృతి నివాళులర్పించిన డాక్టర్ శ్రీనివాస్ మూర్తి



మండలంలోని బాల తిమ్మనపల్లి గ్రామానికి చెందిన, రిటైర్డ్ హైకోర్టు ఉద్యోగి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బసవరాజు 71 సంవత్సరములు, అనారోగ్య కారణంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి మండల కన్వీన ర్ లక్ష్మీనరసప్ప హాజరై మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబానికి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ కృష్ణమూర్తి, బలె కట్ట ఈరన్న రాజేంద్ర గంగాధర్ భీమరాజు, జయన్న, తదితరులు పాల్గొని, నివాళులర్పించారు.

## బొజ్జ గణపయ్య విగ్రహాన్ని నిమజ్జనం చేసిన పిల్లలు..



పోలవరర్)పోలవరం మండలం కృష్ణారావు పేట గ్రామంలో ఐదు రోజులు పాటు విశేష పూజలు అందుకున్న గణేష్ ని విగ్రహాన్ని కృష్ణారావుపేట కుర్రోళ్లు ఆదివారం నిమజ్జనం చేశారు. పది సంవత్సరాల లోపు పిల్లలు అందరూ కలిసి పెద్దల సహకారంతో గ్రామంలో గణేష్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఐదు రోజులు పాటు విశేష పూజలు నిర్వహించి ఆటోపై బొజ్జ గణపయ్యను గ్రామంలో ఊరేగించి గోదావరి నదిలో నిమజ్జనం చేశారు. చిన్నతనం నుండే దైవభక్తితో పిల్లలు చేసిన వినాయకుని పూజ, నిమజ్జలను చూసి గ్రామస్తులు పిల్లలను అభినందించారు. కలిసికట్టుగా ఉంటే ఎటువంటి కార్యక్రమం అయినా పూర్తి చేయొచ్చని పిల్లలు నిరూపించారని గ్రామస్తులు తెలిపారు..



## దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని జయప్రదం చేయండి

మండల కేంద్రంలో సెప్టెంబర్ 2, మంగళవారం, దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, నియోజకవర్గం సమన్వయకర్త, ఈర లక్కప్ప, ఆదేశాల మేరకు మండల కేంద్రంలో ఉన్న దివంగత నేత విగ్రహం దగ్గర ఏర్పాటు చేస్తున్నామని ఈ కార్యక్రమానికి మండలంలో ఉన్న వైఎస్ఆర్ కుటుంబ సభ్యులు మాజీ ప్రజా ప్రతినిధులు, జడ్పిటిసి వైస్ ఎంపీపీ, సర్పంచులు ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు ఎన్నికైన పంచాయతీ కన్వీనర్లు అనుబంధ విభాగాల కన్వీనర్లు పంచాయతీ కమిటీ సభ్యులు మాజీ డీలర్లు వైఎస్ఆర్ అభిమానులు ప్రతి ఒక్కరు, హాజరుకావాలని మండల పార్టీ అధ్యక్షుడు డిఎల్, ఎంజా రే గౌడ్, పిలుపునిచ్చారు.

## దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని జయప్రదం చేయండి

కర్నూలు జిల్లా వైయస్సార్ పి. ఉపాధ్యక్షులు, జిట్టా నాగేష్ యాదవ్...

తుగ్గలి మండల అధ్యక్షులు, ఏ. గోపాల్ రెడ్డి..



మండల కేంద్రంలో సెప్టెంబర్ 2, మంగళవారం, దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, నియోజకవర్గం సమన్వయకర్త, కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్ వి మోహన్ రెడ్డి , కె శ్రీదేవి,ఆదేశాల మేరకు మండల కేంద్రంలో ఉన్న దివంగత నేత విగ్రహం దగ్గర ఏర్పాటు చేస్తున్నామని ఈ కార్యక్రమానికి మండలంలో ఉన్న వైఎస్ఆర్ కుటుంబ సభ్యులు మాజీ ప్రజా ప్రతినిధులు, జడ్పిటిసి వైస్ ఎంపీపీ, సర్పంచులు ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు ఎన్నికైన పంచాయతీ కన్వీనర్లు అనుబంధ విభాగాల కన్వీనర్లు పంచాయతీ కమిటీ సభ్యులు మాజీ వైఎస్ఆర్ అభిమానులు ప్రతి ఒక్కరు, హాజరుకావాలని మండల పార్టీ అధ్యక్షుడు , కర్నూలు జిల్లా వైయస్సార్ పి ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్ యాదవ్,ఏ గోపాల్ రెడ్డి. పిలుపునిచ్చారు.

## పంచాయతీ కార్యదర్శుల డివిజన్ అధ్యక్షులుగా కే. గోపాల్



మండలం పరిధిలోనే పెండేకల్ గ్రామపంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న కే .గోపాల్ పత్తికొండ డివిజన్ గ్రామపంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కె. గోపాల్ ను పత్తికొండ డివిజన్ గ్రామపంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో కే. గోపాల్ ను రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ వెంకటరమణ శాలువా పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ పత్తికొండ డివిజన్లోనే పంచాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.

## వేగం నియంత్రించలేక అదుపు తప్పి ఇళ్లను డీ కొట్టి బోల్తా పడిన లారీ



:-బత్తలపల్లి మండలం గుమ్మళ్లకుంట ఎస్ సీ కాలనీ నందు ఆదివారం తెల్లవారుజామున 5 గంటల సమయం లో తమిళనాడు రాష్ట్రము కు చెందిన అగ్గిపెట్టెల ట్రాక్కు దాని డ్రైవర్ అతి వేగంగా అజాగ్రత్తగా నిద్ర మత్తులో నడిపి రోడ్డు ప్రక్కన పెట్టె అంగడి పెట్టుకొని ఉన్న మేరీ అను ఆమె పెట్టె అంగడి ని గుద్ది ప్రక్కనే ఉన్న పెద్దన్న అను వ్యక్తి ఇంటి మీదకు దూసుకొని వెళ్లగా ప్రమాదం లో పెట్టె అంగడి అందులో సరుకులు పూర్తి గా డ్యామేజి కాగా పెద్దన్న ఇంటి గోడలు పాక్షికంగా దెబ్బతిన్నవి అని పెట్టె అంగడి అందులోని సరుకులు విలువ సుమారు 80,000 రూపాయలు, గోడలు దెబ్బ తిన్నందున 30,000 వరకు నష్టం వాటిల్లిందని మేరీ ఇచ్చిన పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పరస్పర విశ్వాసం ఆధారంగా సంబంధాలను ముందుకు తీసుకెళ్లడానికి కట్టుబడి ఉన్నాం..



**న్యూఢిల్లీ,:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చైనాకు చేరుకున్న విషయం తెలిసిందే. ఈరోజు అధ్యక్షుడు జి జిన్‌పింగ్‌ను కలిశారు. టియాంజిన్‌లో జరగనున్న షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశానికి ముందు ఈ సమావేశం జరిగింది. ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1 వరకు ఉత్తర చైనాలోని టియాంజిన్‌లో జరిగేSCO శిఖరాగ్ర సమావేశానికి ప్రధానమంత్రి హాజరవుతారు. ఇద్దరు నాయకుల సమావేశం స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం 12 గంటలకు (భారత కాలమానం ప్రకారం ఉదయం 9:30 గంటలకు) ప్రారంభమైంది. భారతదేశం, చైనా మధ్య సంబంధాలు కొంతవరకు మెరుగుపడిన సమయంలో మోడీ, జిన్‌పింగ్ మధ్య సమావేశం జరుగుతోంది. ఏడు సంవత్సరాల తర్వాత ప్రధాని మోడీ చైనాకు చేసిన మొదటి పర్యటన ఇది. పది నెలల్లో అధ్యక్షుడు జి జిన్‌పింగ్‌తో ఆయన రెండవ సమావేశం ఇది. చివరి సమావేశం రష్యాలోని కజాన్ నగరంలో జరిగిన బ్రిక్స్ 2024 శిఖరాగ్ర సమావేశం సందర్భంగా జరిగింది. సాధారణంగా, బహుపాక్షిక సమావేశంలో ఆతిథ్య దేశంతో ద్వైపాక్షిక సమావేశం జరగడం అసాధారణం కాదు, కానీ ఇటీవల అమెరికా, భారతదేశం మధ్య సంబంధాలు దెబ్బతిన్నందున మోడీ-జి సమావేశం ప్రత్యేకమైనదిగా పరిగణించబడుతుంది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రష్యా నుంచి చమురు కొనుగోలుపై భారతదేశంపై 50 శాతం సుంకం విధించారు. సెప్టెంబర్ 1న, ప్రధాని మోడీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కూడా ద్వైపాక్షిక సమావేశం నిర్వహించే అవకాశం ఉంది. ప్రధాని మోడీ, జీ జిన్‌పింగ్ మధ్య సమావేశం ముగిసింది. ఈ ద్వైపాక్షిక సంభాషణ దాదాపు 40 నిమిషాల పాటు కొనసాగింది. సమావేశంలో ప్రధాని మోడీ మాట్లాడుతూ.. 'పరస్పర విశ్వాసం, గౌరవంతో సంబంధాన్ని ముందుకు తీసుకెళ్లడానికి మేము కట్టుబడి ఉన్నాము' అని అన్నారు. %ాజూ% శిఖరాగ్ర సమావేశం సందర్భంగా జి జిన్‌పింగ్‌తో జరిగిన ద్వైపాక్షిక సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాట్లాడుతూ, సరిహద్దు నిర్వహణపై భారతదేశం, చైనా మధ్య ఒక ఒప్పందం కుదిరిందని, కైలాష్ మానసరోవర్ యాత్ర, ప్రత్యక్ష విమానాలపై కూడా పురోగతి సాధించిందని అన్నారు. 2.8 బిలియన్ల మంది దీనితో అనుసంధానించబడి ఉన్నారని.. మొత్తం మానవాళి దీని నుంచి ప్రయోజనం పొందుతుందని ఆయన చెప్పారు. %ాజూ% కి అధ్యక్షత వహించినందుకు చైనాను అభినందించారు. రెండు దేశాలు ఒకదానికొకటి సున్నితత్వాన్ని గౌరవిస్తాయని, సంబంధాన్ని ముందుకు తీసుకెళ్లడానికి కట్టుబడి ఉన్నాయని ప్రధాని మోడీ తెలిపారు.

## భారత్ పై కఠినమైన ఆంక్షలు విధించండి.. యూరోపియన్ దేశాలపై అమెరికా ఒత్తిడి



**న్యూఢిల్లీ,:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ పై అక్కసు వెల్లగక్కుతున్నాడు. భారత్ ఆర్థిక వ్యవస్థను దెబ్బకొట్టేందుకు కుట్రలు పన్నుతున్నారు. అమెరికా విధించిన విధంగానే భారతదేశంపై ఆంక్షలు విధించాలని వైట్ హౌస్ యూరోపియన్ దేశాలకు విజ్ఞప్తి చేసిందని సమాచారం. ఈ ఆంక్షలలో యూరప్ భారతదేశం నుంచి చమురు, గ్యాస్ కొనుగోలును వెంటనే నిలిపివేయాలని ఉందని తెలిసింది. ఆగస్టు 27 నుండి అమెరికా భారతదేశంపై ఇప్పటికే 50 శాతం సుంకాన్ని విధించింది. అయితే, భారతదేశంపై సుంకాలకు సంబంధించి ఏ యూరోపియన్ నాయకుడి నుండి ఎటువంటి ప్రకటన రాలేదు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన 50% సుంకాన్ని భారతదేశం తీవ్రంగా వ్యతిరేకిస్తున్న సమయంలో ఈ పరిణామం జరిగింది . రష్యా చమురును ఎక్కువగా కొనుగోలు చేసే దేశం చైనా అని, యూరప్ కూడా మాస్కో నుండి ఇంధన ఉత్పత్తులను నిరంతరం కొనుగోలు చేస్తోందని, కానీ రెండూ భారతదేశం ఎదుర్కొంటున్న సుంకాల విధానాన్ని ఎప్పుడూ ఎదుర్కోలేదని భారతదేశం పాశ్చాత్య దేశాలను విమర్శించింది. రష్యా నుండి ముడి చమురును కొనుగోలు చేయడం ద్వారా భారతదేశం మాస్కో యుద్ధానికి నిధులు సమకూరుస్తోందని, తద్వారా ఉక్రెయిన్ యుద్ధాన్ని ప్రోత్సహిస్తోందని అమెరికా ఆరోపిస్తోంది. ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించడానికి అధ్యక్షుడు ట్రంప్ చేస్తున్న ప్రయత్నాలకు కొంతమంది యూరోపియన్ నాయకులు బహిరంగంగా మద్దతు ఇస్తున్నారని, కానీ తెరవెనుక వారు అలాస్కా శిఖరాగ్ర సమావేశంలో ట్రంప్, పుతిన్ మధ్య సాధించిన పురోగతిని అణగదొక్కడానికి ప్రయత్నిస్తున్నారని వైట్ హౌస్ సీనియర్ అధికారులు విశ్వసిస్తున్నారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. రష్యాకు ఎటువంటి రాయితీలు ఇవ్వవద్దని యూరోపియన్ నాయకులకు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీకి సలహా ఇస్తున్నారని వర్గాలు చెబుతున్నాయి. ట్రంప్ అంతర్గత వర్గాలు ఈ విధానం మరింత యుద్ధానికి ఆజ్యం పోస్తోందని నమ్ముతున్నాయి. ఇదిలా ఉండగా, షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశం సందర్భంగా వచ్చే రెండు రోజుల్లో టియాంజిన్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సమావేశమవుతారు. భారతదేశంపై అమెరికా సుంకాలు, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ఈ సమావేశంలో ప్రధాన చర్చనీయాంశాలుగా ఉండే అవకాశం ఉంది.

## స్టీల్ ప్లాంట్‌పై కూటమి నేతల దొంగ బుద్ధి బట్టబయలు: బొత్స



విశాఖపట్నం: విశాఖ స్టీల్‌ప్లాంట్ విషయమై సీఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్.. ప్రధాని మోదీతో ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ. వైజాగ్ వచ్చి స్టీల్ ప్లాంట్ కోసం పవన్ కళ్యాణ్ ఎందుకు మాట్లాడలేదన్నారు. విశాఖ ఉక్కు అందరిది..స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపడమే వైఎస్సార్‌సీపీ ధ్యేయం అని చెప్పుకొచ్చారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు మొదటి నుంచి వైఎస్సార్‌సీపీ వ్యతిరేకం. స్టీల్ ప్లాంట్ పోరాటం కోసం ఒక సమన్వయ కమిటీని ఏర్పాటు చేస్తాము. పోరాటంలో ఉత్తరాంధ్ర, తూర్పుగోదావరి జిల్లా నేతల అభిప్రాయాలను కూడా తీసుకుంటాము. కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తాం. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపడమే వైఎస్సార్‌సీపీ ధ్యేయం. మా పార్టీ కార్పొరేటర్ల పోరాటంతో GVMCలో స్టీల్ ప్లాంట్‌పై తీర్మానం చేయించారు. విశాఖ ఉక్కు ప్రజల అందరి హక్కు. 32 మంది ప్రాణ త్యాగంతో స్టీల్ ప్లాంట్ ఏర్పడింది. ప్లాంట్ ప్రైవేటీకరణ జరుగుతుంటే కూటమి నాయకులకు చీమ కుట్టినట్లు కూడా లేదు. ప్లాంట్‌పై కూటమి నేతల దొంగ బుద్ధి బయట పడింది. ప్లాంట్ కోసం కూటమి నేతలు గతంలో దొంగ దీక్షలు చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌పై మొదటి నుంచి వైఎస్ జగన్‌ది ఒకే మాట.. ప్రైవేటీకరణ జరగకూడదు అని చెప్పారు. ఎలాంటి పోరాటాలు చేయడానికైనా సిద్ధంగా ఉండాలన్నారు. అవసరమైతే తాను వచ్చి పోరాటంలో పాల్గొంటానని జగన్ చెప్పారు. పవన్ కళ్యాణ్ గతంలో ఎంపీలు స్టీల్ ప్లాంట్ కోసం ఉప్పు కారం తినాలని మాట్లాడారు. ఈ రోజు ఉప్పు కారం ఎవరికి పంపుతారు. ఎవరు తినాలి ఉప్పు కారం.. అది పవనే చెప్పాలి. వైజాగ్ వచ్చి స్టీల్ ప్లాంట్ కోసం పవన్ కళ్యాణ్ ఎందుకు మాట్లాడలేదు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్టీల్ ప్లాంట్ కోసం ఎందుకు ప్రధాన మంత్రితో మాట్లాడలేదు. వైఎస్ జగన్ ధైర్యంగా స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయవద్దని ప్రధాని మోదీని కోరారు' అని గుర్తు చేశారు.

## గంటకు 400 కిలోమీటర్లు! 'ఈ-10' షింకన్సెన్ రైళ్లు పంపనున్న జపాన్ ముంబై-సబర్మతి మధ్య 2030లో పరుగు ప్రాజెక్టు వ్యయం రూ.1,08,000 కోట్లు

భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అతిపెద్ద ప్రాజెక్టుల్లో ఒకటైన ముంబై-అహ్మదాబాద్ హై స్పీడ్ రైల్ ప్రాజెక్టు పనులు ఊపందుకున్నాయి. గుజరాత్‌లోని స్టేషన్ ్లలో సివిల్ పనులు పూర్తి అయ్యాయని రైల్వే శాఖ ప్రకటించింది. అత్యాధునిక సాంకేతికతతో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టులో భాగంగా ఈస్ట్ జపాన్ రైల్వే కంపెనీ అభివృద్ధి చేస్తున్న 'ఈ-10' షింకన్సెన్ బుల్లెట్ రైలు 2030లో పట్టాలెక్కనుంది. గంటకు 400 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లడం ఈ ట్రైన్ ప్రత్యేకత. జపాన్ పర్యటనలో భాగంగా షింకన్సెన్ బుల్లెట్ రైలులో భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రయాణించడం ప్రాధాన్యత సంతరించుకుంది. జపాన్ సహకారంతో ముంబై-అహ్మదాబాద్ హై స్పీడ్ రైల్ ప్రాజెక్టును భారత ప్రభుత్వం శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. హై స్పీడ్ రైల్ నడపడం కోసం అక్కడ శిక్షణ పొందుతున్న భారత డ్రైవర్లతోనూ మోదీ ముచ్చటించారు. ఈ నేపథ్యంలో దేశంలోని తొలి హై స్పీడ్ రైల్ ప్రాజెక్టు మరోసారి వార్తల్లోకెక్కింది.

### 508 కి.మీ. కారిడార్

బుల్లెట్ రైలు ప్రాజెక్టు గుజరాత్, మహారాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంతమైన దాద్రా నగర్ హవేలీల గుండా పోతుంది. మొత్తం కారిడార్ పొడవు 508 కిలోమీటర్లు. ఇందులో 12 స్టేషన్లు ఉంటాయి. వీటిలో మహారాష్ట్రలో నాలుగు, గుజరాత్‌లో ఎనిమిది రానున్నాయి. మహారాష్ట్రలో ముంబై స్టేషన్ భూగర్భంలో నిర్మిస్తుండగా మిగిలిన థానే, విరార్, బోయిసర్, అలాగే గుజరాత్‌లోని వాపి, బిలిమోరా, సూరత్, భారుచ్, వడోదర, ఆనంద్, అహ్మదాబాద్, సబర్మతి వద్ద ఎలివేటెడ్ స్టేషన్ ్స రానున్నాయి.

### మొత్తం 8 స్టేషన్లలో ఫౌండేషన్ పనులు పూర్తయ్యాయి.

395 కి.మీ పీయర్ పనులు, 407 కి.మీ. ఫౌండేషన్, 337 కి.మీ. గర్డర్ క్యాస్టింగ్ కూడా పూర్తయ్యాయి. 17 రివర్ బ్రిడ్జిల నిర్మాణం పూర్తయింది. మరో 9 రివర్ బ్రిడ్జిల నిర్మాణం పూర్తికావచ్చింది. 317 కి.మీ. వయడక్ట్ నిర్మాణం కూడా పూర్తయింది. గుజరాత్‌లో 198 కిలోమీటర్ల ట్రాక్ సిద్ధమైంది.

### ట్రయల్ రన్ 2027లో..

గుజరాత్‌లో మొదటి 50 కిలోమీటర్ల మార్గంలో 2027లో బుల్లెట్ రైలు పరుగు తీయనుంది. గుజరాత్‌లోని స్టేషన్ల నిర్మాణం 2027 డిసెంబర్ నాటికి, మొత్తం ప్రాజెక్టు 2029 డిసెంబర్ నాటికి



పూర్తవుతుందని రైల్వే శాఖ ప్రకటించింది.

### రూ.78,839 కోట్ల వ్యయం

ముంబై-అహ్మదాబాద్ హై స్పీడ్ రైల్ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.1,08,000 కోట్లు. ఈ ఏడాది జూన్ 30 నాటికి రూ.78,839 కోట్లు ఖర్చు చేశారు. ప్రాజెక్టు అంచనా వ్యయంలో 81 శాతం మొత్తాన్ని జపాన్ ఇంటర్నేషనల్ కో%-%ఆపరేషన్ ఏజెన్సీ (జికా) ద్వారా జపాన్ ప్రభుత్వం సమకూరుస్తోంది. ఈ ప్రాజెక్టులో రైల్వే శాఖకు 50 శాతంబీ మహారాష్ట్ర, గుజరాత్ ప్రభుత్వాలకు చెరి 25 శాతం వాటా ఉంది. ఆర్థిక సహాయంతోపాటు భారత్‌లో సమాచార సేకరణ, పరీక్షల కోసం రెండు షింకన్సన్ రైళ్లను జికా ఉచితంగా సరఫరా చేస్తోంది.

### స్థల సేకరణ పూర్తి

మహారాష్ట్రలో భూసేకరణ, అనుమతుల జాప్యం, కోవిడ్%-%19 మహమ్మారి.. తదితర కారణాలతో ఈ ప్రాజెక్టు దాదాపు రెండున్నరేళ్లు ఆలస్యం అయింది. ప్రాజెక్టుకు కావాల్సిన 1,389.5 హెక్టార్ల భూ సేకరణ పూర్తి అయినట్టు రైల్వే శాఖ వెల్లడించింది. అన్ని అనుమతులూ పొంది, సివిల్ కాంట్రాక్టులన్నీ నిర్మాణ సంస్థలకు అప్పగించారు.

### 80 నిమిషాల్లో...

గంటకు 400 కి.మీ. వేగంతో పరిగెత్తే ఈ-10 బుల్లెట్ ట్రైన్ ముంబై నుంచి సబర్మతికి మధ్య ఉన్న 508 కిలోమీటర్ల దూరాన్ని నాన్-స్టాప్‌గా అయితే 80 నిముషాల్లో పూర్తి చేస్తుంది.

### ఈ-5 కాదు.. ఈ-10 రైళ్లు

ఒప్పందంలో భాగంగా జపాన్ ప్రభుత్వం 'ఈ-5' షింకన్సెన్ బుల్లెట్ రైళ్లు మనదేశానికి పంపాలి. కానీ, ఇప్పుడు అత్యాధునికమైన 'ఈ-10' రైళ్లు ఆ దేశం తయారుచేస్తోంది. వాటినే మనకు పంపనుంది. ఇవి జపాన్ తోపాటు భారత్‌లోనూ 2030 ప్రారంభంలో ఎంట్రీ ఇవ్వనున్నాయి. 'ఈ-5' బుల్లెట్ ట్రైన్ వేగం గంటకు గరిష్టంగా 320 కి.మీ. కాగా, ఈ-10 రైలు వేగం 400 కి.మీ. ఈ రైళ్లను భారత్‌లోనూ తయారు చేసే అవకాశం ఉంది.

### సముద్రగర్భ రైల్ టన్నెల్

ఈ కారిడార్‌లో 21 కిలోమీటర్ల పొడవైన సముద్రగర్భ రైల్ టన్నెల్ ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ముంబై-థానే మధ్య నిర్మిస్తున్న ఈ టన్నెల్‌లో భారత్‌లో మొట్టమొదటి 7 కి.మీ. పొడవైన సముద్రగర్భ సొరంగం కూడా ఉంది. 13.1 మీటర్ల వ్యాసం కలిగిన ఒకే ట్యూబ్ సొరంగంలో రెండు ట్రాక్‌లు ఉంటాయి. మహారాష్ట్రలోని 4 కి.మీ. టన్నెల్ పనులు, గుజరాత్‌లోని ఒకే ఒక్క టన్నెల్ నిర్మాణం పూర్తయ్యాయి. హైస్పీడ్ రైల్ కారిడార్ మొత్తం పొడవు 508 కి.మీ. నర్మద, తపతి వంటి నదులపై నిర్మిస్తున్న మొత్తం 25 రివర్ బ్రిడ్జిలలో 17 పూర్తి మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ.1,08,000 కోట్లలో ఇప్పటికే రూ.78,839 కోట్ల వ్యయం గుజరాత్‌లో 2027లో 50 కిలోమీటర్లలో పాక్షిక కార్యకలాపాలు 2030లో పూర్తిస్థాయిలో పరుగులు తీయనున్న బుల్లెట్ రైల్

## అణుపరీక్షలు వద్దు శాంతి చర్చలే ముద్దు

ఐక్యరాజ్యసమితి సాధారణ సభ ఆగస్టు 29, 2009 అంతర్జాతీయ అణుపరీక్షకు వ్యతిరేక దినోత్సవంగా ప్రకటించింది. ఇది అణుపరీక్షల గురించి అవగాహన కల్పించడానికి, అణుఆయుధాలు లేని ప్రపంచాన్ని సాధించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పడమే లక్ష్యం గా జరుపుకుంటారు. అణుపరీక్షలోని పేలుళ్ళు, ఇతర అణుపేలుళ్ళ ప్రభావాల గురించి, అణ్వాయుధ రహిత ప్రపంచం లక్ష్యాన్ని సాధించే సాధనాల్లో ఒకటైన ఈ అణుపరీక్షలను నిలిపివేయవలసిన అవసరాన్ని గురించి 'అవగాహన పెంచాలని ప్రపంచం దేశాలకు పిలుపునిచ్చింది. మనిషి అభివృద్ధి చెందుతూ అంతరాళం చుట్టి వస్తున్న ఇర్ష్యా, ద్వేషం, స్వార్ధంతో తనకుతానే శత్రువుగా మారిపోయి అణుబాంబుతో రాక్షసుడయ్యాడు. ఇంటికి పొరుగింటికి పడదు, దేశం పొరుగు దేశానికి గిట్టదు, నిత్యం కయ్యంతో కాలు దువ్వుతూ రోజుకొక యుద్ధంతో ప్రపంచ ప్రజలు భయం నీడలో బతుకుతున్నారు. శత్రువు తలవంచకపోతే శత్రువునే కరిగించాలి అన్న అమెరికా పట్టుదలతో 1945 ఆగస్టు 6, 9న అమెరికా ప్రయోగించిన బాంబులు హిరోషిమా, నాగసాకి నగరాలను ఒక క్షణంలో శ్మశానంగా మార్చేసింది.ఆ రోజు సూర్యుడు ఉదయించకముందే, మానవ జాతి మీద అణు అంధకారం కమ్ముకుంది. కానీ కాలిపోయింది శత్రువు కాదు, మానవత్వమే. బతికిపోయిన వారూ జీవచ్ఛవాల్లా మిగిలారు. క్షణాల్లో లక్షలాది ప్రాణాలు బూడిద, వేలాది ఇళ్లు శిథిలాలు, తరతరాల పిల్లల రక్తంలోకి చొరబడిన కిరణజన్య వ్యాధులు, వికలాంగతలు, మానసిక వేదన తరతరాల పాటు వారిని వెంటాడాయి. ఒక నగరాన్ని నిర్మించడానికి శతాబ్దాలు పడతాయి కానీ ఒక బాంబుపడితే క్షణాల్లో శ్మశానం అవుతుంది. హిరోషిమా, నాగసాకి నగరాలపై అమెరికా వేసిన రెండు అణుబాంబులు కేవలం జపాన్ నేలనే కాదు మనిషి హృదయాన్నే చీల్చేశాయి. మానవత్వం రాక్షసత్వమైన ఆ క్షణాన సూర్యుడు తలదించుకున్నాడు, గాలి విషమైంది, నీరు విషాదమైంది. ప్రకృతి శవాల విషదాలాపనతో మూగబోయింది. అప్పటి నుంచి మానవజాతి అణుఆయుధాల దారుణాన్ని, భయంకరతను అనుభవిస్తూ వస్తోంది. ఈ విధ్వంసం మనిషి సృష్టించిన మరో శస్త్రానికి లేదు. ఈ దారుణం తర్వాత అణు యుద్ధం అంటే దేశాల మధ్య యుద్ధం కాదు, మానవజాతి మీదే యుద్ధం అని ప్రపంచం నేర్చుకుంది. అయినప్పటికీ చాలా దేశాల మధ్య ఉద్రిక్తతలు నెలకొని ఉన్నాయి. అయిన దేశాలు అణు పరీక్షలతో పొరుగు దేశాలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. నేటికీ ప్రపంచంలో 13,000కు పైగా అణుబాంబులు సిద్ధంగా ఉన్నట్లు అనాధికార లెక్కలు భయపెడుతున్న నిజం. అమెరికా, రష్యా, చైనా, ఫ్రాన్స్, బ్రిటన్ వంటి దేశాలు ముందువరుసలో ఉండగా చిన్న దేశాలు కూడా భద్రత పేరిట అణుశక్తి వైపు పరుగులు పెడుతున్నాయి. నక్కల మధ్య



గెలిపించక మానవజాతిని శ్మశానంలో పడేస్తుంది. యుద్ధం మొదలైతే విజేతలేవరు కారు అందరూ పరాజితులే మిగులుతారు. మానవ జాతి మనుగడకు, పర్యావరణ, భవిష్యత్ తరాలకు శాపంగా నిలుస్తుంది. అన్ని దేశాలు అణు పరీక్షలు ఆపివేసి దేశాధినేతల మధ్య శాంతి చర్చలు జరిపి సమస్యను

మేకలా బతకలేమంటూ మరిన్ని దేశాలు అణుబాంబుల తయారీకి తెరతీస్తున్నాయి. ఈ మధ్యకాలంలో ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధంలో పుతిన్ అణు బటన్ నొక్కే పరిస్థితి వస్తే వెనకాడం అన్న మాటతో ప్రపంచం ఒక్కసారి ఉలిక్కిపడింది. ఉత్తర కొరియా తన బాంబులతో పొరుగు దేశాలపై భయాలు సృష్టిస్తోంది. చైనా వేగంగా తన అణు ఆయుధాల నిల్వ పెంచుకుంటోంది. దక్షిణ చైనా సముద్రం, తైవాన్ సమస్యల వల్ల అంతర్జాతీయ ఉద్రిక్తత పెరుగుతోంది. ఉత్తర కొరియా వరుస అణు పరీక్షలతో పొరుగు దేశాలను బెదిరిస్తోంది. భారత్ -పాకిస్తాన్ రెండూ అణు దేశాలు కాబట్టి నిత్యం జరిగే సరిహద్దు ఘర్షణలలో ఒక్క తప్పు నిర్ణయం జరిగితే మానవజాతే బూడిద అవుతుంది. పాకిస్తాన్ అణుబాంబు ఉన్నదనే గుడ్డి నమ్మకంతో ఏదో ఒక రకంగా మన దేశంపైకి కాలు దువ్వుతున్నది.మనం శాంతిని కోరుకుంటున్నందున పాకిస్తాన్ ఊపిరి పీల్చుకుంటుంది. కానీ ఆయుధ సంపత్తికి కొదవలేని దేశం మనది అయినా మనకు మానవజాతి సుఖశాంతులే ముఖ్యం. ఇరాన్ కూడా అణు ఆయుధాలు తయారు చేస్తుందనే అనుమానాలు ఆంక్షల నేపథ్యంలో ఇజ్రాయెల్- పాలస్తీనా మధ్య యుద్ధాలు, మధ్యప్రాచ్యంలో ఎప్పుడైనా అణుఘర్షణ మంటలు రగులుతాయన్న భయం ఉంది. ఇవన్నీ ఒకే మాట చెబుతున్నాయి: బాంబులు పడితే ఎవరూ గెలవరు, మానవజాతి మొత్తం ఓడిపోతుంది. అణు బాంబు దేశాన్ని రక్షించదు, మానవజాతిని అంతమొందిస్తుంది. ఏ దేశాన్ని పరిష్కరించాలి. మధ్యవర్తులుగా ఇతర దేశాధినేతలు, ఐక్యరాజ్య సమితి ఉండాలి .అణు బాంబులను నాశనం చేసి నిరాయుధీకరణ మార్గంలో నడవాలి. విద్య, విద్యుత్, వైద్యం, వ్యవసాయం, పరిశోధనల కోసం అణుశక్తి ఉపయోగించుకోవాలి కానీ యుద్ధం కోసం కాదు. అన్ని దేశాలు పాఠశాల స్థాయి నుంచే పిల్లలకు ప్రేమ, సహనం, శాంతి విలువలు నేర్పాలి. యువత శాంతి సైనికులుగా మారాలి తప్ప అణు సైనికులుగా కాదు. అంతర్జాతీయ సమగ్ర అణుపరీక్ష నిషేధ ఒప్పందం, అణు ఆయుధాలు వ్యాప్తి నిరోధక ఒప్పందాలు కేవలం సంతకాలకే పరిమితం కాకుండా చిత్తశుద్ధితో అమలు చేయాలి. అన్ని దేశాలలో ప్రజలు సోషల్ మీడియా, ఉద్యమాల ద్వారా అణు పరీక్షలకు వ్యతిరేక గళం వినిపించాలి. ప్రతి దేశం 'అణు ఆయుధాల రహిత ప్రపంచం' కోసం కృషి చేయాలి. అణుపరీక్షలను నిలిపివేయాలి, అణుపరీక్షలు శక్తి ప్రదర్శనకు సంకేతాలు మాత్రమే కానీ అవి మానవాళి ప్రాణాలకు శాశ్వత ముప్పు. అందుకే ఈ అంతర్జాతీయ అణుపరీక్ష వ్యతిరేక దినోత్సవం మనమంతా అస్త్రశక్తి కాదు, ఆలోచన శక్తితో మానవాళిని రక్షించుకోవాలి. యుద్ధం కాదు, శాంతి మాత్రమే భూమికి భవిష్యత్తు ఇస్తుంది అని విశ్వసించి ప్రతి దేశం అణు పరీక్షలను త్యజించి, శాంతి మార్గాన్ని ఎంచుకొని నిజమైన అభివృద్ధి సాధించాలి. అణు రహిత, భూమి శాంతి, సౌభ్రాతృత్వం నిండిన భూమిని బహుమతిగా భవిష్యత్ తరానికి అందివ్వాలి.

## భారత వాణిజ్యానికి ట్రంప్ టారిఫ్‌ల దెబ్బ



భారత ఎగుమతులపై ట్రంప్ ప్రభుత్వం విధించిన మొత్తం 50% సుంకాలు బుధవారం (ఆగస్టు 27) నుంచి అమలులోకి వచ్చిన సంగతి తెలిసిందే. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నామన్న సాకుతో భారత ఎగుమతులపై అమెరికా ప్రకటించిన 25 శాతం అదనపు సుంకాలతోపాటు ఇప్పటికే ప్రకటించిన 25% సుంకాలు మొత్తం 50 శాతం సుంకాల భారం మన ఎగుమతులపై పడింది. దీనివల్ల 47 బిలియన్ డాలర్ల విలువైన భారతీయ ఉత్పత్తులు 50 శాతం టారిఫ్‌ను ఎదుర్కొంటున్నాయి. దీనివల్ల అమెరికా మార్కెట్లో చాలా వరకు భారతీయ ఉత్పత్తులకు చోటులేకుండా పోతుందన్న ఆందోళన వాణిజ్యరంగంలో ఎక్కువగా ఉంటోంది. మనకన్నా తక్కువ సుంకాలు వర్తించే బంగ్లాదేశ్, వియత్నాం, శ్రీలంక, కాంబోడియా, ఇండోనేషియా వంటి దేశాలతో పోటీపడే పరిస్థితి ఉండకపోవచ్చు. భారత్‌పై విధించిన సుంకాల కన్నా చైనా (30 శాతం), వియత్నాం (20 శాతం). ఇండోనేషియా (19 శాతం), జపాన్ (19 శాతం) దేశాలకు సుంకాల భారం తక్కువ. అదనపు సుంకాల భారంతో 202526లో అమెరికాకు భారత ఎగుమతులు రూ. 4.34 లక్షల కోట్ల అంటే 49.6 బిలియన్ డాలర్ల మేరకు పడిపోవచ్చని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చి ఇనీషియేటివ్ (జిటిఆర్ఐ) సంస్థ అంచనాగా వెల్లడించింది. 2024 2025లో భారత్ అమెరికా మధ్య సుమారు 11.5 లక్షల కోట్ల (131.8 బిలియన్ డాలర్ల) వాణిజ్యం జరిగింది. ఇందులో భారత్ నుంచి రూ.7.57 లక్షల కోట్ల (86.5 బిలియన్ డాలర్ల) ఎగుమతులు జరగ్గా, రూ. 4 లక్షల కోట్ల (45.3 బిలియన్ డాలర్ల) మేర దిగుమతులు జరిగాయి. ప్రస్తుతం 50% టారిఫ్‌లతో భారత్ నుంచి జరిగే రూ. 5.25 లక్షల కోట్ల ఎగుమతులపై ప్రభావం పడుతుందని వాణిజ్య వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ అధిక సుంకాల కారణంగా అమెరికాలో భారత ఉత్పత్తుల ధరలు ఏకంగా 50 శాతం పెరిగిపోతాయి. గత ఏడాది భారత్ నుంచి ఎగుమతులు 91.6 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. కానీ ఈసారి అమెరికాకు 60 శాతం ఎగుమతులపై అంటే దాదాపు 60.2 బిలియన్ డాలర్ల విలువైన ఉత్పత్తుపై ప్రభావం పడుతుందని వాణిజ్యవర్గాలు పేర్కొంటున్నాయి. అయితే త్వరలో రాబోయే జిఎస్‌టి సంస్కరణలు ఈ టారిఫ్‌ల ప్రభావాన్ని భర్తీ చేయవచ్చని పిచ్ సొల్యూషన్స్ కంపెనీ బిఎంఐ గురువారం వెల్లడించింది. సుంకాలతో కొన్ని రంగాలు దెబ్బతినే అవకాశం ఉన్నప్పటికీ భారత జిడిపి వృద్ధిరేటు మాత్రం 6% పైనే ఉంటుందని బిఎంఐ అంచనా వేసింది. మన ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి తెచ్చేందుకే అమెరికా ఇటువంటి చర్యలకు దిగుతోందని ది చాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ అభిప్రాయపడింది. ఏదేమైనా మన దేశంలోని రొయ్యలు, మత్స్య పరిశ్రమ, పాడి పరిశ్రమ, వ్యవసాయ ఉత్పత్తులతోపాటు రత్నాలు, ఆభరణాలు, వస్త్రాలు, దుస్తులు, కార్పెట్లు, హస్తకళా ఖండాలు, తోలు, పాదరక్షలు తదితర చేతివృత్తులకు కూడా విపరీతమైన నష్టం ఏర్పడే పరిస్థితి కనిపిస్తోంది. 2025 ఆర్థిక సంవత్సరంలో అమెరికాకు 2.4 బిలియన్ల విలువైన రొయ్యలు ఎగుమతి అయ్యాయి. మొత్తం రొయ్యల ఎగుమతుల్లో 32.4% అమెరికాకు ఎగుమతి అవుతోంది. ప్రధానంగా విశాఖ పట్టణం కేంద్రంగా తూర్పు తీరప్రాంతాల నుంచి అమెరికాకు సుమారు రూ. 20 వేల కోట్లకు పైగా విలువైన రొయ్యలు ఎగుమతి అవుతుంటాయి. ఇప్పుడు ఈ పరిశ్రమపై తీవ్ర ప్రభావం పడుతుంది. అమెరికాకు 10 బిలియన్ డాలర్ల రత్నాలు, ఆభరణాలు ఎగుమతి అవుతుంటాయి. ఇప్పుడు ఇందులో సగానికి సగం తగ్గిపోవచ్చు. ముంబై, సూరత్ వేదికగా ఉన్న రత్నాలు, ఆభరణాల పరిశ్రమల నుంచి రూ. 87వేల కోట్ల విలువైన ఉత్పత్తులు అమెరికాకు ఎగుమతి అవుతుంటాయి. 2025 ఆర్థిక సంవత్సరంలో భారత్ నుంచి 10.8 బిలియన్ల విలువైన వస్త్రాలు, దుస్తులు అమెరికాకు ఎగుమతి అయ్యాయి. భారత దేశ దుస్తుల ఎగుమతుల్లో అమెరికా వాటా 35 శాతంగా ఉంటోంది. తమిళనాడు, ఢిల్లీ, కర్ణాటకల నుంచి ఎగుమతి అయ్యే రూ. 95 వేల కోట్ల వస్త్రాల ఎగుమతులు దెబ్బతినే ప్రమాదం ఉంది. సుంకాలు 13.9 శాతం నుంచి 63.9 శాతానికి పెరగడంతో తిరుప్పూర్, నోయిడాగురుగ్రామ్, బెంగళూరు, లూథియానా, జైపూర్‌ల్లో వస్త్రపరిశ్రమలపై తీవ్రప్రభావం పడుతుంది. తిరుప్పూర్, నోయిడా, సూరత్‌లోని దుస్తుల తయారీ సంస్థలు అప్పుడే ఉత్పత్తిని నిలిపివేశాయి. 2025లో అమెరికాకు భారత్ నుంచి 1.2 బిలియన్ల విలువైన కార్పెట్లు ఎగుమతి అయ్యాయి. అమెరికాలో భారత్ కార్పెట్ల ఎగుమతులు 58.6 శాతం వాటాను కలిగి ఉన్నాయి. దీనివల్ల మీర్జాపూర్, శ్రీనగర్‌ల్లో చేతివృత్తులకు ముప్పు తప్పదు. హస్తకళల ఉత్పత్తులు అమెరికాకు దాదాపు 40 శాతం ఎగుమతి అవుతుంటాయి. 2025లో అమెరికాకు 1.6 బిలియన్ డాలర్ల విలువైన హస్తకళల ఉత్పత్తులు ఎగుమతి అయ్యాయి. జోథ్‌పూర్, జైపూర్, మురాదాబాద్, సహారన్‌పూర్‌ల్లోని హస్తకళల పరిశ్రమలకు నష్టం కలుగుతుంది. అమెరికాకు భారత్ నుండి దాదాపు 1.2 బిలియన్ డాలర్ల విలువైన తోలు, పాదరక్షల ఎగుమతులు అవుతుంటాయి. ఇప్పుడు ఆగ్రా, కాన్పూర్, తమిళనాడులోని అంబూర్ రాణిపేట్ పరిశ్రమలు దెబ్బతింటాయి. ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం (బిటిఎ)పై స్పష్టత వచ్చేవరకు ఉత్పత్తిని నిలిపివేస్తామని, సిబ్బందిని తగ్గించుకుంటామని తోలు, పాదరక్షల పరిశ్రమ వర్గాలు వెల్లడించాయి. భారతదేశం నుంచి 6 బిలియన్ డాలర్ల విలువైన బాస్మతి బియ్యం, సుగంధ ద్రవ్యాలు, ఇతర వ్యవసాయ ఉత్పత్తులు అమెరికాకు ఎగుమతి అవుతుంటాయి. ఇప్పుడు ఈ ఎగుమతులు సగానికి సగం తగ్గిపోవచ్చు. దీనివల్ల పాకిస్తాన్, థాయ్‌లాండ్, వియత్నాం, కెన్యా, శ్రీలంక, అమెరికా డిమాండ్లను చేజిక్కించుకోవచ్చు.

## టిఎంసి ఎంపి మహువా మొయిత్రాపై ఎఫ్ఐఆర్



రాయ్‌పూర్ : కేంద్ర హెూంమంత్రి అమిత్‌షాపై అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలపై తృణమూల్ కాంగ్రెస్ ఎంపి మహువా మొయిత్రాపై ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పోలీసులు ఆదివారం తెలిపారు. స్థానిక నివాసి గోపాల్ సమంటో ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా, శనివారం మానా పోలీస్ స్టేషన్‌లో మెయిత్రాపై బిఆర్ఎస్ (బిఆర్ఎస్) సెక్షన్లు 196,197ల కింద కేసు నమోదు చేసినట్లు ఒక అధికారి పేర్కొన్నారు. గత గురువారం పశ్చిమబెంగాల్‌లోని నాడియా జిల్లాలో జరిగిన ఒక కార్యక్రమంలోమహు వా మొయిత్రా మాట్లాడుతూ.. సరిహద్దు భద్రతపై మోడీ ప్రభుత్వం తన బాధ్యతలను విస్మరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే ఆ కార్యక్రమంలో ఆమె అమిత్‌షాపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని గోపాల్ సమంటో ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ వ్యాఖ్యలు రాజ్యాంగవిరుద్ధమని అన్నారు. 1971లో రాయ్‌పూర్‌లోని మానా క్యాంప్ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో బంగ్లాదేశ్ శరణార్థులు స్థిరపడ్డారని, మొయిత్రా ప్రకటన వారిలో భయాన్ని సృష్టించిందని అన్నారు. ఇటువంటి వ్యాఖ్యలు ఆ శరణార్థులపై ఇతర వర్గాల్లో ఆగ్రహాన్ని రేకెత్తించే అవకాశం ఉందని అన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై మాజీ మంత్రి ఫైర్!



**అమరావతి,:** వైస్సార్సీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. స్టీల్ ప్లాంట్ కోసం అన్నీ చేశామని చెప్పుకునే వారు.. నిజం అయితే వేలాది మంది స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల మధ్య విజయోత్సవాలు జరుపుకోవాల్సిందని ప్రశ్నించారు. అప్పట్లో అర్జీలు తీసుకోవటానికి విశాఖకు వెళ్లామని చెబుతున్నారు, అయితే ఇప్పుడు ఎందుకు వెళ్లడం లేదని ఎద్దేవా చేశారు. కనీసం విజయవాడలో కూడా అర్జీలు తీసుకోవడం లేదని విమర్శించారు. రాజకీయ స్ట్రాటజీ కోసం ఏమైనా చేస్తారని మండిపడ్డారు. నోవాటెల్ హెూటల్ కు ఎందుకు వెళ్లారని, ఎందుకు వచ్చారని ప్రశ్నించారు. ప్రధానికి ఫోన్ చేసి మాట్లాడతానని, అమిత్ షాను "అమిత్ భాయ్" అని పిలిచేంత సాన్నిహిత్యం ఉందని చెబుతున్న పవన్ కళ్యాణ్, నిజంగా విశాఖ ఉక్కు ప్లాంట్‌కి ఒక మైన్ అలాట్ చేయించవచ్చని పేర్ని నాని వ్యాఖ్యానించారు. మోడీ, అమిత్ షా దగ్గర ఇంత చనువు ఉంటే ప్రజల అవసరాలను తీర్చలేరా అని ప్రశ్నించారు. 42 విభాగాల ప్రైవేటీకరణ టెండర్లను రద్దు చేయించే ధైర్యం మీకుందా అని నిలదీశారు. గతంలో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకుంటామన్నారు. కానీ, ఇప్పుడు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. మీ ఇద్దరు ఎంపీలతో చెలరేగి పోవచ్చుకదా అన్నారు. స్టీల్ ప్లాంట్ కోసం పవన్ కళ్యాణ్ ఒక మైన్ తెప్పించమని డిమాండ్ చేశారు. అంతేకాకుండా, రైతులకు యూరియా అందించమని కోరారు. యూరియా లేక రైతులు విలవిల్లాడుతున్నారని, గత ఐదేళ్లలో రైతులు ఇలా రోడ్డెక్కలేదని గుర్తు చేశారు. అప్పట్లో వచ్చిన ఎరువులు, విత్తనాలు టీడీపీ వాళ్లు అమ్ముకున్నారని విమర్శించారు. యూరియా కోసం మోడీ, అమిత్ షాలకు ఫోన్ చేయవచ్చుకదా అని ప్రశ్నించారు. మీటింగులలో అనవసరపు ఉపన్యాసాలు ఎవరికీ అవసరం లేదని, మీ నియోజకవర్గంలో రైతులు యూరియా కోసం రోడ్డెక్కినా పట్టించుకోవడంలేదని తీవ్రంగా విమర్శించారు. న్యూట్రలిస్ట్, లెఫ్టిస్ట్, రైటిస్ట్ అన్న మీరు ఇప్పుడు యూనివర్సలిస్ట్ అంటున్నారని ఎద్దేవా చేశారు. దళితులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని నిలదీశారు. జనసేన కార్యకర్తలను సర్దుకోవాలని చెప్పే పవన్ కళ్యాణ్, నిజంగా మీరు సర్దుకున్నారా అని ప్రశ్నించారు. మీ అన్నయ్యను ఎమ్మెల్సీ చేసి, రేపు మంత్రిని చేస్తారని ఆరోపించారు. ఎక్కడికెళ్లినా జెండాలు మోపించడం తప్ప సర్దుకోవడం మీకు రాదని దుయ్యబట్టారు. నాదెండ్ల మనోహర్, దుర్గేష్‌లు మంత్రి పదవులు తీసుకోకుండా సర్దుకోవచ్చు కదా అని ప్రశ్నించారు. చివరగా, మీ వల్ల రాష్ట్రానికి ఒరిగిందేమిటో ఒకసారి చర్చించుకోవాలని పేర్ని నాని వ్యాఖ్యానించారు.

## సిరిసిల్ల వరద బాధితులకు రూ.10 లక్షల సాయం..
## కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రకటన



**హైదరాబాద్, :** అకాల వర్షాలు, వరదలతో నష్టపోయిన జిల్లాల ప్రజలను ఆదుకోవాలంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు ఇచ్చిన పిలుపు మేరకు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పందించారు. ఆకాల వర్షాలతో నష్టపోయిన సిరిసిల్ల జిల్లా ప్రజలను ఆదుకునేందుకు రూ.10 లక్షల రూపాయలను అందజేయనున్నట్లు ప్రకటించారు. ఎంపీ లాడ్స్ నిధుల నుండి ఈ మొత్తాన్ని సంబంధిత సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కు త్వరలోనే అందజేయనున్నట్లు పేర్కొన్నారు. కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంతోపాటు ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. ఆకాల వర్షాలతో సిరిసిల్ల జిల్లాలో భారీ ఎత్తున నష్టం సంభవించిందన్నారు. రైతులకు పెద్ద ఎత్తున పంట నష్టం సంభవించిందని, పలువురు నిరాశ్రయులయ్యారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎంపీ లాడ్స్ నిధుల మొత్తాన్ని సిరిసిల్ల జిల్లా బాధితులను ఆదుకునేందుకు జిల్లా కలెక్టర్ ద్వారా ఖర్చు చేయనున్నట్లు పేర్కొన్నారు.

## దేశవ్యాప్తంగా బీసీ రిజర్వేషన్ల అమలుకు కాంగ్రెస్ కృషి చేస్తుంది



**హైదరాబాద్, :** రిజర్వేషన్ ల అమలుకోసం 50 శాతం నిబంధన ఎత్తివేస్తూ బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసినందుకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ చర్యలను సమాజం సంపూర్ణంగా స్వాగతించాలని ఆయన ఆకాంక్షించారు.అన్ని రకాలుగా సాంకేతిక, న్యాయ, రాజకీయ అంశాలన్నీ పరిగణలోకి తీస్కొని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీ లో ఏకగ్రీవంగా బిల్లు చేయడం పట్ల ఆయన ఆనందాన్ని వ్యక్తం చేశారు. బిల్లు కోసం అన్ని రకాల చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు, మంత్రి వర్గ ఉప సంఘానికి బిల్లుకు మద్దతు తెలిపిన ప్రతిపక్ష నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బీసీ వాటా ప్రకారం రాజకీయ అవకాశాలు కల్పించాలని మొదటి నుంచి ఆకాంక్షిస్తున్న ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆశయాలు తెలంగాణ లో నెరవేర బోతున్నాయని ఇది మంచి పరిణామమని ఆయన అన్నారు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే సారధ్యంలో ఈ బిసి రిజర్వేషన్లు దేశవ్యాప్తంగా అమలు అయ్యేలా తెలంగాణ నుబచే అడుగులు పడతాయని అన్నారు. ఇది దేశవ్యాప్తంగా అమలు అయ్యేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని అన్నారు..

## పెన్షన్లపై పాలకుల మడతపేచీ



భారత ప్రధాని గతవారం బీహార్ సభలో మాట్లాడుతూ పదవీచ్యుతి నూతన బిల్లు చట్టం సందర్భంగా ప్రజాప్రతినిధులను ప్రభుత్వ ఉద్యోగితో పోల్చి చిరుద్యోగి అరెస్టయి కేవలం 48 గంటలపాటు జైల్లో ఉంటే సస్పెండ్ చేసే నిబంధన ఉన్నప్పుడు ప్రజాప్రతినిధులు 30 రోజులు జైల్లో ఉంటే పదవినుండి ఎందుకు తొలగించకూడదు అని ప్రతిపక్షాలకు ప్రశ్నించిన విషయం ప్రజలు గమనించే ఉంటారు. అదే సమయంలో మరొక ప్రశ్న ప్రతి ఉద్యోగికి తలెత్తి ఉండవచ్చు! ఇదే పెన్షన్ విషయంలో ప్రజాప్రతినిధితో ఉద్యోగికి ఎందుకు పోల్చరు? రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకుంటూ ప్రభుత్వం కోసం 30 ఏళ్ల పాటు సేవ చేసిన ఉద్యోగికి లేని పెన్షన్ 3 ఏళ్ళు కూడా సరిగ్గా పని చేయని ఎంపి, ఎంఎల్ఎకి పెన్షన్ ఇవ్వడం సబబా! ప్రజాప్రతినిధులకో న్యాయం, ప్రభుత్వ ఉద్యోగులకో న్యాయమా? కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రధానికి, రాష్ట్ర ముఖ్యమంత్రికి ఈ విషయంలో ఆలోచించాల్సిన అవసరం లేదా? ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడం వారి బాధ్యత కాదా? తెలంగాణ ఎంప్లాయిస్ జాక్ (టిజిఇజెఎసి) సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా ప్రకటించి ఉద్యోగుల 63 వివిధ డిమాండ్లను సాధించడానికి దశలవారీ ఉద్యమాలను ఉధృతం చేస్తున్న నేపథ్యంలో పెన్షన్ గురించి ఆలోచించాల్సిన ఆవశ్యకత హామీనిచ్చిన ప్రభుత్వంపై ఎంతైనా ఉంది. ఏ చదువు లేకపోయినా, ఎన్ని కేసులున్నప్పటికీ, రాజకీయ నాయకుల అండదండలతో, ధనబలంతో కేవలం ఒకే ఒకసారి ఎంపి, ఎంఎల్ఎ, ఎంఎల్‌సి లాంటి ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన వారు ఐదు సంవత్సరాలు కాదు, కేవలం ఒక్కరోజు మాత్రమైనా పదవిలో ఉండి ఉంటే, వీరికి కోట్ల వ్యాపారం ఉన్నప్పటికీ వీరికి జీవితాంతం పెన్షన్ ఇచ్చే చట్టాలు తమకు అనుకూలంగా తయారు చేసుకొని, 61 ఏళ్ళ వయసు వచ్చే వరకు ఉద్యోగ సేవ చేసిన ప్రభుత్వ ఉద్యోగికి ఉన్న పెన్షన్ లేకుండా చేసి, చట్టాన్ని మార్చి ఒపిఎస్‌ను సిపిఎస్ ల మార్చడం సమానత్వమా? ఇది ఉద్యోగుల పట్ల ద్రోహం కాదా? పెన్షన్ ఇచ్చే ఆచారం ఈనాటిది కాదు. స్వాతంత్ర్యానికి కన్నా ముందే బ్రిటిష్ రాజ్యమే ప్రారంభించిన మూలాలున్నాయి. 1924లో పౌర సంస్థలపై రాయల్ కమిషన్ భారతదేశంలో పని చేస్తున్న తన నియామకాలకు పదవీ విరమణ తర్వాత సగం జీతం పెన్షన్‌గా ఇవ్వాలని బ్రిటిష్ ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ఒపిఎస్ (పాత పెన్షన్స్ పథకం) మూలాలు బ్రిటిష్ రాజ్యం నుండే కలిగి ఉన్నందువలన భారత ప్రభుత్వ చట్టం 1935 స్వీకరించడం వలన పూర్వకాలంనుండే ఉద్యోగుల సేవకు ప్రతిఫలంగా విరమణ అనంతరం వారి కుటుంబానికి జీతంలో సగం, దశలవారీగా మారుతూ ఆర్థిక చేయూత వచ్చేది. కానీ కేంద్రప్రభుత్వం ఆర్థికభారం తగ్గించడానికనే కారణంతో కేవలం ఉద్యోగస్థులనే దృష్టిలో ఉంచి 2004 జనవరి 1 నుండి ప్రభుత్వ ఉద్యోగులకు నూతన పెన్షన్ పథకం (ఎన్‌పిఎస్)ను అమల్లోకి తెచ్చారు. ఇందులో భాగంగా పాత పెన్షన్(ఒపిఎస్) స్కీమ్‌ను రద్దు చేసి కాంట్రీబ్యూటరీ స్కీమ్ (సిపిఎస్)ను అమల్లోకి తెచ్చారు. తెలుగు రాష్ట్రాల్లో 2004, సెప్టెంబర్ 1 నుండి అమలైంది. దీని అమలుకోసం కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి తెచ్చినప్పటికీ రెండు రాష్ట్రాలైన పశ్చిమ బెంగాల్, త్రిపుర మాత్రం పాత పెన్షన్ స్కీమ్‌ను వెంటనే రద్దు చేయకుండా కొనసాగించాయి. అదే విధంగా ఒపిఎస్‌ను ముందు రద్దు చేసిన రాష్ట్రాలు హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్, జార?ండ్, చత్తీస్‌గఢ్ వంటివి ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు తిరిగి ఒపిఎస్ పాత పెన్షన్‌ను అమలు చేసారు. తెలంగాణలో కూడా ఉద్యోగుల పాత పెన్షన్ (ఒపిఎస్) ను అమలు చేయాలనీ గతంలో ప్రతిపక్షంలో ఉన్న పార్లమెంట్ సభ్యులు, ప్రస్తుత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అప్పట్లోనే డిమాండ్ చేసారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పాతపెన్షన్‌ను పునరుద్ధరిస్తామని ఎన్నికల వాగ్దానం చేసారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కూడా 2023 ఎన్నికల మేనిఫెస్టోలో మొదటి పాయింట్‌లోనే సిపిఎస్‌ను రద్దు చేసి ఒపిఎస్‌ను అమలు చేస్తామని ఉద్యోగులకు మాటిచ్చారు. కాంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌లో ఇటు ఉద్యోగులు ప్రతి నెలా జీతంలో 10%, అటు ప్రభుత్వం 10% వంతున జమ చేసి భవిష్యత్ ఆధారిత ప్రయోజనం కోసం మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టి పదవీ విరమణ సమయంలో ఉన్న మార్కెట్ విలువను బట్టి ఉద్యోగికి అందులోనుండి కేవలం 60% మాత్రమే అందిస్తారు. ఇందులో మళ్లీ ఆదాయపు పన్ను, జిఎస్‌టి ఉంటుంది. మిగిలిన 40% ఇన్సూరెన్స్ కంపెనీలో ఏదో ఒక ప్లాన్ తీసుకోని అందులో నుండి ఏడాదికి కేవలం 6 శాతం వరకు పెన్షన్ రూపంలో వస్తుంది. మొత్తానికి సిపిఎస్ పెన్షన్ ఖచ్చితంగా ఇంత వస్తుందని భరోసా లేదు. పైగా అప్పటి మార్కెట్ విలువల్లో తేడాలు వస్తే గనుక ఉద్యోగి కొంత మేరకు నష్టపోవచ్చు! ఈ విధమైన గ్యారంటీ లేని పెన్షన్ వద్దని దేశంలోని ఉద్యోగస్థులందరూ ఎంత మొత్తుకున్నప్పటికి కేంద్ర ప్రభుత్వం, కొన్ని రాష్ట్రాలు ఆర్థిక భారం అనే సాకుతో సిపిఎస్ ను రద్దు చేయడం లేదు. ఎన్నికలప్పుడు ప్రకటించే కోట్ల రూపాయల ఉచితాలు ఆర్థిక భారం కావా? కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో వాగ్దానం చేసిన మేనిఫెస్టోలోని అంశాలైన నూతన పిఆర్‌సి, డిఎలు, హెల్త్‌కార్డులు (ఇహెచ్ఎస్), పెండింగ్ బిల్లులు, 317 బాధితులు, బదిలీలు, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ ఇలా అనేక వాగ్దానాలున్నాయి. ఐదు డిఎలలో కనీసం మూడు ఇస్తారని భావిస్తే కేవలం ఒకటి మాత్రమే ఇచ్చి ఉద్యోగుల ఆశలపై నీళ్లు చల్లారు. పదవీవిరమణ పొందుతున్న వారు బెనిఫిట్స్ పొందలేక రోడ్డునెక్కే పరిస్థితి నెలకొంది. పిఆర్‌సి పాతాళంలోకి వెళ్ళింది. పాత పెన్షన్ మాట పాతదైపోయింది. మూడు నెలల క్రితం కనీసం నిరసన తెలుపుదాం అనే సమయంలోనే ఉద్యోగస్థుల కన్నా ముందే సిఎం స్పందించి నన్ను కోసినా సరే పైసల్ లేవని అసహనం వ్యక్తం చేయడంతో ఉద్యోగ సంఘ నాయకులు ప్రభుత్వానికి సహకరిద్దామని వారి డిమాండ్‌లతో పాటు నిరసన కార్యక్రమాలకు విరామమిచ్చి ప్రభుత్వానికి సహకరించారు. తరువాత వివిధ మంత్రులు అధికారులతో ఏర్పడ్డ ఉపసంఘం పలు దఫాలుగా జరిపిన చర్చల్లో కాలయాపన తప్ప ఎలాంటి ఫలితం లేకుండాపోయింది. తెలంగాణలోని టిజిఒ, టిఎన్‌జిఒ, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సంఘాలు కాంగ్రెస్ ప్రభుత్వమంటే మన ప్రభుత్వమే అనుకొని ఆశతో కొన్ని ముఖ్యమైన డిమాండ్ లను అయినా అమలు చేస్తుందనుకొని ఇప్పటివరకు ఎంతో ఓపికతో ఉన్నారు. గత ప్రభుత్వ కాలంలో ఉద్యోగులు ఎన్నో నిరసనలు, ధర్నాలు చేపట్టారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 2 ఏళ్ళు కావస్తున్నా ఇప్పటివరకు ఉద్యోగ సంఘాలు ఎలాంటి నిరసనలు చేయలేదు. కానీ వివిధ సంఘాల సభ్యులు, ఉద్యోగస్థులు నిరాశతో, అసహనానికి గురవుతూ వ్యతిరేక గళం పెరగడంతో తప్పని పరిస్థితుల్లో టిజిఇజెఎసి నాయకులు మళ్లీ దశలవారీగా వివిధ ఉద్యమాలను చేపట్టబోతున్నారు.

## నీతిమంతమైన రాజకీయాలకోసం నికార్సయిన బిల్లు



మన దేశంలో రాజకీయ నాయకులు ఎప్పుడూ నీతిగా, జవాబుదారీగా ఉండాలని మనమంతా కోరుకుంటాం కదా? కానీ, కొన్ని సందర్భాల్లో చట్టంలోని లోటుపాట్లు ఈ నీతిని అడ్డుకున్నాయి. ఈ నేపథ్యంలోనే రాజ్యాంగ (130వ సవరణ) బిల్లు, 2025, పార్లమెంటులో ప్రవేశపెట్టబడింది. ఈ బిల్లు ఒక సరళమైన, శక్తివంతమైన ఆలోచనను ముందుకు తెస్తోంది. -ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, మంత్రుల వంటి ఎన్నికైన నాయకులపై తీవ్రమైన క్రిమినల్ ఆరోపణలు ఉంటే, వారు అరెస్టు అయినప్పుడు వారి పదవుల నుండి తప్పుకోవాలి. ఈ బిల్లు మన రాజకీయాల్లో సమగ్రతను, జవాబుదారీతనాన్ని పెంచడమేకాక, యోగ్యత ఆధారంగా నాయకులను ముందుకు తీసుకొచ్చే ఆరోగ్యకరమైన పోటీని ప్రోత్సహిస్తుంది. ఈ చట్టం ఎందుకు అవసరమో, ఇది మన రాజకీయ వ్యవస్థను ఎలా మెరుగుపరుస్తుందో కాస్త చూద్దాం. ఈ బిల్లు ఏం చెబుతోంది? ఈ బిల్లు స్పష్టమైన నియమాన్ని ప్రతిపాదిస్తోంది. ఒక మంత్రి లేదా ఎన్నికైన నాయకుడు 30 రోజుల పాటు అరెస్టులో లేదా డిటెన్షన్లో ఉంటే, 31వ రోజున బెయిల్ మంజూరు కాకపోతే వారు తమ పదవిని వదిలేయాలి. ఇప్పటివరకూ మన చట్టాల్లో ఇలాంటి స్పష్టత లేదు. జైలులో ఉన్నా కూడా కొందరు నాయకులు ఫైళ్లపై సంతకాలు చేస్తూ, ఆదేశాలు జారీ చేస్తూ పదవుల్లో కొనసాగారు. ఇది సరికాదని, నీతి ప్రమాణాలను పాటించే నాయకత్వం అవసరమని ఈ బిల్లు చెబుతోంది. అయితే, ఈ బిల్లు ఒక ముఖ్యమైన విషయాన్ని కూడా స్పష్టం చేస్తోంది-. అరెస్టు అయిన నాయకుడు తన శాసనసభ లేదా పార్లమెంటు సభ్యత్వాన్ని కొనసాగించవచ్చు. కానీ వారి కార్యనిర్వాహక అధికారాలు తొలగించబడతాయి. అంటే, వారు తమ నియోజకవర్గ ప్రజలను ప్రతినిధీకరించడం కొనసాగించవచ్చు. కానీ ప్రభుత్వ నిర్ణయాల్లో పాలు పంచుకోలేరు. ఇది ఉప ఎన్నికల అవసరాన్ని తగ్గిస్తుంది, అదే సమయంలో నాయకుడి జవాబుదారీతనాన్ని నిర్ధారిస్తుంది. ఈ బిల్లు ఎందుకు అవసరం? దేశంలో గతంలో, ఇటీవల కొన్ని రాజకీయ సంఘటనలు ఈ చట్టం అవసరాన్ని స్పష్టంగా చూపించాయి. ఉదాహరణకు, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు లిక్కర్ పాలసీ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్టు చేసిన సంగతి మనందరికీ తెలిసిందే. కేజ్రీవాల్ జైలులో ఉన్నప్పుడు కూడా ముఖ్యమంత్రిగా కొనసాగారు. కానీ సుప్రీం కోర్టు బెయిల్ షరతులు వారు కార్యాలయంలో పనిచేయడం లేదా ఫైళ్లపై సంతకం చేయడం అసాధ్యం చేశాయి. ఇది ఒక ముఖ్యమంత్రి జైలు నుండి పరిపాలన చేయడం సాధ్యమా అనే చర్చను లేవనెత్తింది. మరో వైపు, జార?ండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ మనీలాండరింగ్ ఆరోపణలపై అరెస్టు కాకముందే రాజీనామా చేసి, చంపై సోరెన్‌ను తన వారసుడిగా నియమించారు. ఈ చర్య వారి పార్టీ, జార?ండ్ ముక్తి మోర్చా, సునాయాసమైన పరివర్తనను నిర్ధారించింది. ఇంకో చారిత్రక ఉదాహరణ బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్. 1997లో ఫోడర్ స్కామ్ కేసులో అరెస్టు వారెంట్ జారీ కాగానే ఆయన రాజీనామా చేసి, తన భార్య రబ్రీ దేవిని ముఖ్యమంత్రిగా నియమించారు. ఈ సంఘటన వంశపారంపర్య రాజకీయాలకు ఒక ఉదాహరణగా నిలిచింది. కానీ చట్టపరమైన స్పష్టత లేకపోవడం వల్ల ఇలాంటి ఏర్పాట్లు సాధ్యమయ్యాయి. ఈ సంఘటనలు ఒక స్పష్టమైన చట్టం అవసరాన్ని హైలైట్ చేస్తాయి. నాయకుడు చట్టపరమైన సమస్యల్లో చిక్కుకున్నప్పుడు వారి పాత్ర, పార్టీ వారసత్వం గురించి స్పష్టమైన నియమాలు ఉండాలి. ఈ బిల్లు ఆ లోటును పూరించడానికి వచ్చింది. రాజకీయాల్లో నీతి, ఆరోగ్యకరమైన పోటీ మనం ఒక సాధారణ ఉద్యోగిని ఊహించుకుందాం. ఒకవేళ ఆ ఉద్యోగి తీవ్రమైన నేరారోపణలు ఎదుర్కొంటే, వారు తమ ఉద్యోగాన్ని కోల్పోతారు కదా? మరి, ఎన్నికైన నాయకులకు అదే నియమం ఎందుకు వర్తించకూడదు? ఈ బిల్లు ఈ ప్రశ్నకు సమాధానం ఇస్తోంది. ఇది రాజకీయ నాయకులను ఉన్నతమైన ప్రమాణాలకు కట్టుబడేలా చేస్తుంది. అవినీతికి ఆస్కారం లేని వాతావరణాన్ని సృష్టిస్తూ, యోగ్యత ఆధారంగా నాయకులను ముందుకు తెస్తుంది. ఇది రాజకీయాల్లో ఆరోగ్యకరమైన పోటీని పెంచుతుంది, ఎందుకంటే నీతిగల, సమర్థమైన నాయకులకు అవకాశాలు ఎక్కువగా లభిస్తాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇటీవల ఒక సభలో మాట్లాడుతూ ఒక సాధారణ ఉద్యోగి తన ఉద్యోగాన్ని కోల్పోయే పరిస్థితిలో, నాయకులు కూడా అదే జవాబుదారీతనాన్ని చూపించాలి అని అన్నారు. ఈ బిల్లు ఆ ఆలోచనను చట్టరూపంలో తీసుకొస్తోంది. ఇది నాయకులు జవాబుదారీతనం లేకుండా పదవుల్లో కొనసాగకుండా చూస్తుంది. రాజ్యాంగ (130వ సవరణ) బిల్లు, 2025, మన రాజకీయ వ్యవస్థలో నీతిని, పారదర్శకతను బలోపేతం చేసే ఒక చారిత్రక అడుగు. ఇది అవినీతిని ఎదుర్కోవడమే కాక, యోగ్యత ఆధారంగా నాయకత్వాన్ని ప్రోత్సహిస్తుంది. ఆరోగ్యకరమైన రాజకీయ పోటీని పెంపొందిస్తుంది. ఈ బిల్లు ద్వారా భారతదేశం మరింత పారదర్శకమైన, నీతియుతమైన రాజకీయ వ్యవస్థ వైపు పయనిస్తోంది. ఇది మన ప్రజాస్వామ్యానికి కొత్త బలాన్ని చేకూరుస్తుంది. మన నాయకులు నీతిగా ఉండాలని, మన ప్రజాస్వామ్యం సమర్థంగా నడవాలని కోరుకునే ప్రతి ఒక్కరూ ఈ బిల్లుకు మద్దతు ఇవ్వాలి.

## రుతుపవనాల విధ్వంసం ఆపలేమా?



ఉత్తరాది రాష్ట్రాలు జలప్రళయంతో విలవిల్లాడుతున్నాయి. ఉత్తరాఖండ్‌లోని రుద్రప్రయాగ్, చమోలీ జిల్లాల్లో కుంభవృష్టి అనేక గ్రామాలను ముంచెత్తుతోంది. ఉత్తరాఖండ్‌లో తాజాగా మరోసారి క్లౌడ్‌బర్స్ సభవించింది. అనేక చోట్ల ఇళ్లుకూలి అనేకమంది ప్రాణాలు కోల్పోయారు. హిమాచల్‌ప్రదేశ్, జమ్మూకశ్మీర్ రాష్ట్రాల్లో అనేక జిల్లాలకు సంబంధాలు తెగిపోయాయి. జమ్మూకశ్మీర్‌లో ఇప్పటివరకు 40 మంది ప్రాణాలు కోల్పోయారు. శ్రీనగర్, అనంత్‌నాగ్‌ల్లో నదులు ప్రమాదస్థాయిని మించి ఉప్పొంగడంతో, గండ్లుపడి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పంజాబ్‌లో గ్రామాలన్నీ జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. వ్యవసాయ భూములు అదృశ్యమయ్యాయి. దేశ రాజధాని ఢిల్లీలో కూడా భారీ వర్షపాతం నమోదైంది. యమునా నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. నైరుతి పవనాల ప్రభావం తీవ్రంగా ఉంటోంది. ఆగస్టులో మేఘ విస్ఫోటంతోనే వర్షాలు ప్రారంభమయ్యాయి. హిమాలయ పర్వత వాలు ప్రాంతాలు ఒరిగిపోయాయి. మైదానప్రాంతాల్లో గట్లు దెబ్బతిన్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. తక్కువ సమయాల్లో ఎడతెరిపిలేని కుంభవృష్టి స్థానిక నేలకోతను పెంచుతుంది. కొండచరియలు విరిగిపడి సమీప నివాసాలను ధ్వంసం చేస్తున్నాయి. ఇలాంటి సందర్భాల్లో ఉపశమనం అనేది కేవలం ప్రతిచర్యాత్మక చర్యలకే పరిమితం కాకూడదు. కేంద్రీకృత జ్ఞానం అవసరం. విధ్వంసకర వర్షపాతం ఇప్పుడుపునరావృతమయ్యే ప్రమాదం ఉంది. ఈ మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నివారణ వ్యూహాల కోసం అధికంగా ఖర్చు చేయడం తప్పనిసరి. అటువంటి చర్యలను అమలు చేయలేని అత్యవసర పరిస్థితులుగా పరిగణించే వైఖరిని కొనసాగించడమంటే ఇప్పటికే అందుబాటులో ఉన్న ఆధారాలను తిరస్కరించడమే అవుతుంది. గత ప్రకృతి వైపరీత్యాల అనుభవాల నుంచి నేర్చుకున్నప్పటికీ వాటిని విస్మరించి ప్రతి విపత్తును అసాధారణమైనదిగా పరిగణించడం పరిపాటవుతోంది. కొండచరియలు విరిగి పడడానికి 51% అనువైన ప్రాంతం ఉత్తరాఖండ్ అని వాడియా ఇన్‌స్టిట్యూట్ అధ్యయనంలో తేలింది. పర్యావరణ సున్నిత ప్రాంతాలపై జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధ్యయనంలో దేశంలోని 16 రాష్ట్రాలు, హిమాలయ రీజియన్ లోని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు, ఈశాన్యంలోని హిమాలయ పర్వత దిగువ భాగాలు, పశ్చిమ కనుమలు ఇవన్నీ కొండచరియలు విరిగిపడే ప్రాంతాలుగా గుర్తించింది. రోడ్లు, రైల్వే ప్రాజెక్టుల నిర్మాణాలు, ఎలాంటి ప్రణాళిక లేకుండా సాగించే కొండ క్వారీ పనులు కొండచరియలు విరిగిపడడానికి కారణమవుతున్నాయని హెచ్చరించింది. హిమాలయ పర్వత ప్రాంతాల్లో 2015 నుంచి 2018 మధ్యకాలంలో 10.76 మిలియన్ చెట్లను కూల్చివేశారు. ఆ లోటు భర్తీ ఇప్పటికీ కాలేదు. దీంతో కొండలపై ఉన్న సారవంతమైన మట్టి వర్షాలకు కొట్టుకుపోయి, కొండచరియలు వదులవుతున్నాయి. దీంతోపాటు పంట పొలాల్లోకి, ఇళ్లలోకి బురద ప్రవాహంలా వచ్చిచేరుతోంది. ఎన్నో ప్రాణాలు జలసమాధి అవుతున్నాయి. ఇవన్నీ స్వయం కృతాపరాధాలే. పర్యావరణ సున్నితమైన హిమాలయ రాష్ట్రాల్లో కొండవాలు ప్రాంతాలు అత్యంత బలహీనమైనవని, వాటిని తిరిగి పొందలేమని ఎన్ని హెచ్చరికలు పర్యావరణ శాస్త్రవేత్తలు చేసినా అటవీ నిర్మూలన, రోడ్ల వెడల్పు నిర్మాణాలు చేపట్టడం జరుగుతోంది. కొండవాలు ప్రాంతాలను బలహీనం చేస్తున్నారు. దీంతో పరీవాహక సామర్థ్యం కుదించుకుపోయి ఆనకట్టల్లో పూడిక పేరుకుపోతోంది. వరదలతో దిగువ ప్రవాహాలు పెరుగుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు అదే పనిగా సంభవిస్తున్నా ముందస్తు హెచ్చరికలు, పల్లపు ప్రాంతాలను ఖాళీ చేయించడం వంటి వ్యవస్థలు ఇంకా సరిగ్గా అభివృద్ధి చెందలేదు. ఈ హెచ్చరికలు క్షేత్రస్థాయిలో ప్రజలకు సరిగ్గా అందడం లేదు. నష్టం సంభవించినప్పుడు రిలీఫ్ ఏజెన్సీలు స్పందిస్తుంటాయి. కానీ ఒక క్రమపద్ధతిలో చర్యలు చేపట్టడం కానీ, ముందుగా అవసరమైన సరఫరాలు సిద్ధం చేయడం కానీ, సామాజక పరంగా సన్నాహాలు కానీ లోపభూయిష్టంగా ఉంటున్నాయి. వాతావరణాన్ని తట్టుకునే మౌలిక సదుపాయాల గురించి ఆలోచించకుండా రాష్ట్రాలు, కేంద్రం అత్యవసరంగా రోడ్డు నిర్మాణాలను, నగరాల విస్తీకరణాన్ని చేపడుతున్నాయి. ఇతర అవసరాల కోసం అడవులను నరికివేస్తున్నారు. మళ్లీ ఆ లోటు భర్తీగా కొత్తగా అడవుల పెంపకాన్ని చేపట్టడం లేదు. పునరావాస చర్యలు కొద్దిగా ఉంటున్నాయి. కొండవాలు ప్రాంతాలను తొలగించడం, పరీవాహక ప్రాంతం కుదించుకుపోవడం, జనాభా పెరిగిపోతుండడం వీటన్నిటి ఫలితం ఎంతటి విధ్వంసాన్ని కలిగిస్తుందో ప్రత్యక్షంగా చూస్తున్నాం. సుస్థిర సౌకర్యాలు సమకూర్చనిదే పునరావాస చర్యలు ఎంత చేపట్టినా, బడ్జెట్ నిధులు ఎంత ఖర్చు చేసినా ఈ సమస్యల పరిష్కారం కాదు. కొండచరియలు విరిగిపడే ప్రమాదాన్ని నివారించగలగాలి. ముందస్తు హెచ్చరికలు తక్షణం ప్రజలకు అందేలా చూడాలి. వచ్చే రుతుపవనాలు కూడా ఇలాంటి విధ్వంసాలనే కలిగించవచ్చు. పునరావాస చర్యలు కల్పించామని సంతృప్తి పడరాదు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఒక ప్రణాళికతో దౌర్బల్యాలను తగ్గించుకోవడం మన బాధ్యత. అసాధారణ వైపరీత్యాల వల్ల గత 31 సంవత్సరాలుగా మొత్తం 3.8 ట్రిలియన్ డాలర్ల వరకు నష్టాలు ఏర్పడినట్టు తేలింది. సరాసరిన ఏటా 123 బిలియన్ డాలర్ల వరకు నష్టాలు సంభవించాయని స్పష్టమవుతోంది. ప్రకృతి వైపరీత్యాలతో ప్రాణనష్టం, ఆస్తుల నష్టం జరిగినప్పుడు బాధపడడం తప్ప తరచుగా సంభవిస్తున్న ఈ విపత్తుల నివారణకు ముందస్తు ప్రణాళికలు ఏ విధంగా అమలు చేయాలని ప్రభుత్వాలు ఆలోచించడం లేదు.

Editor,Printer,Publisher,Owner By:Kotlapalli Fouziya,Printed At by M/s Fouziya Publication,Door No:26-4-1273/3,Melapuram,Hindupur.Sri Sathya Sai district, Andrapradesh -